

website : www.yagnopaveetham.co.in e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం


బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
ఫిబ్రవరి 2018 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-





భారత ప్రభుత్వం తపాలా శాఖ వారు రామాయణంలో పలు ఘట్టాలకు సంబంధించిన పోస్టల్ స్టాంపులను (రూ. 5/-, రూ. 15/-లు) విడుదల చేసినారు.

# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5




ఈ ప్రత్యేక సంచికలో సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు, వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు. ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును. ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరుచుతుంది.

ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును. ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిస్టర్ పోస్టు ద్వారా పంపబడును




**యజ్ఞోపవీతం వివాహ బంధం- 4** 988 మంది వధూవరుల జాబితా రూ. 300/-

**యజ్ఞోపవీతం వివాహ బంధం- 4 + 5** తీసుకునే వారికి కేవలం రూ. 500/-లు పంపిన కొరియర్‌లో పంపగలము. గ్రామీణ ప్రాంతాలవారు, ఇతర రాష్ట్రాలవారు రూ. 30/- అధనంగా పంపవలెను.

# ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక**

**ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :**

**1.దేశభక్తి 2.హిందుత్వం**
**3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ**
**5.వేదాల పరిరక్షణ 6.శీలత**

**ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.**

**యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు**

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANK-ING I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,**
**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.60/- చెల్లించవలెను.**

**యజ్ఞోపవీతం పత్రిక్కి చందా రూ.200/- Paytm ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు!డి.డి.లు/చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**

వివరాలకు : యజ్ఞోపవీతం,
5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా.
సెల్: 9966250595/9440458966.
ప్రకటనదారులు కూడా పైచిరునామాను సంప్రదించగలరు.
సెల్:9440458966.
ఫోన్: 08596-222325./08596-222216.

ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.





**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

**సంపుటి : 15(9) ఫిబ్రవరి- 2018 సంచిక : 11**

## విషయసూచిక

| | |
|---|---|
| లేఖలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| మార్చి,ఏప్రిల్ ముహుర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| దక్షిణామూర్తి గురించి... | : 7 |
| దక్షిణామూర్తి స్తోత్రం | : 8 |
| బ్రాహ్మణ కార్పొరేషన్ కొందరి సొత్తేనా? | : 9,10 |
| అర్చకత్వం,పైరోహిత్యంపై ఆశక్తి ఉన్న వారికి ఉచిత శిక్షణ,ఉపకార వేతనం | : 11 |
| ఆనందసూర్యపై రాష్ట్రస్థాయి వివిధ సంఘాల ముప్పేట దాడి | : 12 |
| వార్తలు | : 13,14,15 |
| అల్లంత దూరాను ఎన్న అవవిశుడు శ్రీశైలమల్లికార్జునుడు | : 16 |
| **ధారావాహిక:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| మన ఆచారాలకు వెనుక దాగి ఉన్న సైన్స్-అవేంటో తెలుసుకుందాం | : 19 |
| శివుడు భయంతో తలదాచుకున్న పర్వతం | : 20 |
| 2018-19 బడ్జెట్ వివరాలు | : 21 |
| **ధారావాహిక:** బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 22 |
| వార్తలు | : 23 |
| **ధారావాహిక:**:ఉపనిష్కథలు-సిజమైన ఉపాసన | : 24,25 |
| వినియోగదారుడా తెలుసుకో! | : 26 |
| **ధారావాహిక:** వ్యక్తిత్వ వికాసం- నవ్వుకు ఏది కారణం | : 27 |
| **ధారావాహిక: మహనీయులు:** విజయకృష్ణగోస్వామి | : 28 |
| **ధారావాహిక:** ఆరోగ్య యజ్ఞం-స్నానంచేసి దీనిని రెండు చెంచాలు కలపండి | : 29 |
| పుస్తక సమీక్ష!- వేదగిరి రామాయణం | : 30 |
| **ధారావాహిక:** ఉద్యోగ సమాచారం | : 31 |
| **ధారావాహిక:** మహిళాపేజి- స్త్రీగురించి భీష్ముడు చెప్పిన ఏడు ముఖ్యవిషయాలు | : 32 |
| **ధారావాహిక:** చిన్నారుల పేజి- తొండమాన్ చక్రవర్తి | : 33 |
| **ధారావాహిక:** ఫిబ్రవరి నెల రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| **వివాహసమాచారం** | : 37 |
| వివాహపరిచయ వేదికల సమాచారం | : 38 |

**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.co.in**

**గమనిక:** ఈపత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి పబ్లిషర్‌కు గానీ, ఎడిటర్‌కు గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము. - **సంపాదకులు**

# యజ్ఞ లేఖలు

## ఐకమత్యమే మహాబలం!

ఆర్యా! జనవరి–2018వ "యజ్ఞోపవీతం" సంచికలో జాతిని జాగృతం చేసే పైపాళికునిగా మీరు వ్రాసిన సంపాదకీయంలోని ప్రతి అక్షరంలోనూ సత్యం ప్రత్యక్షమై ఆలోచనాత్మకమై.చాలా బాగున్నది. ప్రతి బ్రాహ్మణ సంఘం,ప్రతి పీఠాధిపతే, ప్రతి మఠాధిపతే.ఈ విషయమై ప్రగాఢంగా ప్రతిస్పందించి సకాలంలో ప్రతిఘటించకపోతే((A stitch in time saves nine) బ్రాహ్మణుల భవిస్యత్తు ప్రమాదంలో ప్రమాదంలో పడిపోతుందన్న మీ హెచ్చరిక బహుదా అభినందనీయమైనదే గాక,ఆహ్వానించదగినది. మీరన్నట్లు ముందు చూపుతో తగు చర్యలు తీసుకోకుంటే సమాజంలో ప్రథములుగా ఉన్న బ్రాహ్మణులు అథములుగా మారిపోయే దురవస్థ ఏర్పడనున్నది. (prevention is better than cure) అన్నట్లు ఇప్పట్లోనే ఈ మార్పును,చేర్పును నిరోధించాలి. లేకుంటే కులంలో వ్యాకులం తప్పదు.

కనుక ప్రతి ఒక్కడూ నడుం బిగించి అడుగెయ్యాలి. వ్యక్తి ఏకవచనం అయితే,దానికి బహువచనం శక్తి. అనగా సంఘటితమైన శక్తి అట్టి శక్తితోనే అక్షర రూపమైన మీ ఆలోచన,సూచనలు ఆచరణాత్మకమై రాబోయే ఆపదను ఆపగలవు. ఎవరో వస్తారని,ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుండా,నిజం మరచి నిద్రపోకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సంఘ శక్తిని బలోపేతం చేసి.తగు కార్యాచరణతో విజయం సాధించి,ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకొనడమే తక్షణ కర్తవ్యం.

సంఘ ప్రయోజనాన్ని ఆసించి మహాదాశయంతో మంచి సంపాదకీయాన్ని వ్రాసిన మిమ్మల్ని యరొక్కమారు అభినందిస్తున్నాను.

**–మునిగోటి చంద్రశేఖర శర్మ,బెంగళూరు,సెల్:9900580120.**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.

శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,నెల్లూరు,సెల్:9000744463

శ్రీఇసకపల్లి నాగరాజు,అద్దంకి,ప్రకాశం జిల్లా,సెల్:9700042625.

**గమనిక:** ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.

## యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వివాహబంధం -5

హైదరాబాద్‌లో – శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924.

హైదరాబాద్‌లో – చందానగర్,హైదరాబాద్,సెల్: 7702221053.

తమిళనాడులో – పోరూరు,మద్రాసు,సెల్:9500039386.

కర్ణాటకలో: ధార్వాడా – సెల్:8660478528.

నెల్లూరులో– శ్రీకామేశ్వరప్రసాద్–సెల్: 9492933026,8309768129.

ఒంగోలులో –ఖద్దర్‌రోడ్ సెల్:8886133123.

వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

### జనవరి నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు

శ్రీ వంకా శ్రీహరి ప్రసాదరావు,నెల్లూరు–3వార్షిక చందాలు.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రం,త్రిపురాంతకం–2వార్షిక చందాలు.

వీరందరికీ ధన్యవాదాలు!

### యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు –

**S.B.I.Online A/C No:**

నెం:**30186257961For NETT BANKING**

**I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No:**


నెం:**36673070001720,**

**I.F.S.Code: Sy.NB.00013667,**

పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపవచ్చు లేదా

**Paytm** ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు! డి.డి.లు/ చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. లేదా ఓరుగంటి అశ్వద్ధ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును. ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు 9440458966 కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి,మీచిరునామా పంపండి!

–సంపాదకులు








# సంపాదకీయం

## బ్రాహ్మణ జ్యోతిష్యులు టి.వి.9ని బహిష్కరించాలి!

**జ్యో**తిష్యం మూఢనమ్మకమని పదే పదే టి.వి9లో ఒక స్లోగన్‌గా ప్రకటిస్తున్న టి.వి9 ఛానల్‌వారు పెట్టే చర్చావేదికలకు బ్రాహ్మణ జ్యోతిష్యులు బహిష్కరించాలని **'యజ్ఞోపవీతం"** పత్రిక బహిరంగా ప్రతిస్తున్నది.జ్యోతిష్యాన్ని అపహాస్యం చేస్తూ, జ్యోతిష్యం అసలు శాస్త్రమే కాదని పేరొంటున్న టి.వి.9 చర్చావేదికలకు ముఖ్యంగా బ్రాహ్మణ జ్యోతిష్యులు వెళ్ళడం వల్ల వారు వితండ వాదానికి నాస్తికులను,జనవిజ్ఞాన వేదికలవారిని ఆహ్వానిస్తూ జ్యోతిష్యుని ఒక దొంగలా, మోసగాడిగా, డబ్బులు దండుకొనే వ్యక్తిగా పరుషంగా తూలనాడుతున్నా పదే పదే వారి చర్చావేదికలకు వెళ్ళడం ప్రతి బ్రాహ్మణుడ్ని ఆవేదనకు గురిచేస్తుంది. ఈ విషయాన్ని టి.వి.9 చర్చావేదికలకు వెళ్తున్న జ్యోతిష్యులు గమనించకుండా తాము టి.వి.9లో కనిపిస్తాము.మనం పాపులర్ అవతామన్న స్వార్ధంతో కొందరు జ్యోతిష్యులు తగుదునమ్మ అంటూ వెళ్ళడం తగదు.కోట్లాదిమంది వీక్షిస్తున్న వారి దృష్టిలో నాస్తికులు మరియు జనవిజ్ఞానవేదిక వారు చేస్తున్న వితండవాదానికి సమాధాలు ఇవ్వలేక ఒక దద్దమ్మలా ఉండి పోవడం వారికి ఇది అవసరమా?

జ్యోతిష్యాన్ని మన తెలుగు యూనివర్సిటీవాళ్ళు ఒక శాస్త్రంగా ప్రకటించి, ఇందులో డాక్టరేట్ పట్టా ఇసున్నారు. గోల్డు మెడల్ సంపాదించనవారూ ఉన్నారు. సుప్రీంకోర్టు సైతం ఇది శాస్త్రమని,అలా అనేవారు నేరస్తులు అవుతారని వెల్లడించింది.జ్యోతిష్యం అసలు శాస్త్రం కాదని చెప్పిన వాడిపై, ఈ ఛానల్‌పై కూడా కోర్టులో కేసు వేయవచ్చు.ఏదైనా జ్యోతిష పరంగా ధర్మసందేహం వస్తే దాన్ని నివృత్తి కోసం ఛానల్‌లో పిలిచి వారితో వివరణ ఇప్పించడం మనకు ఉన్న ఇతర ఛానల్స్ వారు చేస్తున్న పనే. కానీ టి.వి.9 మాత్రమే జ్యోతిష్యంపై,ఆధ్యాత్మికతపై చర్చలు పెడుతూ వితండ వాదనలు చేయిస్తూ, ఆఛానల్ చూచేవాడిని గందరగోళ పరస్తున్నది.హిందూ సాంప్రదాయలకు,భారతీయ సాంప్రదాయలకు అందరూ కట్టుపడి ఉండాలి. **"నమ్మకం"** అనేది భావి జీవితాన్ని ఇస్తుంది.వ్యక్తిపైగానీ, మనిషిపైగానీ,అలా వస్తువుపైగానీ,అలాగే టీ.వి.ఛానల్‌పైగానీ– ఇది నమ్మవద్దు అనేందుకు నీకు ఎక్కడ అధికారం ఉంది. నీకు జన్మరాగానే నీ తల్లి ఒడిలో కళ్ళు తెరుస్తావు. ఈయనే నీ తండ్రి అని తల్లి **"నాన్నా"**అని అను అని పలికిస్తుంది. ఇక్కడ నుంచే ప్రతి విషయంపై,పెద్దలు చెప్పిన విషయాలపై నమ్మకం ఏర్పడుతుంది. నమ్మనివాడిని ఎవరూ బలవంతపెట్టడు. నమ్మేవాడిని ఇది నమ్మవద్దు అనేందుకు టి.వి.9సాహసిస్తుంది.ఇది చాలా తప్పు.అలాంటి వారితో చర్చలు జరిపిస్తుంది. ఇదంతా ఆస్తికత్వంపై, జ్యోతిష్యశాస్త్రంపై చాపక్రింద నీరులో వితండవాదంతో విషబీజం ఏర్పడేలా చేస్తుంది. తస్మాత్ జాగ్రత్త!





– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు **yagnopaveetham@gmail.com** పంపండి!

# మార్చి,ఏప్రిల్ నెలల ముహుర్తాలు,పండుగలు,



## మార్చి 2018

మార్చి 1వతేది,గురువారం,పాల్గుణ శుద్ధ చతుర్ధశి మఖ,మీన ఉద॥ 7.44,వివాహం,వ్యాపారం.

మార్చి4వతేది ఆదివారం పాల్గుణ బహుళ తదియ అష్ట మీన ఉద॥ 7.32 వ్యాపారం.

మార్చి 5వతేది సోమవారం పాల్గుణ బహుళ చవితి చిత్తా కన్యా రాత్రి 7.59పి॥లకు వ్యాపారం.

మార్చి 5వతేది పాల్గుణ బహుళ చవితి చిత్తా మీన ఉద॥ 7.28 వ్యాపారం.

మార్చి 8వతేది గురువారం పాల్గుణ బహుళ సప్తమి అనూరాధ మేష ఉద॥ 9.39 వ్యాపారం,గృహారంభం,గృహప్రవేశం.

మార్చి 8వతేదీ గురువారం పాల్గుణ బహుళ సప్తమి అనూరాధ కన్యా రాత్రి.7.47లకు వ్యాపారం.

మార్చి 8వతేదీ పాల్గుణ బహుళ సప్తమి అనూరాధ వృశ్చిక రాత్రి.11.37 వివాహం.

మార్చి 8వతేది పాల్గుణ బహుళ సప్తమి అనూరాధ నక్షత్రం మీనరాశి ఉద॥ 7.16,వివాహం,వ్యాపారం,గృహారంభం,గృహప్రవేశం.

మార్చి 10వతేది శనివారం పాల్గుణ బహుళ నవమి మూల మేష ఉద॥ 9.31లకు వ్యాపారం,గృహ్యారంభం,గృహప్రవేశం.

మార్చి 10వతేది శనివారం పాల్గుణ బహుళ నవమి కన్య రాత్రి 7.39కి వ్యాపారం.

మార్చి 10వతేది శనివారం పాల్గుణ బహుళ నవమి మూల తులా రాత్రి.10.31కి వ్యాపారం,గృహప్రవేశం.

మార్చి 10వ తేది పాల్గుణ బహుళ నవమి మూల వృశ్చిక రాత్రి.11.30కి వివాహం.

మార్చి12వ తేది సోమవారం పాల్గుణ బహుళ ఏకాదశి ఉత్తరాషాఢ తులా రాత్రి.10.23లకు వ్యాపారం,గృహప్రవేశం.

మార్చి 14వతేది బుధవారం పాల్గుణ బహుళ ద్వాదశి శ్రవణా మేష ఉద॥ 9.15,వ్యాపారం,గృహ్యారంభం.

మార్చి 14వతేది పాల్గుణ బహుళ ద్వాదశి శ్రవణా మీన ఉద॥ 6.52లకు వివాహం,వ్యాపారం.,గృహారంభం.

మార్చి 15వతేది గురువారం పాల్గుణ బహుళ త్రయోదశి ధనిష్ఠ మేష ఉద॥ 9.11లకు వ్యాపారం,గృహారంభం,గృహప్రవేశం.

మార్చి 15వతేది పాడ్యమి ఉ,భా.నవ వస్త్ర ధారణ,రాజదర్శన,నూతన దస్త్ర వాణిజ్యాదినామ్,

మార్చి 19వతేది సోమవారం రేవతి నూతన దస్రతం సంహం ర.సా.5.12

మార్చి 21వతేది పంచమి భరణి డోలారోహణ క్రయ విక్రయములు సింహ ర.సా.5.04.

మార్చి 23వతేది సప్తమి రోహిణి డోలారోహణ,క్రయవిక్రయ,నూతన దస్త్ర వాణిజ్యాదినామ్ సింహ రాజ సా.4.56. మిగతా వచ్చేనెలలో తెలుసుందాయ

### మార్చి నెల పండుగలు,సెలవులు

5వతేది సంకటహార చతుర్ధి
15వతేది మాస శివరాత్రి
18వతేది ఉగాది
శ్రీవిలంబ నామ సంవత్సరం
చంద్ర దర్శనం,ఉత్తరాభాద్ర కార్తె
26వతేది భద్రాచల శ్రీసీతారాముల కళ్యాణం
30వతేది ఒంటిమిట్ట శ్రీరాముల వారి కళ్యాణం
31వతేది చంద్రదర్శనం

ఏప్రిల్ నెల పండుగలు,సెలవులు

3వతేది సంకష్టహార చతుర్ధి
14వతేది తమిళ సంవతసరాది మాసశివరాత్రి.
18వతేది పరశురామ జయంతి. సంహాచల చందనోత్సవం.
20వతేదిశంకర జయంతి.
21వతేది రామానుజ జయంతి.
22వతేది శ్రీరామ జయంతి.
26వతేది అన్నవరం శ్రీసత్యదేవుని కళ్యాణం
28వతేది నృశింహ జయంతి శన్రితయోదశి
29వతేది శ్రీకూర్మ జయంతి
అన్నమాచార్య జయంతి.

**వచ్చినవాడు మిత్రుడైనా,శత్రువైనా చిరు దరహాసంతో పలకరించడం ఉత్తమని లక్షణం.**

మహాశివరాత్రి సందర్భంగా . . .

# దక్షిణామూర్తి



దక్షిణామూర్తి విగ్రహాన్ని పరిశీలించినపుడు ఒక మర్రి చెట్టు కింద కూర్చుని ఒక కాలు రాక్షసుడ్ని తొక్కిపట్టి ఉంటుంది. మరో కాలు పైకి మడిచి ఉంటుంది. చుట్టూ ఋషులు కూర్చుని ఉంటారు. ఈ భంగిమలోని ఆంతర్యం ఏమిటో తెలుసు కుందాం!

బ్రహ్మ యొక్క నలుగురు కుమారులైన సనక, సనందన, సనాతన, సత్కుమారులు **బ్రహ్మ జ్ఞానం కోసం** అనేక రకాలుగా తపస్సు నాచరించారు. అయినా వారికి అంతుపట్ట లేదు. వారు చివరికి పరమ శివుని దగ్గరకు వెళ్ళి తమకు పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని ప్రబోధించాల్సిందిగా కోరారు. అప్పుడు శివుడు ఒక మర్రి చెట్టు కింద కూర్చున్నాడు. ఆయన చుట్టూ నలుగురు ఋషులు కూర్చున్నారు. శివుడు ఒక్కమాట కూడా మాట్లాడకుండా ఆయోగ భంగిమలోనే కూర్చున్నాడు. ఋషులందరకీ అనుమానాలన్నీ వాతంటకు అవే తొలిగిపోయి జ్ఞానోదయమైంది. ఈ రూపాన్నే దక్షిణామూర్తిగా హిందూ పురాణాల్లో వర్ణించబడింది. ఈ రూపం మనకు ఏమని సూచిస్తుందంటే జ్ఞానమనేది మాటల్లో వర్ణించలేనిది. కేవలం అనుభవించదగినది అని గురు దక్షిణామూర్తిగా మనం పూజించే దక్షిణామూర్తి గురువులకే గురువు. అందుకనే ఆయన గురించి మన పురాణాల్లో విస్తృతంగా వర్ణించారు.

స్మార్త సంప్రదాయంలో గురు సంప్రదాయంలో ఆద్యుడు దక్షిణామూర్తి. ఉత్తర భాగాన (అనగా ఎడమ భాగాన)అమ్మ వారి స్వరూపం లేని కేవలం శివస్వరూపం కనుక దానికి దక్షిణామూర్తి అని పేరు. మేధా దక్షిణామూర్తి వేరే దేవత కాదు. ఆ స్వామిని ప్రతిపాదించే మంత్రాలలో ఒక మంత్రానికి ఆది దేవతామూర్తి మాత్రమే అలాగే శ్రీదత్తాత్రేయుడు గురుదత్తుడు అనే వారు వేరే వేరే దేవతామూర్తులు కాదు. ఈ దత్తుడు త్రిమూర్త్యాత్మకుడు సర్వసంప్రదాయ సమన్వయకర్త. ఇక దక్షిణామూర్తి దత్తాత్రేయుడు వీరిద్దరూ ఒకరేనా అంటే తత్త్వ దృష్టిలో ఖాయంగా ఒకరే.వ్యావహారిక దృష్టిలో ఉపాసనా విధానంలో మాత్రమే భిన్నులు. శ్రీరాముడు శ్రీకృష్ణుడు ఒకరా? వేరా? అంటే ఏమి చెబుతామో, ఇక్కడా అలాగే చెప్పుకోవాలి. ఒక దృష్టితో భిన్నత్వం! మరో దృష్టితో ఏకత్వం!!

శివుని గురు స్వభావాన్ని దక్షిణామూర్తిగా ఉపాసించడం సంప్రదాయం. దక్షిణ అంటే సమర్థత అని అర్థం. దు:ఖాలకు మూల కారణం అజ్ఞానం.అలాంటి అజ్ఞానం H Xqy 1®ûదు:ఖాలన్నీ తొలగిపోయాయి.దు:ఖాలకు శాశ్వత నాశనాన్ని కలిగించేది దయాదాక్షిణ్యం. ఈ దాక్షిణ్యం ఒక మూర్తిగా సాక్షాత్కరిస్తే ఆ రూపమే దక్షిణామూర్తి.

మహర్షులు దర్శించిన దక్షిణామూర్తులు అనేక రకాలు. మొట్టమొదట బ్రహ్మకు దర్శనమిచ్చారు దక్షిణామూర్తి. ఆతర్వాత వశిష్టునకు, సనకనంద నాదులకు కూడా సాక్షాత్కరించారు దక్షిణామూర్తి. దక్షిణామూర్తిని ఉపాసించేవారికి బుద్ధి వికసిస్తుంది. అందుకే దక్షిణామూర్తిని పూజించమని విద్యార్థులకు ప్రత్యేకంగా చేస్తారు. విష్ణు, బ్రహ్మ, సూర్యస్కంధేంద్ర తదితరులు దక్షిణామూర్తిని ఉపాసించి గురుతత్వాన్ని పొందారు.

మంత్రశాస్త్రం అనేక దక్షిణామూర్తులను ప్రస్తావించింది. ఆ రూపాలు వరుసగా. . .శుద్ధ దక్షిణామూర్తి, విద్యా దక్షిణామూర్తి,లక్ష్మీ దక్షిణామూర్తి. నాగేశ్వర దక్షిణామూర్తి. వటమూల నివాస దక్షిణామూర్తి. హంస దక్షిణామూర్తిలకుట దక్షిణామూర్తి. చిదంబర దక్షిణామూర్తి. వీర దక్షిణామూర్తి. వీరభద్ర దక్షిణామూర్తి. కీర్తి దక్షిణామూర్తి బ్రహ్మ దక్షిణామూర్తి. శక్తి దక్షిణామూర్తి. సిద్ధ దక్షిణామూర్తి. ప్రధానమైన ఈ 16మూర్తులలో వట మూల నివాస దక్షిణామూర్తి, వీణా దక్షిణామూర్తి శాస్త్రం చెబుతుంది. భస్మాన్ని అలముకున్న తెల్లనివాడు, చంద్రశేఖరుడు, జ్ఞానముద్ర,అక్షమాల వీణ పుస్తకమాలను ధరించి యోగముద్రుడై స్థిరుడైనవాడు.సర్వాలను దాల్చిన కృత్తివాసుడు పరమేశ్వరుడైన దక్షిణామూర్తి తెలివిని, విద్య నుంచి బుద్ధిని ప్రసాదిస్తాడు.

పైన వివరించిన దక్షిణామూర్తులలో మేధా దక్షిణామూర్తి విద్యార్థులకు చదువును ప్రసాదించ గలరు. సరస్వతీదేవి తర్వాత విద్యాబుద్ధుల కోసం హిందువులు కొలిచే దైవం మేధాదక్షిణామూర్తి. మేధా దక్షిణామూర్తి చలవతో పిల్లలు చక్కటి విద్యావంతులై జీవితంలో సుఖ సంతోష ాలను సొంతం చేసుకుంటారు.చిన్న పిల్లలకు చదువు దగ్గర నుండి సంపద(ధనము) సిద్ధులకు మోక్షము వరకు దక్షిణామూర్తి ఇవ్వలేని సంపద,విద్య లేనే లేదు. చదువుకే సంపదకు మోక్షమునకు అధిష్టానం అయి ఉంటాడు. *దక్షిణామూర్తి స్తోత్రం కొరకు. . .ప్రక్క పేజీచూడండి!*

# దక్షిణామూర్తి స్తోత్రం



**వి**శ్వందర్పణ దృశ్యమాన నగరీ తుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యధానిద్రయా
యస్సాక్షాత్కురుతే ప్రబోదసమయే స్వాత్మానమే వాద్వయం
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**బీ**జస్యాంతతి వాంకురో జగదితం ప్రాఙ్నర్వికల్పం పున:
మాయాకల్పిత దేశకాలకలనా వైచిత్రచిత్రీకృతం
మాయావీవ విజృంభ త్యపి మయా యోగేవయ: స్వేచ్ఛయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**య**స్యైవ స్పురణం సదాత్మకం అసత్కల్పార్ధకం భాసతే
సాక్షాత్తత్వమసీతి వేదవచసాయో బోధయత్యాశ్రితాన్
యస్సాక్షాత్కరణాద్భవేన్న పురనావృత్తిర్భవాంభోనిధౌ
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**నా**నాచ్ఛిద్ర ఘటోదర స్థిత మహాదీప ప్రభాభాస్వరం
జ్ఞానం యస్యతు చక్షురాదికరణ ద్వారా బహిస్పందతే
జానామీతి తమేవ భాంతమనుబాత్యేతత్సమస్తంజగత్
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**దే**హం ప్రాణమపీంద్రియాణ్యపి చలాం బుద్ధించశూన్యం విదు:
స్త్రీ బాలాంద జడోపమాస్త్వ,హ మితి భ్రాంతాభృశం వాదిన:
మాయాశక్తి విలాస కల్పిత మహా వ్యామోహ సంహారిణే
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**రా**హుగ్రస్త దివాకరేందు సదృశో మాయా సమాచ్ఛాధనాత్
సన్మాత్ర: కరణోప సంహరణతో యో భూత్సుషుప్త: పుమాన్
ప్రాగస్వాప్సమితి ప్రబోధ సమయే య: ప్రత్యభిజ్ఞాయతే
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**బా**ల్యాదిష్వపి జాగ్రదాదిషు తదాసర్వాస్వవస్థాస్వపి
వ్యావృత్తా స్వను వర్తమాన మహమి త్యంతస్స్ఫురంతం సదా
స్వాత్మానం ప్రకటికరోతిభజతాం యోముద్రయా భద్రయా
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**వి**శ్వం పశ్యతి కార్యకార్యకారణతయా స్వస్వామిసంబంధత:
శిష్యచార్యతయా తదైవ పిత్ర పుత్రాద్యాత్మనా భేదతా:
స్వప్నే జాగ్రతి వాయు ఏష పురుషో మయా పరిభ్రామిత:
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

**భూ**రంబాం స్యనలోనిలోంబర మహర్నా ధోపీమాంశు: పుమాన్
నిత్యాభతి చరాచరాత్మక మిదం యస్మైచ మూర్త్యష్టకం
నాన్యత్కించ నవిద్యతే విమృశతాంయస్మాతత్పర స్వాదిభో
తస్మై శ్రీగురుమూర్తయే నమ: ఇదం శ్రీ దక్షిణామూర్తయే॥

సర్వాత్మ్వ మితి స్పుటీకృత మిదం యస్మాముష్మిన్ స్తవే
తేనాస్వశ్రవణాత్త దర్ధ మననా ద్యానాచ్చ సంకీర్తనాత్
సర్వాత్మత్వ మహావిభూతి సహితం స్వాధీశ్వత్వం స్వత:
సిద్ధేత్తత్పురష్టధా పరిణతం చైశ్వర్య మవ్యాహతమ్.

ఒకే లక్ష్యం కోసం ఆగకుండా పరిశ్రమించడమే విజయానికి మూల సూత్రం.

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ కొందరిసొత్తేనా?



**భా**రతదేశంలో ఎక్కడాలేని విధంగా బ్రాహ్మణుల అభ్యున్నతి కొరకు **"బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్"** ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం. తమరు 2014 ఎన్నికల్లో వాగ్దానాన్ని నిలబెట్టుకున్నా, చంద్రబాబు కార్పోరేషన్‌కు నిధులు కేటాయింపులో మాత్రం అన్యాయమే చేశారని చెప్పక తప్పదు. రూ.500కోట్లు కేటాయిస్తామన్నారు, ఇప్పటికి కేవలం రూ.210కోట్లుమాత్రమే మంజూరు చేశారు. దేశంలో ఒక కార్పొరేషన్‌కు ఎవరూ చేయని పారదర్శకతతో ఆన్‌లైన్ దరకాస్తుల,స్వీకరణ,మంజూరైన డబ్బును బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం వంటి కార్యకలాపాలను కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వెంకట్ చెంగవల్లి ఆధ్వర్యంలో రూపకల్పన జరిగింది., తొలి చైర్మన్‌గా రిటైర్డ్ ఐ.ఏ. యస్ అధికారి ఐ.వై.ఆర్.కృష్ణారావును నియమించడం కార్పొరేషన్‌కే ఒక స్థాయి గుర్తింపు లభించింది. వారూ తగినట్లుగా బ్రాహ్మణామోదక పథకాల రూపకల్పనలో సఫలీకృతులయ్యారు. ఆయన ఇష్టంగా కోరుకున్న పదవి ఇది.

అయితే.. రాను రాను కార్పొరేషన్ గురించి పెద్దస్థాయిలో ప్రచారంతో కార్పొరేషన్ పథకాలను వినియోగించుకొనేందుకు ఎక్కువ సంఖ్యలో ఆశక్తి చూపారు. నిధుల కొరత ఏర్పడింది. దీంతో కృష్ణారావు నిధుల మంజూరుకు అనేక రకాల ప్రయత్నాలు చేయడం,అవి విఫలమవడంతో,ఆయన నిరాశకు గురయ్యారు. దీనికితో ముఖ్యమంత్రి సి.యస్‌గా ఉన్నప్పుడు తనకోసం ఎదురు చూసే చంద్రబాబు, ఛైర్మన్ అయిన తర్వాత చంద్రబాబు కోసం ఐ.వై.ఆర్.నిరీక్షించే పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు ఐ.వై.ఆర్‌కు కనీసం చంద్రబాబు ఇంటర్వ్యూ కూడా లభించని పరిస్థతి ఏర్పడ్డంతో ఐ.వై.ఆర్.తీవ్ర నిరాశతోపాటు,ఆగ్రహాన్ని పొందారు. దీంతోనే ఆయన ప్రభుత్వ పి.యస్ కాదని,తాను ప్రభుత్వం నియమించిన ఒక చైర్మన్ అనేది విచక్షణను కోల్పోయి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో కామెంట్లు, పోస్టు చేయడం జరిగింది. దీంతో ఆగ్రహించిన చంద్రబాబు మూడు సంవత్సరాలు కొనసాగించాల్సిన పదవిని రెండేళ్ళు పూర్తికాకుండానే తొలగించడం జరిగింది.ఇదంతా బ్రాహ్మణ కార్పొరేషన్‌లో ఒక అధ్యాయం.

రెండవ అధ్యాయంకు తెరదీసిన చంద్రబాబు తెలంగాణాలో నివాసం ఉంటూ, స్థిరపడిన వేమూరి ఆనంద సూర్యను నియమించారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ బ్రాహ్మణ కార్యకర్త అని కార్పొరేషన్ చైర్మన్‌ను కట్టబెట్టారు. ఒక మాజీ ఐ.ఏ.యస్ కేడర్‌లోని ఛైర్మన్ పదవి కేవలం డిగ్రీ చదివిన వ్యక్తిని నియమించడంలోనే ఆ పోస్టుకున్న స్టేటజీ దెబ్బతిన్నది. పోనీ కార్పొరేషన్‌లో చెంగవెల్లి,ఐ.వై.ఆర్ పారదర్శకంగా చేపట్టిన పథకాలు అదే పారదర్శకంగా నిర్వహించి పథకాలను యధాతథంగా నిర్వహించినా,ఆయన స్టేటజీ బాగుండేది. అలాకాకుండా తేనెతుట్టలాంటి చాణిక్య పథకంను బయటికి తీసి తెలుగు దేశంపార్టీ అంటూ,యం.యల్.ఏల శిఫారసు లేఖలు అంటూ డ్రామాలు మొదలయ్యాయి. అంతటితో ఆగక **కార్పొరేషన్ సబ్సిడీ ఇంత ఇస్తుంది కదా! మాకేం ఇస్తావ్** అంటూ బాహటంగా **బేరసారాలు,వాట్సాప్ మెసేజీలు,వాయిస్ రికార్డింగులు బహిర్గతమయ్యాయి.** అవినీతి ఆరోపణలు పెద్ద సంఖ్యలో ఆరోపణలు వచ్చాయి. దీన్ని పత్రికల్లో ఖండన మినహా పారదర్శకత లేకుండా పోయింది.ఛైర్మన్ అనుయాయులను ఈ చాణిక్య పథకం పెద్ద వరంగా పరిణమించింది. ఛైర్మన్ పదవి ఇచ్చిన తెలుగుదేశం పార్టీకంటే కంటే తన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘాన్ని (ఈ సంఘం తెలంగాణాలో రిజిష్టర్ కాబడింది) ఆంధ్రరాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నాయకత్వం ఏర్పాటుచేయడానికి వినియోగించుకొని,వారికే కార్పొరేషన్‌లో పలు పదవుల పందేరం చేశారు. **ఈ తప్పటడుగుల్లో అనేకమంది తెలుగుదేశం పార్టీకి కాని వారినే ఆనందసూర్య చేరదీసారన్న ఆరోపణలు వస్తున్నాయి.అంతేకాదు గతంలో కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బదిని తొలగించి తనవారిని కార్పొరేషన్ కార్యాలయంలో ఉద్యోగాలిప్పించు కొన్నారని తెలిసింది.**

రూ.వెయ్యికోట్లను కేటాయించబడిన కాపు కార్పొరేషన్‌కు రాని ఆరోపణలు, కేవలం రూ.210కోట్ల నిధులున్న బ్రాహ్మణ కార్పొరేషన్‌కు ఆనందసూర్య నేతృత్వంలో అనేకానేక ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ తరుఫున స్పంధన లేదు. కార్పొరేషన్ నిర్వహణలో లోపాలు కొట్టోచ్చినట్టు కనపడుతున్నాయి.టోల్‌ఫ్రీ నెంబరు ఎప్పుడూ పనిచేయదు.కార్పొరేషన్ సైట్‌లో అప్‌లోడ్ చేసిన సర్టఫికెట్లకు సక్సస్‌ఫుల్ అని వచ్చినా ఒకటికి ఐదు సార్లు అప్‌లోడ్ చేయమని మెసేజ్‌లు,స్టేటస్

మిగతా ప్రక్కపేజీలో . . .

9వ పేజీ తరువాయి. . .



వివరం తెలపకపోవడం. ఒక కుటుంబంలో ఇద్దరిపిల్లలకు అప్‌లోడ్ చేస్తే ఒకరికి డబ్బు అకౌంట్‌లో పడింది, మిగతాపిల్లవానికి డబ్బు పడకపోతే ఎందుకు డబ్బు అకౌంట్‌లో పడలేదో చెప్పేనాధుడే లేరు. చాణిక్య పధకానికి బ్యాంకు వారికి కార్పొరేషన్ నుండి లోన్లు ఇవ్వమని కార్పొరేషణన్ మేనేజింగ్ డైరెక్టర్‌నుండి లేఖలు లేవు. అలాగే ఏ జిల్లాకు ఆ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు చేత ప్రతి బ్యాంకుకు బ్రాహ్మణ కార్పొరేషన్‌వారి జాబితాలకు కూడా రుణాలు ఇవ్వమని వారి నుండి ఆదేశాలు ఏబ్యాంకు మేనేజరుకు అందని కారణంగా ఆయా బ్యాంకు మేనేజర్లు బ్రాహ్మణ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడంలో శ్రద్ధ చూపడం లేదు.ఇది సామాన్యుల రొద. అయితే కొందరు చాణిక్య పధకం వారు నేరుగా ఆనంద సూర్యతోనో లేదా ఆయన సంబంధితులు కలిస్తే చాణిక్య సబ్సిడీ రిలీజ్ నేరుగా వారి ఖాతాల్లో జమపడుతున్నాయి.అన్నీ ఆన్‌లైన్ అంటే ఇదేనా? దరకాస్తులు ఆన్‌లైన్‌లో,మంజూరైన సొమ్ము ఆన్‌లైన్‌లో జమ పడడమంటే ఇదేనా?

ఆనందసూర్య ఛైర్మన్‌గా నియమితులై ఏడాది కావస్తున్నా, ఒక్కసారి కూడా డైరెక్టర్ల, కార్పొరేషన్ సమావేశం జరగలేదు. అలాగే జిల్లా కోఆర్డినేటర్లతోగాను ఒక్క సమావేశం జరగలేదు. ఆయన వచ్చీరాగానే నంద్యాల జరిగిన ఉపెన్నికల ప్రచారానికి వెళ్ళి తనను జిల్లా కోఆర్డినేటర్లుగాని నియోజక కోఆరిడ్డనేటర్లుగానీ కలవలేదన్న అక్కసుతో జిల్లా,నియోజక కోఆర్డినేటర్ల వ్యవస్థను రద్దు చేసినట్లు ప్రకటించారు. ఈ వ్యవస్థతోనే కృష్ణారావు ఛైర్మన్‌గా కార్పొరేషన్ కార్యకలాపాలను నూరుశాతం విజయవంతంగా నిర్వహించారు.దీనిపై రాష్ట్రనలుమూలల అభ్యంతరాలు రావడంతో మండలస్థాయిలో (యం.యల్.ఓ) నియమిస్తామని,జిల్లా స్థాయిలో ఒక్కరిని కాదు ఇద్దరు లేదా ముగ్గురిని నిమిస్తానని ప్రకటించి ఆమేరకు డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయంగా కాక ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. దీనిపై భారీ స్థాయిలో విమర్శలు వచ్చాయి. గతంలో వలె జిల్లా స్థాయిలో ఒకరినే ఉంచాలని పార్టీ అధిష్టానం ఆదేశించినా దీన్ని ఆనందసూర్య ఖాతరు చేయలేదు.ఏక పక్షంగానే ఆయన చైతన్య 2017 నవంబరులో 10రోజుల గడువులో దరకాస్తుచేసుకోవాలని ప్రకటించారు. ఆయన అనుయాయులను ఆన్‌లైన్ దరకాస్తులు చేసుకోమని కోరారు.వేల సంఖ్యలో రాష్ట్రంలో రెండు జిల్లాలో ఎక్కువ సంఖ్యలో దరకాస్తులు వచ్చాయి. ఆయా జిల్లాల్లో ఎక్కువ మందికి మంజూరయ్యాయి.

ఇక అర్చకులు వివాహానికి కృష్ణారావు హయాంలో రూలక్షరూపాయలు మంజూరును ప్రకటించగా,ఆనందసూర్య రూ.50వేలు అని ప్రకటించారు. అయితే ఇప్పుడు ఉన్నట్టుండి రూ.లక్షకు పెంచామని ప్రకటించారు. సంతోషమే. దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అర్చకులకు ద్విచక్రవాహనాలకు ఋణం మంజూరు, సూక్ష్మరుణాలు అరుంధతి,వశిష్ట రుణాల క్రింద గతంలో రూ.25వేలు గాక,రూ.45వేలు ఇస్తామని ఆనందసూర్య ప్రకటించారు.కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశంలో నిర్ణయంగాక, ఏక పక్షంగా తీసుకున్న నిర్ణయం ఏమేరకు జరుగుతుందో తెలియడంలేదు. ఆనందసూర్య డి.యల్.ఓ(జిల్లా) మరియు యం.యల్.ఓ(మండలస్థాయి) లను ఏకపక్షంగా నియామకాలు,పధకాల్లో మార్పులు ,చేర్పులు,తన సంఘటన కార్యకర్తలను నియమించి,కార్పొరేషన్‌లో ఏదో ఒక బాధ్యతను కల్పించి స్వార్ధ పూర్వకంగా తన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘానికి వినియోగించుకుంటున్నారు.చంద్రబాబు కోరిన మైలేజి ఇదేనా?

చంద్రబాబు తెలుగుదేశం పార్టీ మైలేజ్ పెంచుకొనే ఉద్దేశ్యంతో "బ్రాహ్మణ కార్పొరేషన్" ఏర్పాటుచేశారు. ఇదేరీతిలో ఐ.వై.ఆర్‌పై ఆగ్రహాన్ని వ్యక్తపరిచి,ఆయన్ను కార్పొరేషన్ చైర్మన్ పదవి నుండి తొలగించారు. అయితే ఆనందపూర్య ద్వారా చంద్రబాబు కోరుకున్న తెలుగుదేశం పార్టీకి మైలేజ్ వచ్చిందా? అంటే గతంలో గ్రాఫ్ అట్టడుకు పోయిందనే చెప్పాలి. ఒక ఏదాదిలోపే ఈ గ్రాఫ్ తెలుగుదేశం పార్టీ స్థాయిని దిగజారుస్తున్నది.ఎందుకంటే ఛైర్మన్ ఆనందసూర్య పనితీరే అన్నది సామాన్యులకు సైతం అర్ధమవుతుంది. కానీ పార్టీ అధిష్టానం దీన్ని గుర్తించలేకపోతే,వచ్చే ఎన్నికల్లో పార్టీ తగు మూల్యం పొందక తప్పదనేది సత్యం. **బ్రాహ్మణ జనాభా సర్వేకు మంగళం.....**సుమారు 60లక్షల రూపాయలు ఖర్చుచేసిన ఈ సర్వేను ఆనందసూర్య మంగళం పాడారు. సర్వేను 60శాతం మేరకు కృష్ణారావు హయాంలో జరిగింది.మిగిలిన సర్వే వద్దని ఆనందసూర్య వారివద్ద తిరిగి కొంతశాతం డబ్బును వ్యక్తిగతంగా పొందారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే శిక్షణను కృష్ణారావు పదవీకాలంలో ఆంధ్రరాష్ట్రంలో శిక్షణ జరిగేది. ఇపుడు ఆనందసూర్య హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. అక్కడ మూడోకంటికి తెలియకుండా హాజరైన సంఖ్య,స్టైఫండ్ మొత్తంను నొక్కేయడానికి రంగం సిద్దంచేశారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. నిరుద్యోగులకు కొన్ని వృత్తివిద్యాకోర్సులపై శిక్షణ,స్కిల్ డవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాలు వీరి హయాంలో ఒక్కటీ జరుగలేదు. ఆలోచనే లేదు. ఇదండి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మెన్ నిర్వాకం.ఫిబ్రవరి 5వతేదీన డియల్‌ఓల సమావేశం జరిగితే 33మందికి 20మంది కూడా హాజరుకాలేదు.ఈ సమావేశానికి డైరెక్టర్లను ఆహ్వానించనందున వారు ఆనందసూర్యపై మండిపడుతూ చంద్రబాబును కలిసేందుకు సమాయాత్తమవుతున్నారు.ఇది ఎంతవరకు దారి తీస్తుందో కాలమే చెప్పాలి.

**పొదుపు చేయవలసిన చోట ఖర్చు చేయకు. ఖర్చు చేయవలసిన చోట పొదుపు చేయకు.**

# అర్చకత్వం,పౌరోహిత్యంపై ఆసక్తి ఉన్న బ్రాహ్మణులు ఉచిత శిక్షణ,ఉపకార వేతనం-తె.బ్రా.సం.పరిషత్



తెలంగాణా రాష్ట్రంలో అర్చకత్వం,పౌరోహిత్యంపై రోజు రోజుకు తగ్గుతున్న ఆదరణ దృష్ట్యా ఆసక్తి ఉన్న బ్రాహ్మణులకు శిక్షణ ఇవ్వాలని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ భావిస్తుంది. ఇందులో భాగంగా బ్రాహ్మణ యువకులకు 3నెలల నుంచి 6నెలల వరకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనుంది. ఈమేరకు త్వరలో జరుగనున్న తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కార్య నిర్వాహక కమిటీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అర్చకత్వం,పౌరోహిత్యంలో శిక్షణ పొందే బ్రాహ్మణులకు నెలకు రూ.వెయ్యి చొప్పున స్టయిఫండ్ కూడా ఇవ్వాలని కూడా యోచిస్తున్నారు. ఇటీవలి కాలంలో బ్రాహ్మణులకు ఆదరణ తగ్గిపోవడంతో జీవనోపాధి కోసం ఇతర మార్గాలను ఎంచుకుంటున్నారు. తాతముత్తాతలు సంపాదించిన ఆస్తులు కాలక్రమేణ కరిగిపోగా కాస్తో కూస్తో చిన్నపాటి ఉద్యోగం చేస్తున్న కుటుంబాల పరిస్థితి కొంత మెరుగ్గా ఉండగా,మరికొందరు పౌరోహిత్యాన్ని నమ్ముకొని బ్రతుకు బండిని వెళ్లదీస్తున్నారు.

రాష్ట్రంలో బ్రాహ్మణ జనాభా దాదాపు 12లక్షలు ఉండగా, వారిలో దాదాపు 8లక్షల మంది ఏ పూటకాపూట భారంగా వెళ్లదీస్తూ దారిద్రరేఖకు దిగువ నివసిస్తున్నారంటే అతిశయోక్తికాదు. బ్రాహ్మణుల్లో దాదాపు 30శాతం మంది పౌరోహిత్యం చేసుకుంటూనో,దేవాదాయాల్లో పూజారుల గానో జీవనం సాగిస్తున్నారు. వీరంతా దాదాపు దారిద్ర్యరేఖకు దగ్గిర ఉన్నవారే. పూజార్ల నెలసరి ఆదాయం నెలకు రెండువేలకు మించని పరిస్థితిలో కటిక దారిద్ర్యంలో కుటుంబాన్ని వెళ్లదీస్తున్నారు. ఒకవేళ పౌరోహిత్యం చేసి బ్రతుకు వెళ్ళదీద్దామని ప్రయత్నించినా ఆ అవకాశాలు అంతంత మాత్రమే. దీంతో దేవాలయాలను నమ్ముకొన్న కుటుంబాలకు పోషిస్తామనే విశ్వాసం లేక దేవాలయాలకు తాళం వేసి కొంతమంది క్షుద్బాధ తీర్చని పౌరహిత్యాన్ని వదులుకొని మరికొంతమంది పొట్టచేత పట్టుకొని పట్టణాలకు,నగరాలకు వలస వస్తున్నారు.రాష్ట్ర రాజధాని నగరంలో కొన్ని కూడళ్ళల్లో మధ్యాహ్నం వరకు వేచి చూచి, ఏ అవకాశం దొరక్క నిరాశతో ఒంటి ముఖం పట్టే బ్రాహ్మణులు రోజూ వందల సంఖ్యలోనే ఉంటారు. తాతముత్తాతల నుంచి వచ్చిన భూముల కరిగిపోగా అన్నమో రామచంద్రా! అంటూ ఉన్న ఊరిని వదిలి వలసలు వెళుతుండడంతో బ్రాహ్మణ కుటుంబాలు గ్రామాలుగా మారుతున్నాయి. దీంతో అక్కడ శుభ,అశుభ కార్యాలకు సైతం బ్రాహ్మణులు దొరకని పరిస్థితి నెలకొంది. మరోవైపు ప్రక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణాలో అర్చకత్వం,పౌరోహిత్యంపై జీవిస్తున్నవారి సంఖ్య కూడా చాలా తక్కువగానే ఉంది. ఇప్పటికే బెస్ట్ స్కీం ద్వారా బ్రాహ్మణులు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయం, నిరుపేద బ్రాహ్మణుల పిల్లలకు ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రోత్సాహకాలు, చదువులో అత్యంత ప్రతిభ కనబడిచిన బ్రాహ్మణ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను తెలంగాణా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అందజేస్తున్నది. ఈ నేపథ్యంలో ఆసక్తి ఉన్న బ్రాహ్మణులకు అర్చకత్వం, పౌరోహిత్యం,యజ్ఞయాగాదులు,హెూమాలు వంటి ఇతర వైదిక కార్యక్రమాల నిర్వహణపై తెలంగాణా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది.

**తెలంగాణ బ్రాహ్మణ యువతకు ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు!** వైద్య మరియు ఆరోగ్య రంగంలో ఉజ్వల భవిష్యత్తుకై మూడు కోర్సులను ప్రవేశపెట్టింది. హాస్పిటల్ ఆపరేషన్స్ ఎగ్జికూంమటావ్ -3నెలల వ్యవధి కోర్సు,అడ్వాన్స్‌డ్ సర్టిఫికేట్ కోర్సు ఇన్ డయాలిసిస్ టెక్నీషియన్-9నెలల కోర్సు,పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లమా ఇన్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ -ఒక సంవత్సరంఆంటర్,డిగ్రీ చదివిన 18 నుండి 25సం॥లోపు వయసుగల తెలంగాణ బ్రాహ్మణ యువతకు ఉచిత శిక్షణ,100శాతం ఉద్యోగ వకాశాలు,అనుకూలమైన అభ్యసనం,అపోలో మెడ్ స్కిల్స్ మరియు తెలంగాణ పరిషత్ ద్వారా సర్టిఫికెట్ జారీ చేయబడును.గుర్తింపు పొందిన ఆరోగ్య కేంద్రాలలో నియామకం జరుగును. **వివరాల కోసం౦ 7331148560,9885773424,8978800255.టోల్ ఫ్రీనెం.180030109595.**

# ఆనందసూర్య పై వివిధ రాష్ట్రస్థాయి సంఘాల ముప్పేట దాడి!



ఒక కార్పొరేషన్‌కు చైర్మన్ నియమితుడైతే అందరూ హర్షం వ్యక్తపరుస్తారు. ఆయన్ను వారి వారి మండలాలకు ఆహ్వానిస్తారు. కార్పొరేషన్‌కు వన్నె తెచ్చేలా అందరూ కలిసి పనిచేస్తారు. ఇదంతా ఇక్కడ రివర్సు. చైర్మన్‌గా ఆనందసూర్య బాధ్యతుల తీసుకున్నప్పటి నుండి వివాదాలకు కేంద్ర బిందువయ్యారు. తనను నియమించిన చంద్రబాబుకు మంచి పేరు తేవాలన్న ధ్యేయం కన్నా తాను తాను తెలంగాణాలో ఎపుడో రిజిస్టర్ చేసిన **"బ్రాహ్మణ బ్రాహ్మణ సంఘటన"**ను బయటికి తీసి,ఆ సంఘాన్ని గ్రామాస్థాయికి తీసుకెళ్లేందుకే అహర్నిశలు కృషిచేస్తున్నారు. దాని సభ్యత్వం కోసం ఏపార్టీ, ఏ కులం అనేది చూడకుండా,తనకు భజన చేసే వారిని సంఘటన సంఘంలో పదవులు ఇచ్చి, కార్పొరేషన్‌ను తన ఇష్టానుసారంగా వినియోగించుకొని,యం.యల్.ఓ లను,డి.యల్.ఓ పేరుతో దారిని నియమించారు.ఆయన స్థాయి పెరిగింది. గతంలో ఒక స్థాయి గల నాయకుడు కడుపుమండి పత్రికలకు ఈడ్చుగా,ఇపుడు రాష్ట్రంలో ఉన్న దాదాపు అన్ని రాష్ట్రసాయి సంఘాల వారు బాహాటంగా పేపర్ స్టేట్‌మెంట్లు,ప్రెస్‌మీట్లు,ధర్నాలు, నిర్వహిస్తున్నారంటే ఆనందసూర్య ఎంతటి నాయకులో చంద్రబాబుకు ఈపాటికి అర్థమై ఉంటుందని భావిస్తున్నాము.

ఆనందసూర్యపై వచ్చిన,వస్తున్న అనేకానేక విమర్శనలను తెలుగుదేశం పార్టీ అధిష్టానికి బ్రాహ్మణ కార్పొరేషన్‌లో ఉన్న బాధ్యులు తీసుకెళ్ళినా మందలించి వదిలేస్తున్నారు కానీ,తగిన గట్టి చర్యలు తీసుకోలేక పోతున్నారు. ఈ ఉదాశీనతే రేపు పార్టీ కొంప ముంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

అస్తవ్యస్త పరిపాలను, ఇప్పటికి భారతీ స్కీంలో వారికి అందరికీ డబ్బులు జమ చేయని అసమర్థత నెలకొన్నది.మళ్ళీ విద్యా సంవత్సరం మూడు నెలలో ప్రారంభం కాబోతుంటే ఇప్పటికి వారి ఖాతాల్లో జమపడడం లేదు. ఇక కశ్యప ఆనందసూర్య ఛైర్మన్‌గా పదవీస్వీకారం చేసినప్పటి నుండి ఇప్పటికి ఏ నెలకానెల ఫింఛన్లు జమ పడడం లేదు. ఇది ఆయన అసమర్థ పాలనకు ప్రత్యక్ష నిదర్శనం. వృద్ధులు కార్పొరేషన్ నుండి వచ్చే రూ.వెయ్యి కోసం కన్ను కాయలు కాసేలా ఎదురు తెన్నులు చూసి నిరాశకు గురవుతున్నారు. పార్టీకి మైలేజ్ మాట దేవుడెరుగు ఉన్న మైలేజ్‌కి మంగళం పెట్టేలా అంతటి కృషిచేశారు మన ఆనందసూర్య.ఒక రాష్ట్రస్థాయి సంఘ అధ్యక్షులు జ్వాలారపు శ్రీకాంత్ **ఆనందసూర్య అన్యమత ఆరాధకుడుఅని ఆయన పత్రికా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.** **"యధారాజా తధాప్రజ"**అన్నట్లు కార్పొరేస్ సిబ్బంది వ్యవహ్యార శైలి ఉంటుంది. కార్పొరేషన్ టోల్ ఫ్రీ నెంబరు ఎప్పుడు చేసినా పనిచేయదు. కార్పొరేషన్ సైట్‌లో ఒక లబ్దిదారులు అప్‌లోడ్ చేస్తే సక్సెస్ అని మెసేజి వచ్చానా మళ్ళీ,మళ్ళీ అప్‌లోడ్ చేయమని మెసేజ్‌లు వచ్చి విసుగు చెంది తిరిగి అప్‌లోడ్ చేయని పరిస్థితి కూడా ఏర్పడింది. ఇక చాణిక్య గురించి చెప్పాలంటే ఆనందసూర్య ఆయనకు అనుకూలించిన డి.యల్.ఓ,యం.యల్.ఓలకు,కార్పొరేషన్ డైరెక్టర్లకు ఇలా పంచుకుంటూ వెళ్ళిపోయారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిగితే అన్నీ తేటతెల్లమవుతాయి. చంద్రబాబు ఇలాంటి వ్యక్తులను నియమించి ఆయన తలపై వీరి **భస్మాసుర హస్తం** పెట్టేలా చేసుకుంటున్నారు. బ్రాహ్మణుల వరకు వచ్చే ఎన్నికల్లో 20-30శాతం ఓట్ల కంటే రాని పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో నూటికి 80శాతం మేర బ్రాహ్మణ ఓట్లు చంద్రబాబు అందుకున్నారు.అసలే ఇలాంటి దుర్భర స్థితిలో పరిపాలన నిర్వహిస్తుండగా కార్పొరేషన్ యం.డి పద్మను కనుకదుర్గ గుడికి ఫుల్ అడిషనల్ చార్జిగా నియమించడం వల్ల ఇంకా ఈ కార్పొరేషన్ అధ్వాన్న స్థితికి చేరుకోగలదని చెప్పడంలో ఎలాంటి సందేహ పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రాహ్మణ కార్పొరేషన్ పెట్టి బ్రాహ్మణుల ఓట్లు ఆశించిన చంద్రబాబు పరిస్థితి **"కొండ నాలిక్కి మందేస్తే ఉన్న నాలిక పోయిందట"** చందంగా పరిస్థితి ఏర్పడింది.


**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5**

**వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధం:-4.**

**600మంది వధూ,వరుల జాబితా అన్ని శాఖల**

వారికి,అన్ని వయస్సుగల వారికి

ఉపయోగపడుతుంది. **రెండూకలిపి**

వెల రూ.500/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/*

*9440458966/9912417906.*



**యజ్ఞోపవీతం చందాదారులకు గమనిక:-**

ప్రతినెలా "యజ్ఞోపవీతం" పత్రిక మీకు 20వ తేదీ లోగా అందక పోతే సెల్:9966250595కు 20వ తేదీ తరువాత యస్.యం.యస్ చేయండి.మీకు మరో పత్రిక పంపుతాం.30వతేదీ తర్వాత తెలిపితే పత్రికను తిరిగి పంపడం వీలుకాదని మనవి చేస్తున్నాం.

-సంపాదకులు

**ఎదుటివారి ఆత్మ గౌరవాన్ని,అభిమానాన్ని కించ పరిచనంత కాలం నీవు మంచివాడవే.**

# ఆనందసూర్యతో బ్రాహ్మణ సంక్షేమానికి విఘాతం





ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనందసూర్య వలన పేద బ్రాహ్మణులకు సంక్షేమ ఫలాలు అందడం లేదని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు ముత్తనపల్లి శివ కృష్ణ ప్రసాద్ ఆరోపించించారు. నెల్లూరు నగర బ్రాహ్మణ యువజన సేవా సంఘం కార్యవర్గ ఎన్నిక, ప్రమాణ స్వీకారోత్సవం నెల్లూరులోని పప్పుల వీధిలోని శ్రీగురుదత్త ఫంక్షన్ హాలులో జనవరి 7న జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసిన శివకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా ఐ.వై.ఆర్ కృష్ణారావు పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ఎంతగానో కృషిచేశారన్నారు. కానీ ఆనందసూర్య ఒక సంఘం ఏర్పాటు చేసుకొని, ఆసంఘానికే కార్పరేషన్ సేవలు అందిస్తున్నారని ఆరోపిచారు. కార్పొరేషన్‌కు ఏ దరకాస్తు వెళ్ళినా ఏదో ఒక సాకు చూపుతూ త్రిప్పి పంపుతున్నారన్నారు. ఆనంద సూర్య తెలంగాణాకు చెందిన వ్యక్తి అని, ఆంధ్రబ్రాహ్మణులకు ఏమాత్రం న్యాయం చేయడం లేదని విమర్శించారు. కార్పొరేషన్ ద్వారా పథకాలు అందక పేద బ్రాహ్మణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసాగించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి పేద బ్రాహ్మణునికి సంక్షేమ పథకాలు అందాలంటే చైర్మన్‌గా వేరొకరిని నియమించాలని కోరారు. పేద బ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమంలో యువజనులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. తమ సమాఖ్య పేద బ్రాహ్మణుల పక్షాన పోరాటం చేస్తుందని త్వరలో సమస్యలు పరిష్కారం కాకపోతే కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమాఖ్య నగర అధ్యక్షునిగా ఎన్నికైన ముప్వా ప్రసాదును ఈ సందర్భంగా అభినందించారు. **నూతన కార్యవర్గం:-నెల్లూరు నగర బ్రాహ్మణ యువజన సంఘ అధ్యక్షునిగా ముప్వా ప్రసాదు,కార్యనిర్వాహక అధ్యక్షునిగా గేదేపల్లి ప్రశాంత్,ప్రధాన కార్యదర్శిగా కారంచేటి దుర్గాప్రసాద్, తదితరులు ఎన్నికయ్యారు.** ఈ కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సంఘాల కమిటీ అధ్యక్షులు గుడ్లదొన వాసుదేవరావు,కార్యనిర్వాహక అధ్యక్షులు కాట్ర వెంకట సురేష్‌కుమార్, కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వర ప్రసాదు, కార్పరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్,స్వయంపాకుల శ్రీనివాసరావు వై.సుబ్బారావు తదితరలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17 నుండి విజయవాడ నుండి కాశీకి విమాన సేవలు

అమరావవతి: విజయవాడ నుంచి వారణాశి(కాశి)కి నేరుగా ప్రత్యేక విమానం అందుబాటులోకి రానున్నది.కేవలం రూ.2వేల 500లతో కాశీకి చేరుకొనేలా ఫిబ్రవరి 17నుంచి అందుబాటులోకి తెస్తున్నారు. 180మంది ప్రయాణీకులు పట్టే భారీ వివమానాన్ని ఇందుకోసం సిద్ధం చేస్తున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి హైదరాబాద్ మీదుగా ఈ సర్వీసు వారణాశికి చేరుకుంటుంది. ఇప్పటి వరకు వారణాశికి విమానంలో వెళ్ళాలంటే ఇక్కడ నుండి ఎయిర్ ఇండియా సర్వీసులో ఢిల్లీకి చేరుకొని అక్కడ నుంచి మరొకటి మారాల్సి వస్తుంది. రైలు, రోడ్డు మార్గంలో వెళ్ళేందుకు 30గంటల పైనే పడుతుంది. నేరుగా విమాన సర్వీసులు అందుబాటులోకి రావడం వల్ల 3,4 గంటల్లోనే కాశీకి చేరుకునేందుకు వీలుంటుంది. ప్రస్తుతం రైల్లో వెళ్ళాలన్నా 30గంటల సమయంతోపాటు ,రెండ శ్రేణి ఏ.సిలో వెళ్తే రెండు వైపులా (రానూ,పోనూ) రూ.5,140/- అవుతుంది. అదే బస్సులో అయితే రెట్టింపు అవుతుంది.

# మానవసేవే మాధవ సేవ

కాకినాడ: ప్రార్థించే పెదవులకంటే సాయం చేతులే మిన్న అని దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ బి.యల్.వి.రమేష్‌బాబు పేర్కొన్నారు. మానవసేవలోనే మాధవ సేవ ఇమిడి ఉంది అన్నారు కాకినాడ సినిమావేధిలో యునేటడ్ బ్రాహ్మణ ట్రస్టు కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిధిగా వచ్చేసి ప్రారంభించినారు. నిరుపేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బ్రాహ్మణ సామాజిక వర్గానికి సేవ చేసేందుకు ఈ ట్రస్టు ఏర్పాటు కావడం శుభపరిణామమని అన్నారు. బ్రాహ్మణ సొసైటీ మేనేజరు శ్రీనివాస్ కార్పొరేషన్ డి.యల్ఓ. సాంబశివరావు మాట్లాడుతూ పేద బ్రాహ్మణుల అభ్యున్నతికి ఈ సంస్థ పనిచేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ట్రస్టు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గుడిపాట ఘని బంగారం,జ్యోశ్యుల గోపీకృష్ణ తెలిపారు.

**మన తప్పలను గుర్తుతెచ్చుకున్నప్పుడు,ఇతరుల తప్పలను మర్చిపోగలం.**

## అన్యమత ఆరాధకుడు బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్‌గా తగడు.

కర్నూలు: ప్రస్తుత బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య అన్యమత ఆరాధకుడిగా ఉంటున్నాడని,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తగడని **బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ అన్నారు.** జనవరి29 వతేదీన బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ **తెలంగాణా రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఏ.పిలోని సంస్థలకు ఛైర్మన్‌గా పదవులు అలంకరించడం ఏ.పిలోని నాయకులను అవమానించినట్లే అని అన్నారు.** ఆనందసూర్య తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారన్నారు. **గత ఛైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు రూ.165కోట్ల రుణాలు బ్రాహ్మణులకు అందిస్తే, ఈ ఛైర్మన్ కేవలం రూ.90 లక్షలు మాత్రమే ఇవ్వడం చూస్తే ఛైర్మన్ పనితీరు ఏమిటో అర్థమవు తుందిని అన్నారు.** నిధులు రాబట్టలేని,చేతగాని ఛైర్మన్‌ను తొలగించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.రాయలసీమ లో హైకోర్టు ఏర్పాటునకు పోరాటాలు చేసి సాధిస్తామని అన్నారు.ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘం జిల్లా కోఆర్డినే టర్ సముద్రాల హనుమంతరావు,సభ్యులు చక్రపాణి ,కృష్ణ మూర్తి, రఘు పాల్గొన్నారు.

## ఆనందసూర్యను తొలగించాలి

విజయనగరం: **బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైన కార్పొరేషన్ ఛైర్మన్ ఆనందసూర్యను తక్షణమే పదవవి నుండి తొలగిచాలని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్‌శర్మ డిమాండ్ చేశారు.** రాష్ట్ర పర్యటనలో భాగంగా ఇటీవల జిల్లాకు వచ్చిన ఆయన జిల్లా సమావేశంలో పాల్గొన్నారు. **ఈసందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణులకు పథకాలు వర్తింప చేయడంలో ఆనందసూర్య అంతా అవినీతికి పాల్పడు తున్నారని ఆరోపించారు.** ఆయన స్వంతంగా ఏర్పాటు చేసిన **రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘంలో చేరిన వారికే ప్రభుత్వ పథకాలు మంజూరయ్యేలా చేస్తున్నారని వారు అన్నారు.** రాజమండ్రి ఎం.పి స్థానంతో పాటు ఉత్తరాంధ్ర రాయలసీమల నుంచి ఒక్క యం.యల్.సి స్థానాన్ని బ్రాహ్మణులకు కేటాయిం చాలని డిమాండ్ చేసారు. బ్రాహ్మణులకు సంఘటన పరిచేందుకు **ఏప్రిల్‌లో బస్సు యాత్రను నిర్వహిస్తామన్నారు.** రాష్ట్రంలో మూడు చోట్ల బహిరంగ సభ నిర్వహిస్తామని, ఆసభలకు చిన్న జీయర్ స్వామిని,మంత్రాలయం స్వామిజీని,విశాఖ శారాదా పీఠాధిపతులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి.సత్యప్రసాదు, ప్రభాకర్,శేషగిరిశర్మలు పాల్గొన్నారు.

## దేశం కార్యకర్తలకే కార్పొరేషన్ రుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న కరి నాగలక్ష్మీ

విజయవాడ: పచ్చచొక్కాలు వేసు కుంటే **బ్రాహ్మణ కార్పొరేషన్ ఋణాలు,స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తారా? అంటూ ఆంధ్రప్రదేశ్** బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య మహిళా విభాగం రాష్ట్ర **ప్రధాన కార్యదర్శి శ్రీమతి నాగలక్ష్మి ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు.** స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఇటీవల విలేకర్ల సమావేశం లో ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం అనుబంధ రాష్ట్రీయ **బ్రాహ్మణ సంఘటన(ఆర్.బి.యస్) సభ్యత్వం ఉన్నవారికే ఋణాలు,స్కాలర్‌షిప్‌లు ఇచ్చే విధంగా ఛైర్మన్ వ్యవహరిస్తు న్నారన్నారు.** మరో మూడునెలలో విద్యా సంవత్సరం ముగి య నున్నదని ఏడాది కాలం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందలేదన్నారు.ఈ ఏడాది 18వేలమంది విద్యార్థులు దర కాస్తు చేసుకున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రవేశపెట్టిన చాణక్య, కశ్యప,గరుడ ఇలా ఏ ఒక్క స్కీము అమలు కావడం లేదన్నారు.కార్పొరేషన్ ఛైర్మన్ ఆనంద సూర్య పక్షపాతం చూపడంతో పాటు నిధుల కేటాయింపు లోను వివక్షత చూపుతున్నారన్నారు. తక్షణమే,ఋణాలు, స్కాలర్‌షిప్‌లు పంపిణీచేయాలని కోరారు. లేని పక్షంలో ఛైర్మన్ పదవికి ఆయన రాజీనామా చేయాలని కోరారు. సమావేశంలో మహిళా ప్రతినిధు లు చెరువు సజన్య,కుసుమ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ ఆనందసూర్యను తొలగించాలని ధర్నా



ధర్నా చేస్తున్న బ్రాహ్మణులు

రైల్వేకోడూరు: బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ **ఆనందసూర్యను తొలగించాలని బ్రాహ్మణ యువజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు బి.సుదర్శన్‌శర్మ డిమాండ్ చేశారు.** మండలంలోని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద బ్రాహ్మణులు ధర్నాను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ **ఆనంద సూర్య అవినీతికి పాల్పడుతున్నారని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ వాశి అయిన ఇక్కడి వారికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.** స్వంత అజెండాతో కార్పొరేషన్ నడుపుతుండం వల్ల పేద బ్రాహ్మణులకు ప్రభుత్వ ఫలాలు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యశర్మ,ప్రధాన కార్యదర్శి అరవిందశర్మ,కోశాధికారి యోగేశ్వరశర్మ,పెద్దఎత్తున బ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ,కాపు కులాలపై చిత్తశుద్ధి ఏది?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్,కాపు కార్పొరేషన్ల కు ఉన్నతాధికారుల నియామకంపై ప్రభుత్వకార్యదర్శి ఐ.వై.ఆర్. కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వంపై సునిశిత విమర్శ చేశారు. గతంలో ఆరు నెలలపాటు బ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ లేని పరిస్థితిలో పనిచేసిందని,తర్వాత ఆ పదవిలో నియమించిన ఐ.ఏ.యస్ అధికారి పద్మను కూడా 6నెలలు కూడా పూర్తికాక ముందే అక్కడ నుంచి బదిలీ చేసి ఆమెకే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడాన్ని ఐ.వై.ఆర్ ట్విట్టర్‌ద్వారా తప్పుపట్టారు.దాదాపు వెయ్యికోట్ల లావాదేవీలు సరిగే కాపు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా కనీసం ఐ.ఏ.యస్ అధికారిని కూడా నియమించకుండా జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని ఆ బాధ్యతల్లో నియమించారని దుయ్యబట్టారు.**గత సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఓట్లు వేసి గెలిపించిన రెండు కులాలపై ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తసుద్ధి ఇదేనా**?అని ఆయన ప్రశ్నించారు.

### ఇన్‌కమ్‌టాక్స్ విశ్రాంత అధికారి, కంఠరాజు వేంకటేశ్వర్లు మృతి

బాలాజీనగర్ బ్రాహ్మణ సంఘ మాజీ అధ్యక్షులు ఇన్‌కమ్ టాక్స్ విశ్రాంత అధికారి యజ్ఞోపవీతం పత్రికకు ఎన్నో ఆధ్యాత్మిక వ్యాసాలు వ్రాసిన ఆధ్యాత్మిక వేత్త **కంఠంరాజు వెంకటేశ్వర్లు** జనవరి 5వ తేదీన స్వర్గస్తులైనారు.

### బడ్జెట్‌లో రూ.290కోట్లు కేటాయించండి.

రాష్ట్రకార్పొరేషన్ ఛైర్మన్ **వేమూరి ఆనందసూర్య అమరావతి లోని సచివాలయం రాష్ట్రప్లానింగ్ కమీషన్ వై.యస్.చైర్మన్ సి.కుటుంబరావును కలిశారు.** కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అమలు చేస్తున్న పథకాల గురించి ఆయన వివరించారు. **2018-19 సం॥ బడ్జెట్‌లో కార్పొరేషన్‌కు రూ.290 కోట్ల కేటాయింపులు చేయాలంటూ ఛైర్మన్ ఆయనను కోరారు.** ఇప్పటివరకు కార్పొరే షన్‌కు ప్రభుత్వం ఉదారంగా రూ.210 కోట్లు కేటాయించిందని బడ్జెట్‌కు అనుగుణంగా కార్పొరేషన్ తరుపున తాము పేద బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం పలు పథకాలు పెట్టి వారికి సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఫించన్లు, స్కాలర్‌షిప్‌లు ప్రతిభా స్కాలర్‌షిప్‌లు,మృతి చెందిన వారికి చేసే ఆర్థిక సహాయం, స్వయం ఉపాధిపథకాలకు ఇచ్చే రుణాలు ఇలా వాటికి కార్పొరేషన్ పెట్టిన గాయత్రి, అహల్య, కశ్యప,చాణక్య,గరుడ తదితర స్కీముల గురచి చైర్మన్ విపులంగా వివరించారు.ఎలాంటి మధ్యవర్తి ప్రమేయం లేకుండా,పథకాలు తప్పుత్రోవ పట్టకుండా నివారించేందుకు పూర్తిగా ఆన్‌లైన్‌లో కేటాయింపులు చేస్తున్నట్లు వివరించారు. ఈనెలలోనే దాదాపు 30వేలమందికి వివిధ పథకాల ద్వారా సహాయం చేస్తున్నట్లు తెలిపారు.

## బాలాజీనగర్ బ్రాహ్మణ సంఘం కార్యక్రమాలు

నెల్లూరు బాలాజీనగర్ బ్రాహ్మణ సేవా సంఘంవారు కురువాడ లలితమ్మ కళ్యాణమండపం నందు డా॥బి.ఫణి కృష్ణ కార్డియాలజిస్టుచే హృదయ సంబంధిత అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు దాదాపు వంద మంది బ్రాహ్మణులు హాజరయ్యారు. సభ్యుల ప్రశ్నలకు డాక్టరు సమాధానాలు ఇచ్చారు.నూతన ఆంగ్ల సంవత్స రాది రోజు లక్ష్మీకామాక్షి సంగీత విద్వాంసురాలిచే గాత్ర కచేరి ఘనంగా నిర్వహించారు. శివకుమార్ మృదంగం వేదవ్యాస్ వైలెన్ ప్రత్యేక ఆకర్షగా నిలిచింది. పైరెండు కార్యక్రమలకు నిర్వాహకులు వారిరువురిని ఘనంగా సత్కరించారు.అధ్యక్షులు శనగవరపు సత్యనారాయణ మూర్తి, కార్యదర్శి మామిళ్ళపల్లి కాంతారావు,కోశాధికారి కె.వి.మోహన్,రాష్ట్రనాయకులు స్వయంపాకుల శ్రీనివా సులు, కామేశ్వర ప్రసాద్,వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు !.**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

### బ్రాహ్మణ విద్యార్థులకు సువర్ణావకాశం

8వ తరగతి నుంచి 12వ తరగత లేదా ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి ఉండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పాస్/ఫెయిల్ అయిన బ్రాహ్మణ విద్యార్థులకు సువర్ణా వకాశం.వీరికి ఋగ్వేద,యజుర్వేద,సామవేదముల అధ్యయ నమునందు స్మార్త,వైదిక ప్రయోగములయందు,గ్రామాధి కములలో ఆలయ పూజ మరియు ఇతర స్మార్త వైదిక పౌరోహిత్య కార్యకలాపములు నిర్వహించుటకు కావలసిన శిక్షణ అందించబడును. **ఈ శిక్షణ పూర్తిచేసుకున్న పిదప విద్యార్థులు ప్రతి మాసము రూ.15వేల నుంచి రూ.20వేల వరకు జీవన భృతిని పొందగల అవకాశము కలదు.** కాబట్టి బ్రాహ్మణ వర్గానికి చెందిన తలిదండ్రులు తమ పిల్లలను ఈ సువర్ణావకాశమును అందిపుచ్చుకునేట్లుగా ప్రోత్సహించ వలసిందిగా మనవి.**శిక్షణాకాలమునందు విద్యార్థులకు వసతి,భోజన సదుపాయములు ఉచితంగా కల్పించబడును.** శ్రీకంచి కామకోటి పీఠంకమఠం,33,ఈశ్వరన్ కోవిల్ వీధి,వెస్ట్ మాంబళమ్,చెన్నైయ్,సెల్ నెం: **9551697770.**

# అల్లంత దూరాన నిలచిన అవనీశుడు శ్రీశైల మల్లికార్జునుడు

-శైవసాహిత్యంలో అభినవ అన్నమయ్య,గేయరత్న,కవిరత్న పేకేటి రత్న.కె.కె.

అల్లంత దూరాన నిలచిన
అవనీశుడే శ్రీశైల మల్లికార్జునుడు
శిలాధునిచే సేవితుడు ఆ పర్వతేశ్వరుడు
మహిమలెన్నో ఉన్నవారు ముక్కంటి ఆ శివుడు ။అల్లంత။

అలిగి అలిగి కొమరన్న శ్రీగిరి చేరగా
తల్లి గౌరీ చేరెనంట కుమారుని ఓదార్చగా
సతుల బాసి ఉండలేని సపత్నీకుడతడు
అతని వీడి ఉండలేని భక్తుడ నను గుర్తించదే ။అల్లంత။

శిలాదునికి ఇరు పుత్రుల వరము ఒసగినోడు
ఆ పుత్రుల ఇరువురిని భక్తులుగ మలచినోడు
నందిని వాహనంగా చేసుకొన్న పరమ శివుడు
పర్వతునిపై కొలువై భక్తుల బ్రోచేటి వాడు ။అల్లంత။

ఎక్కితి నేనెక్కితి శ్రీగిరి కొండల నెక్కితి
చూచితి నే చూచితి శ్రీమల్లినాథుని నే చూచితి
స్మరియించి మనసారా ముదము నొందితి నేను
అట్టి భక్తునిపై నాపై అలక బూనుట ఏలనో ။అల్లంత။

సతి ఆ శివసతి భ్రమరాంబ తల్లిని చూచితి
ఆ అమ్మను నోరారా అమ్మా అని పిలిచితి
అమ్మ ప్రేమను పొందిన అట్టి పుత్రుడ నేనులే
అట్టి భక్తుడి పుత్రుడ కరుణించి రాదేలనో ။అల్లంత။

మునిగితి నే మునిగితి ఆ అమ్మ ఒడిన చేరితి
దయగల ఆ తల్లి పాతాళ గంగా నా తల్లి
పాపఘ్నీ ఆ తల్లి కరుణ గల్గిన తల్లి
అట్టి భక్తుడ పుత్రుడ నను గావగా జాగేలనో ။అల్లంత။

అడుగుల నే నేసితి అడుగడుగున తలచితి
అడుగంటుచున్న నాకు సాక్షి ఆ గణపతి
అతని ముద్దుల కొమరుడు ఆ గణపతి కాదే
సాక్షిగణపతి చూచిన నను చూచి కూడ పిలవదేలనో။అల్లంత။

పాలధార పంచధారల అభిషేకమొందినోడు
శంకర ఆచార్యునకు శంకలు తీర్చిన వాడు
శక్తి నివ్వగ రాదేల శివ రచనలు చేయగ
శరణు కోరితి నతని సంశయం విడి రాదేల ။అల్లంత။

అటిక యందు దాగుండి కేశప్పను బ్రోచినోడు
బ్రోచి అటికేశ్వర నామం దాల్చిన దయామయుడు
అడుగడున కష్టాలు ఆగక వచ్చుచుండే
కష్టాలు కడతేర్చగా జన్మ ధన్యత చేయరాదే ။అల్లంత။

శిఖర దర్శనం చేసితి శివ శివ అని పలికితి
పునర్జన్మ ఉండదంట దర్శనం నే చేసితి
మనసా వాచా కర్మణా అతని సాంగత్యం కోరితి
జన్మ ముగిసినంతనే నే నతనిలో కలిసేనుగా ။అల్లంత။

నిత్యయవ్వనుడైన విటలాక్ష శివుని చూచితి
వృద్ధ రూపం దాల్చిన నిత్యసుందరుని చూచితి
జనన మరణం లేని మృత్యుంజయుని చూచితి
ఆది అంతం లేని ఆ అద్భుతుని నే చూచితి ။అల్లంత။

కాలమేమొ కదలిపోయె వయసు ముందుకు వచ్చుచుండె
ఊపిరేనాడు ఆగునో ఆగక తా రాదేల
అలసి సొలసి ఉంటి నేను ఆదుగోవగ రాదేల
కోర్కెలన్నీ తీర్చే కొండండత దేవర రాదేల ။అల్లంత။

ఏ వృత్తిలోనైనా విజయాన్ని సాధించడం శక్తి సామర్థ్యం తెలివితేటలపై ఆధారపడి ఉంటుంది.


వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం






# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

*గతసంచిక తరువాయి. . .*

## సుందరాకాండము



నీవు చేయు పాప కర్మములు నిన్ను అధోధ పతిని చేయుచున్నవి, అపుడు నీకు మోక్షము కలుగునా అన్న సంశయము కూడా కలుగుచున్నది. ఇలా పవనసుతుని సుభాషితములను విని, రాక్షస స్వభావుడగు దశకంఠుడు. సహింపక, మండిపడుచు, కనులు నెత్తురు జీరలు జాలువారుతుండగా-

ఏమీమి నా ముందు నిర్భీతునిలా ప్రలాపించుచుంటివి. వానరులలో అధమాధవుడవని నీ తెలివి నాకు తెలియనే తెలిసినది. ఆ రాముడెవరు. ఆ సుగ్రీవుడేపాటి వాడు? సుగ్రీవ సహితుడైన ఆ నరాధముని నిహతుణ్ణి చేసెదను, నిన్ను యిపుడే చంపి, ఆ జానకిని వధించెదను, ఓ వానరా- మిమ్ము సవానరముగా హతమార్చెదను. అని రావణుడు హనుమ పలుకులను తృణీకరిస్తూ హూంకరించెను. వాయుపుత్రుడు క్రోధావేశుడై-రాక్షసాధమా! కోట్లాది రావణులు నాతోనే సమానము కారు, నేను అపార విక్రమగు రాముని దాసుడను' అని హనుమ పలకగానే -దశకంఠుడు అతి ఆగ్రహావేశు డవుతూ-ప్రహస్తునితో 'అందురు రాక్షస మిత్రులు, బంధువులు చూచుచుండగనే ఈ కపిని ఖండ ఖండములుగా నరికి వేయుడు' అని ఆజ్ఞాపించెను. ప్రహస్తుడు ఆయుధము ధరించి హనుమ వధకు ఆయత్తమగుచుండగా- విభీషణుడడ్డు వచ్చి- 'రాజా! ప్రతాపుండవగు పరరాజుచే పంపబడిన ఈ వానరుడు వధార్హుడు కాడు. ఈ వానర దూతను హతమార్చిన, నీవు ఎవరిని ఉద్దేశించి, ఎవరి వధకు ఎదురుచూచుచుంటివో, ఆ రామునికి ఈ వార్త తెలుపువారెవరు? ఈ వానరుని వధంచుట కన్నా అలాటి మరో శిక్షను విధించుము. ఆ శిక్షాగుర్తులతో వానరుడు పోవుగాక. అపుడు నీకు ఉద్దేశించిన శతృవుతో నీవు అభిలషించిన యుద్ధము జరుగును కదా'. యని హితోక్తి పలుకంగానే రావణుడు ఒకింత ఆలోచించెను.

'వానురులకు వాలమే కదా- అభిమాన గుర్తు అందువలన వాలమును వస్త్రాదులతో చుట్టి, మంటను పెట్టి, పురమంతనూ తిప్పుడు అనస్తరం వదిలిపెట్టుడు. వీని దీనస్థితిని, ఇతర వానర చరములు చూతురు గాక' అని రావణుడాజ్ఞాపించెను.రావణ అదే శాను ప్రకారం రాక్షసభటులు హనుమంతుని తోకకు గోగునార తోనూ, వస్త్రములతోనూ నూనెతో తడిపిన గుడ్డను కట్టి, పైన నూనె పోసి నిప్పు అంటించి, తాళ్లతో బంధించి అందరూ చూచు నట్టూ నగరమంతటా త్రిప్పుతూ, యితడు దొంగ ఇతడు దొంగ అంటూ చంకలు బాదుకుంటూ కొందరు, మాటిమాటికీ కొట్టుచూ కొందరు,ఘోషణల చేస్తూ కొందరు, నగరము త్రిప్పు చుండిరి. నగర ద్వారమునకు వచ్చుసరికి హనుమం తుడు చిన్నగా మారంగనే బంధించిన బంధములన్నీ విడిపోయినవి. వెంటనే పర్వతాకారుడై, గోపురముపై నెక్కి, ఒక స్థంభమును పెరికి, గోపుర రక్షకులగు వారిని చంపి, ఒక్కొక్క ప్రసాదము నుండి మరొక ప్రాసాదము పైకి నురుకుచూ, తోకలో ఉన్న మంటలతో భస్మీపటలము చేస్తూ వేగముగ వెడుతూ, ప్రతీ భవనము నూ బూడిద కావిస్తూ, ఒక్క విభీషణుని భవనమును మాత్రము కాల్చకుండా నగరమంతా భస్మీపటలము చేసెను.

అనంతరము పవన సుతుడు సముద్రమున దూకి వాలమును ముంచి చల్లబరచుకునెను. వాయుదేవుని పుత్రుడగుట చేతనూ, సీతాదేవిని ప్రార్థించుట వలననూ హనుమ వామున కేమీ కాలేదు. ఎవరి నామ స్మరణచే పాపము తొలగునో, అట్టి రామచంద్రుని దూతను అగ్ని కీడు చేయునా- చేయదు, చేయలేదు.అటుతరువాత ఆంజనేయుడు సీతాదేవిని దర్శించి, నమస్కరించి, ' తల్లీ! నాకు అనుమతినిమ్ము. ఇప్పుడే శ్రీరాముని సన్నిధికి వెళ్లెదను. తమ్మునితో రాఘవుడు నిన్ను చూడ రాగలడు' ఈ మాటలు చెప్పి జానకికి ముమ్మారు ప్రదిక్షణము చేసి, మరల- 'తల్లీ నేను వెళ్ళుచున్నాను. నీకు భద్రమగు గాక! రాఘవుని అచిరకాలములోనే దర్శింతువు గాక. లక్ష్మణ, సుగ్రీవ సహితులైన కోట్లాది వానరులను నీవు చూడగలవు' అనినంతనే -'నాయనా! నిన్ను చూచి దు:ఖమును మరచితిని, ఇపుడు నీవు వెడలుచుంటివి. ఇక శ్రీరాముని క్షేమసమాచారము లేక ఎటుల జీవింతునయ్యా'సీత అనంగానే-

పవనసుతుడు 'అయితే తల్లీ! నీకిష్టమైన నా భుజస్కంధములపై నధిరోహింపుమమ్మా, క్షణామాత్ర కాలములో రాముని వద్దకు చేర్చెదను' అని భరోసా యిచ్చెను.అందులకు జానకి 'నాయనా, రాముడు సాగరము ఇంకింపచేసియో బంధించి యో, వానరులతో వచ్చి రావణుని యుద్ధమున హతుణ్ణి చేసి నన్ను గొనిపోయినచో రాముని కీర్తి శాశ్వతమగును, ఇక నీవు పోయిరమ్ము. ఎటులో, ఏ విధముగనో, ప్రాణములతో ఉందును' అంటూన్న జానకికి మరొకసారి నమస్కరించి, పర్వతశిఖరము పైకి లంఘించి, అక్కడ హనుమగిరిని పాదములతో త్రొక్కిపెట్టి వాయువేగముతో ఎగిరిపోయెను.

అనంతరం ముప్పది యోజనముల ఎత్తుగల పర్వతము భూమికి దిగజారి సమతల మయ్యెను. ఆకాశమున వాయు

మిగతా ప్రక్క పేజీలో . . .

17వ పేజీ తరువాత...



వేగమున పోవుచూ, హనుమ పెద్ద పెట్టున ఘీంకారము చేసెను. హనుమంతుని సింహనాదము విన్న వానరులు అందరూ మారుతి వచ్చుచున్నాడని తెలిసి ఆనందప డుతూ, వారునూ గొప్ప ధ్వనిచేస్తూ సంరమందిరి. మన హనుమ కృతార్థుడై వచ్చుచున్నాడు. లేనిచో ఆ ఘీంకా రము చేయడు. ఆ మోమున ఆ సంతృప్తి, ఆ ఆనందమూ తొణికిసలాడదు.అనుచు ఒకరి కొకరు చెప్పుకుంటూ చిందులేస్తుండగ హనుమంతుడా శిఖరముపూ దిగినాడు. హనుమ పర్వత శిఖరము చేరిన వెంటనే వానరులందరూ గుమిగూడిరి. అంతట పవన సుతుడు ఆనంద కందిత హృదయంతో 'నేను సీతమ్మ తల్లిని చూచితిని. వనములతో కూడిన లంకు ధ్వంసము చేసితిని. రావణునితో సంభా షించితిని. అనన్తరము లంకానగరమును భస్మీపటలము చేసితిని. నేను విజయముతో తిరిగి వచ్చితిని. వెంటనే రామ సుగ్రీవ సన్నిధికి వెళ్ళెదము' అనంగనే అందరూ మారుతిని ఆలింగనము చేసిరి. కొందరు వానరులు అత్యుత్సాహంతో నృత్యమాడిరి. అటు పిమ్మట అందరూ ప్రస్రవణ గిరికి బయలుదేరిరి. అటుల ఆ మార్గముగా పోవుచున్నపుడు సుగ్రీవ రక్షితమైన మధునామాంకితమైన మధు వనమును జూచి, వానరులందరూ అంగదునితో-

'రాకుమారా! మేమందరమూ ఆకలిగా ఉన్నాము, యువ రాకుమారా! నీవు అనుమతి నొసంగిన ఈ వనమందలి ఫలములు నారగించెదము. అమృతములు వంటి మధువును త్రాగి, సంతుష్టులమై, రాఘవుణ్ణి, లక్ష్మణున్ని, సుగ్రీవ ప్రభువును చూడ పోవుదము. అని అభ్యర్థించిరి. అంగదుడు సంతసించి, అతడూ ఆకలి గొన్నవాడై- 'వానరోత్తములారా! హనుమంతుడు సీతాన్వేషితుడై, సీతను జూచి వచ్చినాడు. అతని ప్రసాదముగా, ఆనందముగా ఫలములను భుజిం పుడు. త్వరత్వరగా త్రాగుడు' అంటూ అంగదుడు అనుమతించగా, అందరూ మధువనములో చొరబడి మధువు గ్రోలనారంభించిరి. దధివక్త్రునిచే పంపబడిన వానర వన రక్షకులు అడ్డగించిరి. దానితో మధువు గ్రోలుచుండగా, సుగ్రీవుని మేనమామ యగు దధిముఖుడు క్రోధముతో దెబ్బలుతిన్న వన రక్షకులతో కూడి వానర రాజగు సుగ్రీవుని వద్దకు వెళ్లెను.

'దేవా! చిరకాలముగా నాచే సంరక్షింపబడిన మధువనము, ఇపుడు నీ కుమారునిచేతనూ, హనుమంతుని చేతనూ నాశనమైనది' అని చెప్పగా- సుగ్రీవుడా మాటలు విని కోపగించుటకు బదులు సంతోషిస్తూ, పవన సుతుడు సీతను చూచియుండి యుండవచ్చును, సందేహము లేదు. కానిచో నా మధువనమును ప్రవేశించుట ఎవరికి ధైర్యము, ఎవరికి శక్యము? వాయుపుత్రునిచేతనే కార్యసాధన జరిగి ఉండవలెను. నిశ్చయముగా జరిగి ఉండును' అన్న సుగ్రీవుని మాటలు రాముడు విని సీతాదేవి వార్త ఏమై ఉండును' ప్రశ్నించగా-

సుగ్రీవుడు 'ప్రభూ! భూజాత సీత పవన సుతునిచే కనుగొనబడినది. హనుమ ప్రముఖులైన వానరులం దరూ మధువనములో ఉన్నారుట, ఫలమును తింటూ, మధువు త్రాగుతూ ఆనందముగ ఉన్నారంటే ఇదే అర్థము. కానిచో నా మధువనము ప్రవేశించుటకు వారికి ధైర్యమెక్కడిది. నిశ్చయముగా సీతాదేవి కనుగొన బడినది. వనపాలకులారా-భయపడ వలదు.మీరు నా ఆజ్ఞగా అంగదాది వానర ప్రముఖులను వనము నుండి పంపి వేయుడు. నేను రమ్మనుచున్నానని ఆదేశింపుడు. ఆజ్ఞాపించిన తోడనే వారు అంగద హనుమాది వానరులకీ విధముగా తెలుపుతూ- 'రాజశాసన మిది, వెంటనే పొండు, రామలక్ష్మణ సమేతుడైన సుగ్రీవుడు మిమ్ములను వెంటనే చూడ కోరుచున్నారు. మీ అందరియందూ వారు సంతుష్ట మనస్కులై ఉన్నారు . వేగిరమే పొండు' అని చెప్పిరి. వారు హనుమత్ సమేతముగా అంగదునితో కూడి ఆకాశ మార్గమున వేగముగా బయల్దేరి రామ సుగ్రీవుల ముందు నిలిచిరి. నిలిచిన వెంటనే రామ సుగ్రీవులకు నమస్కరించిన పవనసుతుడు! 'ప్రభూ! సీత క్షేమముగా ఉన్నది. రాజేంద్రా! సీత శోకముతో ఉంటూనే మీ క్షేమములడిగినది. అశోక వనాంతరమున శింశుపా వృక్షనీడలో రాక్షసి గణము చుట్టిముట్టి ఉండగా,నిరాహారియై కృశిస్తూ 'హే రామా! హే రామా' యని శోకించుచు మలిన వస్త్రధారియై, జడలు గట్టిన కేశములతో ఏకవేణియైన సీతను చూశాను.శుభ దర్శన యగు ఆమె నాచే నెమ్మదిగ, వృక్షశాఖల నుంచి మీ కథను వినిపించితిని. మీ జన్మము మొదలుకొని దండకారణ్య వాసము వరకూ తెలిపి, మీరులేని సమయమున రావణకృత సీతాపహరణము,సుగ్రీవ మైత్రి నెరపిన వైనము,వాలి వధ, సీత ను వెదకుటకై వానర వీరులను పంపిన విధమూ, వారెల్లరూ దశదిశలకు వెళ్లగా-నేనొక్కడినే లంకకు వచ్చిన విధమును తెలుపుతూ, సుగ్రీవుని సచివుడ, శ్రీరామ పదదాసుడనని, జానకీ దర్శన భాగ్యమున నా ప్రయాస ఫలించిందని, నే చెప్పినదల్లా విని, ఆశ్చర్యానందము నిండిన కనులతో చెవికి అమృతపు సోనలు వంటి శుభ పలుకులు వినిపించు వారెవరై ఉందురు. సత్యమైన ఆ వ్యక్తి నా ముందు నిలుచుగాక' అని ఆ దేవి అనం గనే నేను సూక్ష్మరూపమున జానకికి నమస్కరించి దూరముగ నిలిచి వుంటిని. ఆమె సంశయములన్నింటికీ సంతృప్తికరమగు సమాధానము లొసగి, మీరిచ్చిన ఉంగరమును జానకీదేవికిచ్చి తిని. అందువలన ఆమె నన్ను సంపూర్ణముగా విశ్వసించినది. తదుపరి ఆమె హనుమా! దివారాత్రములు రాక్షస స్త్రీలచే ఎలా పీడింపబడుచుంటినో చూచితివి కదా-ఇవన్నిటినీ రాఘుదునికి వివరింపుము. అనంగనే -'తల్లీ! రామచంద్రుడు కూడా నీవలెనే చింతాక్రాంతుడై ఉన్నాడు. మీ జాడ తెలియక రేయింబవళ్లు నీ కోసమే తపించుచున్నాడు. అమ్మా నేనిపుడే వెళ్లి ఈ సంగతి శ్రీ రామునికి వివరించెదనని చెప్పితిని.

మిగతావచ్చేసంచికలో . . .

# మన ఆచారాల వెనుక దాగున్న సైన్స్.....అవేంటో మీ కోసం....

భారతదేశం అంటేనే అనేక మతాలకు,విశ్వాసాలకు నిలయం. ఇతర ఏ దేశంలోనూ లేని ఆచార వ్యవహారలు,సాంప్రదాయాలు ఇక్కడ ఉన్నాయి. అనేక వేల సంవత్సరాల నుంచి ఇక్కడి ప్రజలు పాటిస్తున్నారు. అయితే నేటి తరం వారు అలాంటి ఆచారాలను మూఢ నమ్మకాలుగా కొట్టిపారేస్తున్నారు. కానీ కొంత మంది ఇప్పటికీ వాటిని పాటిస్తూనే ఉన్నారు . ఈ క్రమంలో మూఢ నమ్మకాలుగా ముద్రపడ్డ పలు ఆచారాలను,వాటిలో అంతర్గతంగా దాగి ఉన్న పలు అర్ధాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

**ఆడవారు గాజులు ధరించడం వెనుక....** పురాతన కాలంలో కేవలం మగవారే బయటికి వెళ్ళి శారీరక శ్రమ చేసేవారు. దీంతో వారు ఆరోగ్యంగా ఉండేవారు. అయితే మహిళలు ఎప్పుడూ ఇంటి పట్టునే ఉండి, తక్కువగా శ్రమిస్తారు కాబట్టి వారికి గాజులను ధరింప చేసేవారు. దీంతో ఆ గాజుల వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయట.గాజులు ఎల్లప్పుడూ చేతి నరాలకు తాకుతూ ఉండడం వల్ల బి.పీ కూడా కంట్రోలులో కూడా ఉంటుందట. అంతేకాకుండా ఆడవారి శరీరం నుంచి విడుదలయ్యే నెగటివ్ శక్తిని నిర్వీర్యం చేసేందుకు కూడా గాజులను ధరింపచేసేవారట.

**పిల్లలకు చెవులు కుట్టించడం....**చిన్నారులకు చెవులు కుట్టించడం సహజమే. ప్రధానంగా ఆడపిల్లలకు ఆమాటకొస్తే కొంతమంది మగ పిల్లలకు చెవులు కుట్టిస్తారు. అయితే ఇలా కుట్టించడం వల్ల ఆక్యుప్రెషర్ వైద్యం జరిగి దాంతో వారికి వచ్చే అనారోగ్యాలు పోతాయట. ప్రధ్యానంగా ఆస్తమా వంటి వ్యాధులు రావట.

రావిచెట్టును పూజించడం....హిందువుల్లో అధికశాతం మంది రావిచెట్టుకు పూజలు చేస్తారు. ఈ చెట్లయితే ఎక్కువగా దేవాలయాల్లోనే ఉంటాయి. అయితే సాధారణంగా చెట్లన్నీ పగటిపూట ఆక్సిజన్‌ను విడుదల చేస్తే ఈ చెట్టు మాత్రం రాత్రిపూట ఆక్సిజన్‌ను విడుదల చేస్తుందట. దీంతోనే రావి చెట్టును పూజిస్తారు.

**కాలివేళ్ళకు మెట్టెలు ధరించడం....**హిందూ సాంప్రదాయంలో పెళ్ళిఅయిన మహిళలు కాలికి మెట్టెలను ధరిస్తారు. ఇలా ధరించడం వల్ల ఆక్యుప్రెషర్ వైద్యం జరిగి, వారి గుండె నుంచి గర్భాశయానికి రక్తప్రసరణ బాగా జరగుతుందట. దీంతో వారి ఋతుక్రమం సరిగ్గా ఉంటుందట. అయితే వెండి మెట్టెలు ధరిస్తే ప్రకృతిలో ఉన్న పాజిటివ్ ఎనర్జి వారి శరీరంలోకి ప్రవేసిస్తుందట.

ఆలయాల్లో గంటలు ఉండటం...ఆలయాల్లో ఉండే గంటను ఏడు సార్లు కొడితే మన శరీరంలో ఉన్న ఏడు చక్రాలు ఉత్తేజం అవుతాయట. అంతేకాదు మెదడు కుడి,ఎడమ భాగాలు రెండూ కొంత సేపు ఏకమవుతాయట. దీంతో మన మనస్సుకు ప్రశాంతత కలుగుతుందట. ఏకాగ్రత పెరుగుతుందట. గంటలు మ్రోగించడం వల్ల ఆ ప్రాంతంలోని గాలిలో ఉండే క్రిములు నాశనమవుతాయట.

నిద్రించే టప్పుడు తలను ఉత్తర దిశకు పెట్టకపోవడం... భూమికి అయిస్కాంత క్షేత్రం ఉన్నట్టుగానే మన శరీరానికి కూడా అయిస్కాంత క్షేత్రం ఉంటుందట. ఒకవేళ మనం ఉత్తర దిశగా తలను పెట్టి పడుకుంటే మన శరీరంలో ఉన్న ఐరన్ మెదడుకు ప్రవహించి బి.పీ,గుండె సంబంధిత సమస్యలు వస్తాయట. తలనొప్పి, అల్జీమర్స్,పార్కిన్‌సన్స్ డిసీజ్ వంటి వ్యాధులు వస్తాయట. కాబట్టి తలను ఉత్తరం దిశకు పెట్టి నిద్రించ కూడదట.

**నుదుటన కుంకుమ బొట్టు ధరించడం...**నుదుటన కుంకుమ బొట్టును ధరిస్తే అక్కడి నరాలు ఉత్తేజితమై పిటుటరీ గ్రంధిని యాక్టివేట్ చేస్తాయట. దీంతో బి.పీ,ఒత్తిడి,ఆందోళన వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయట.

**ఎదుటివారికి రెండు చేతులతో నమస్కరించడం...**ఎదురుగా ఉన్న వారికి రెండు చేతులతో నమస్కరిస్తే మనం వారిని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటామట. ఎలాగంటే రెండు చేతులను జోడించినపుడు చేతి వ్రేళ్ళన్నీ కలిసిపోయి ఆక్యుప్రెషర్ వైద్యం జరిగి మన జ్ఞాపక శక్తిని పెంచుతాయట. దీంతోపాటు మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుందట.

**గోరింటాకు పెట్టుకోవడం...** చేతులకు,కాళ్ళకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల అక్కర చివర్లో ఉండే నరాలు రిలాక్స్ అవుతాయట.దీంతో శరీరానికి హాయి లభించి చల్లదనం ఇస్తుందట. అంతేకాదు గోరింటాకు పెట్టుకోవడం వల్ల తలనొప్పి,జ్వరం,ఒత్తిడి వంటి సమస్యలు కూడా తగ్గుతాయట.

**నేలపై కూర్చొని భోజనం చేయుటం,,,** నేలపై కూర్చుని భోజనం చేయడం వల్ల పద్మాసనం భంగిమ వస్తుంది. దీంతో జీర్ణక్రియ సక్రమంగా జరిగి జీర్ణాశయ సంబంధ సమస్యలు దూరమవుతాయట.

**కారమైన ఆహారం ముందు,స్వీట్లు తర్వాత తినడం...**భోజనం చేసినపుడు ముందుగా కారంగా ఉండే ఆహారం తినడం వల్ల జీర్ణాశయంలో జీర్ణక్రియకు అవసరమైన ఆమ్లాలు బాగా ఉత్పత్తి అవుతాయట. దీంతో జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుందట.అయితే భోజం మొదట్లోనే స్వీట్లు తింటే ఇది మన తిన్న ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయనీయదట.

**నదుల్లో నాణేలు వేయుడం....** ఒకప్పుడు మన దగ్గర రాగితో చేసిన నాణేలు చలామణిలో ఉండేవి. ఆ కారణంగా ఆ నాణేలను నదుల్లో వేస్తే ఆ రాగి అంతా ఆ నీటిని శుద్ధి చేసేదట. దీంతో ఆ నీటిని త్రాగే వారికి ఎన్నో అనారోగ్యాలు దూరమయ్యేవట.

**ఉపవాసం ఉండటం...** హిందువుల్లో అధిక శాతం మంది వారంలో ఏదో ఒక రోజు దేవుడికి ఉపవాసం ఉంటారు గదా! ఆయుర్వేద ప్రకారం అలా ఉపవాసం ఉండటం మంచిదేనట. ఎందుకంటే ఉపవాస సమయంలో మన జీర్ణ వ్యవస్ధకు పూర్తిగా విశ్రాంతి లభించి,శరీరంలో ఉన్న పలు విషపదార్ధాలు బయటకు వెళ్ళగొట్టబడతాయట.దీంతోపాటు దేహం తనకు తాను మరమ్మత్తులు చేసుకుంటుందట.ఉపవాసం ఉండటం వల్ల డయాబిటీస్,గుండె జబ్బులు, క్యాన్సర్,బ్యాక్టరియా,ఇన్‌ఫెక్షన్‌లు రావట.

**మనుషుల్ని ఐక్యం చేసే శక్తులు రెండే రెండు. భయం,ప్రయోజనం.**

# శివుడు భయంతో తలదాచుకున్న పర్వతం ఎక్కడుందో తెలుసా? అక్కడ ప్రతిదీ అద్భుతమే!




భస్మాసురుడు శివుడిని తనలో కలుపుకోవాలన్న అత్యాశతో ఆయన కోసం వేట మొదలు పెడతాడు. లోక కళ్యాణార్థం శివుడు రాక్షసరాజైన భస్మాసురుడి నుంచి తప్పించుకొని ఒక గుహలో దాక్కుంటాడు. మరి ఇంతకీ ఆ గుహలు ఎక్కడున్నాయి? ఈ భూమిపైన శివుడు రహస్యంగా దాక్కున్న ప్రాంతం ఎక్కడో తెలుసుకోవలని ఉందా? అయితే సహ్యాద్రి పర్వతాలకు వెళ్ళాల్సిందే! కర్ణాటకలోని పరమటి కనుమలలో విస్తరించి ఉన్న సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య చుట్టూ రాతి నిర్మాణాలు కలిగిన అత్యంత సుందర ప్రాంతం యానా. అక్కడికి చేరుకోవాలంటే మాత్రం చాలా కష్టంతో కూడిన పని. చుట్టూ అటవీ ప్రాంతం. ఎత్తైన కొండలు వాటిపై నుంచి ముగ్ధమనోహరంగా జాలువారే జలపాతాలు, వాటిని దాటుకుంటూ వెళ్తే తప్ప యానా చేరుకోలేము. అక్కడే ఉంది శివుడు దాక్కున్న కొండ భైరవేశ్వర శిఖరం. ఈ గృహలోనే శంకరుడు రాక్షరాజు భస్మాసురిడికి దొరకకుండా రహస్యంగా దాక్కున్నాడని పురాణ ఇతి హాసాలు తెలుపుతున్నాయి. చరిత్ర చెబుతున్నట్టుగానే అత్యంత రహస్యమైన ప్రాంతంగానే కనిపిస్తుంది. ఇక్కడ చిత్ర విచిత్రాలు చాలానే కనిపిస్తాయి. చుట్టూ చిమ్మచీకట్లు



ఉన్నా గుహలోని శిలింగంపై మాత్రం ఎప్పుడూ వెలుతురు పడుతూనే ఉంటుంది. దానికి కారణం ఆకాశం నుంచి నేరుగా ఆ ప్రాంతానికి మార్గం ఉన్నట్టుగా ఉండే తోచే కొండ ఆకారమే. ఇక శివుడిని జగత్తుకు కనిపించకుండా భస్మాసరుడికి అసలే కనిపించకుండా అడ్డుగా నిలిచిన కొండగా పేరు గాంచింది మోహినీ పర్వతం. యానా గృహలలో జగన్మోహిని అనే ఒక రాతి నిర్మాణం ఉంది. పురాణాల ప్రకారం శివుడిని కాపాడేందుకు మోహినీ అవతారమెత్తిన శ్రీమహావిష్ణువుగా భక్తులు పూజిస్తారు.



ఇంత దట్టమైన కొండల మధ్య ఓ జలధార పర్యాటకులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కొండల ప్రక్క నుంచి వెళుతున్న పర్వతారోహితులకు జలధార శబ్దాలు వినిపిస్తాయి. కానీ ఎక్కడా ఆ ఆనవాలు కన్పించవట.



అయితే యానా గృహలలో రాళ్లగుండా ప్రవహించే నీరు ఏకంగా ఒక నదిగా మారతాయని చెబుతున్నారు. చండీహొల్ అనే నదిగా ఏర్పడి అది అగనాశిని అనే మరో నదిలో ఉప్పినా పట్టణం వద్ద ఈ నీళ్ళు కలుస్తాయట. గృహలలో ప్రవహించే ఈ నీరు శివుడి జటాఝూటం నుంచి ఉద్భవిస్తుందని అక్కడి ప్రజల నమ్మకం. భైరవేశ్వర శిఖరం మహా అద్భుతంగా కనిపిస్తుంది. స్వయంభూగా వెలసిన శివలింగం ఇక్కడ ప్రత్యేకత. అంతేకాకుండా దుర్గామాత అవతారమైన చంద్రిక కాంశ్యవిగ్రహం కూడా ఈ భైరవేశ్వర కోనలో ఉన్నాయి. యానా ప్రాంతంతలో విబూది జలపాతాలు ప్రసిద్ధిగాంచినవి. 30అడుగుల ఎత్తునుంచి క్రింద పడే ఈ జలపాతం పర్యాటకులకు పర్వతారోహులకు ఆనందాన్ని కలిగిస్తుంది.



## కడపలో ఘనంగా జరిగిన శ్రీత్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

స్థానిక యన్.జి.ఓ కాలనిలో ఉన్న సంగీత సాగర సేవా సమాఖ్య ఆధ్వర్యంలో జనవరి 13వతేదీన సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కె.వి.సరోజాదేవి, గౌ॥అధ్యక్షులు డా॥కె.గోపీనాథ్ జ్యోతి ప్రజ్వలన జరిగింది. ఈసందర్భంగా వాగ్గేయకారుడు శ్రీత్యాగ రాజస్వామి గురించి సంభాషించారు. ప్రముఖ గాయకుడు జి.వెంకటేశ్వర్లు శ్రీమతి వసంతలక్ష్మి పలు గీతాలను ఆలపించారు.

తన ఆశలకు, తన శక్తి సామర్థ్యాలకు మధ్య ఉన్న అగాధాన్ని అర్థం చేసుకున్న వ్యక్తి సుఖపడతారు.

# 2018-19 కేంద్ర బడ్జెట్‌లో వృద్ధులు గమనిచవలసిన ముఖ్య విషయాలు

సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం కాస్త ఊరటను ఇచ్చే చర్యలు తీసుకుంది. ఆరోగ్య భీమా ప్రీమియంపై పన్ను మినహాయింపు **రూ.30,000 నుంచి రూ.50,000కు పెంచింది.** కాబట్టి ఆరోగ్య భీమా మరింత మంది వృద్ధులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

అలాగే బ్యాంకులు,పోస్టాఫీసుల్లో డిపాజిట్ల ద్వారా వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపును **రూ.10,000నుంచి రూ.50,000వరకు పెంచారు. వడ్డీ ఆదాయంపై ఆధారపడి జీవించే వృద్ధులకు ఇది శుభవార్త.**

**క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన రోగులకు సంబంధించి పన్ను మినహాయింపు లక్ష రూపాయల వరకు పెంచారు. పింఛను పథకం ప్రధాన మంత్రి వయ వందన యోజనను 2020 వరకు పొడిగించారు.ఇందులో పెట్టుబడి పరిమితం రూ.7.5లక్షల నుంచి రూ.15లక్షల వరకు పెంచారు.**

**ఆదాయ పన్నుల శ్లాబులు,రేట్ల వివరాలు**

| | |
|---|---|
| రూ.2,50,000 వరకు | పన్ను ఉండదు. |
| రూ.2,50,000 నుండి రూ.5,00,000 వరకు | 5శాతం |
| రూ.5,00,000 నుండి రూ.10,00,000 వరకు | 20శాతం |
| రూ.10,00,000 ,అంతకన్నా ఎక్కువ | 30శాతం |

**60-80 మధ్య వయసు వారికి -**

| | |
|---|---|
| రూ.3,00,000 | పన్ను లేదు. |
| 3,00,000 నుండి రూ.5,00,000వరకు | 5శాతం |
| 5,00,000 నుండి రూ.10,00,000 వరకు | 20శాతం |
| 10,00,000,అంతకన్నా ఎక్కువ | 30శాతం. |

**80సంIIల పైబడిన వారికి**

5,00,000 వరకు పన్నులేదు.రూ.5,00,000నుంచి రూ.10,00,000వరకు 20శాతం పన్ను,10,00,000, అంతకన్నా ఎక్కువ 30శాతం పన్ను

## బ్రాహ్మణ సోదర,సోదరీమణులకు వినయపూర్వక విజ్ఞాపన!

**వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య,(రి.నె.97/2014),తెనాలి,గుంటూరు జిల్లా**





తెనాలిలో స్వంత గృహము లేని బ్రాహ్మణ కుటుంబంలోని సభ్యుడు మరణిస్తే ,వారి కర్మకాండలు జరుపుటకు మరియు స్త్రీల యొక్క వసతి కొరకు మనకు సత్రము లేకపోవుటచే దశాబ్దాలుగా బ్రాహ్మణ కుటుంబాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతుంది .శ్రద్ధతో, నియమ నిష్ఠలతో ఆచరించవలసిన అంత్యేష్టి (అంతిమ సంస్కారము) కొరకు ఇతరుల సత్రములలో చేసుకొనవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి,

ఇది నివారించుటకు ఇక్కడి బ్రాహ్మణులు పెద్దల సలహామేరకు " **వేదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య**" పేరుతో సంఘాన్ని రిజిష్టర్ చేసి, తెనాలి,చిన్నరావూరు,డొంకరోడ్డులో 400చదరపు గజముల స్థలము కొనుగోలు చేసి "విప్రధర్మస్థలి" పేరుతో నిర్మాణములు చేపట్టబడింది,

ఈ నిర్మాణమునకు తగు ఆర్థిక సహకారం వస్తు,ధన రూపేణా **యావత్ బ్రాహ్మణీకాన్ని ముకిళిత హస్తాలతో శిరస్సువంచి అభ్యర్థిస్తున్నాము.** ఈ అభ్యర్థనను మన్నించి సహకరించేవారు ఈ క్రింద పేర్కొన్నవారిలో ఎవరినైనా సంప్రదించగలరు.

| | |
|---|---|
| శ్రీఅమ్ముణ్ణి సుబ్రహ్మణ్యం,అధ్యక్షులు | సెల్:**8977764826.** |
| శ్రీభాగవతుల కామేశ్వరరావు,ఉపాధ్యక్షులు | సెల్:**9959948876.** |
| శ్రీతాడేపల్లి సూర్యనారాయణ మూర్తి, కార్యదర్శి | సెల్:**9014205200.** |
| శ్రీతురిమెళ్ళ దక్షిణామూర్తి,కోశాధికారి | సెల్:**9959088173.** |

**ఎల్లప్పుడూ శక్తివంచన లేకుండా పనిచేస్తే క్షమాపణ చెప్పకోవలసిన పని ఉండదు.**



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి
సీతాపతిరావు,గుంటూరు

*గతసంచిక తరువాయి. ..*

## జమదగ్ని

ఋచీకుడు అనే ఋషి గాధి కూతురు సత్యవతిని వివాహ: చేసుకున్నాడు. సత్యవతిని ఆమె మామ భృగు మహర్షి ఒక వరం ఇస్తా కోరుకోమన్నాడు. ఆమె తనకు,తన తల్లికి చెరొక కొడుకు కావాలన్నది. ఆయన ఆమెతో నీవు,నీ అమ్మ సుభ్రంగా స్నానం చేసి,నీవు మేడిమానును,మీ అమ్మ రావిమానును కౌగిలించుకుంటే మీకు బ్రాహ్మణుడు, మీ అమ్మకు క్షత్రియుడు జన్మిస్తాడని వరం ఇచ్చాడు. కానీ వారు మానులను మార్చి కౌగిలించుకున్నారు. భృగుమహర్షి కోడలుతో నీవవు క్షత్రియుని నడవడిగల దారుణమైన కొడుకు,మీ అమ్మకు క్షత్రియుడు జన్మించినా తప: ప్రభావంతో బ్రాహ్మణుడవుతా డన్నాడు. ఆమె క్షత్రియ భావము ఉన్న కొడుకును భరించలేను, వాడిని నా మనుమడుగా జన్మింప చేయమన్నది. ఆయన సరే అన్నాడు. సత్యవతికి నాలుగు వేదాలతో పాటు ధనుర్వేదం తెలిసిన జమదగ్ని కొడుకుగా పుట్టాడు. జమదగ్ని రేణుకను వివాహ మాడాడు. వారికి ఐదుగురు కొడుకులు. వారిలో చివరి వాడు పరుశు రాముడు. ఆయనకే క్షత్రియ లక్షణాలు వచ్చాయి. ఒకనాడు రేణుక అడవిలో చిత్రరథుడనే రాజుతో కలిసింది. కోపించిన జమదగ్ని కొడుకులను పిలిచి వాళ్లమ్మ ను తలను నరక మన్నాడు. నలుగురూ ఒప్పుకోకపోతే శపిం చాడు. పరుశు రాముడు తల్లి తల నరికాడు. సంతసించిన జమదగ్ని పరుశు రాముని వరం అడగమన్నాడు. ఆయన అన్నల శాపం తీర్చ మని, తల్లిని తిరిగి జీవింపచేయమని అడిగాడు. తనుకు దీర్ఘాయువు,యుద్ధ:లో ఓటమి లేకుండా వరం పొందాడు.

మరణించిన వారిని తిరిగి బ్రతికించే శక్తి నాటి బ్రాహ్మణులకున్నది. ఇది తపస్సు వల్ల,నిత్య సంధ్య వల్ల సాధ్యమైనది.

**చెప్పులూ-గొడుగు:-**

చెప్పులూ,గొడుగు మానవ జీవితంలో నిత్యావసర మైనది. కనుకనే వీటికి ప్రాధాన్యమేర్పడినవి. దానాల్లో ముఖ్యస్థానాలు పొందాయి. పితృకార్యాల్లోని దానాల్లో వీటికి గౌరవం ఏర్పడింది.

ఒకనాడు జమదగ్ని రేణుకను తీసుకొని అడవికి వెళ్ళి బాణాన్ని ధనస్సుకు ఎక్కుపెట్టి, విడిచి దానిని రేణుకను ఇచ్చి ఇవ్వమ న్నాడు. ఆమె అట్లానే చేస్తున్నది. బాగా మధ్యాహ్నామైంది. ఎండకు తలా,కాళ్ళు కాలిపోతున్నది. ఆమె బాణాలు తేలేక ఒక చెట్టు క్రింద నిలబడి సేద తీర్చుకొని కొంచెం ఆలశ్యంగా వచ్చింది. జమదగ్ని కోపించి ఎందుకు ఆలశ్యమైనదని అడిగాడు. ఆమె ఎండ కారణమన్నది. ఎండకు కారణ మైన సూర్యుని శపిస్తానని,ఆయన సంగతి తేలుస్తానని ధనుర్బాణాలు చేబూనాడు. వెంటనే సూర్యుని బ్రాహ్మణ రూపంలో ఆయన ముందు నిలిచాడు. ఎండ కాయడం నిలవకుండా ఆకాశంలో ప్రయాణం చేయడం తన ధర్మమని,దానిలో భాగంగానే నడి నెత్తిమీద వచ్చానని, తన కిరణప్రతాపం పెరిగిందంటూ గొడుగు చెప్పులూ జమదగ్నికి ఇచ్చ వీటివల్ల తన కిరణ బాధ ఉండదన్నాడు. అప్పటి నుండి గొడుగు,చెప్పులూ ఉపయోగంలోకి వచ్చాయి.

ఇటువంటి కథలు మనకు పురాణాల్లో కనిపిస్తాయి. వాటిని చదివి మన పూర్వీకుల గొప్పతనం గ్రహించాలి. బ్రాహ్మణుడు సంఘానికి ఆదర్శంగా ఉండాలి. తప్పు చేయకూడదు. బ్రాహ్మణుడు తప్పుచేస్తే మిగిలినవారు కూడా తప్పు చేస్తారు. బాధ్యత బ్రాహ్మణుల మీద ఉంటుంది. సత్యధర్మాలు పాటించడం,తన ధర్మాన్ని తను నేరవేరకచడం ముఖ్యంగా తల్లిదండ్రులను సంరక్షించాలి. వారిని వృద్ధాశ్ర మాల పాలు చేయకూడదు. చేతనైతే గో సంరక్షణ చేయాలి. లేకపోతే ఆవులను పెంచి పోషించేవారికి తోడ్పడాలి. తల్లితండ్రులకు పితృ కర్మలు,పెద్దలకు తర్పణాలు చేయాలి. ఇవన్నీ మన పూర్వ బ్రాహ్మణులైన ఋషులాచరించారు. అవి అలా ఆచరించక వారి సంతతి అని చెప్పుకోవడం తగిన పని కాదు. నియతంగా సంధ్యావందనం ఆచరించాలి. సంధ్యలేని బ్రాహ్మణుడు బ్రాహ్మణుడు కాదు. సాధ్యమైనంత వరకు పురాణ విజ్ఞానం తెలుసుకోవాలి. అవసరమైతే ఇతరులకు తెలియజేయగలిగి ఉండాలి. ఇవన్నీ బ్రాహ్మణుని స్వధర్మాలు.

మిగతా వచ్చే సంచికలో . ..

## బ్రాహ్మణ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన "జైసింహా" సినిమా



గుంటూరు: **తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పటి వరకు విడుదలైన సినిమాలలో బ్రాహ్మణుడ్ని కించ పరుస్తూ చిత్రాలను నిర్మించారని,కానీ బ్రాహ్మణుల ఔన్నత్యాన్ని జైసింహ చిత్రంలో బాగా చూపిచారని బ్రాహ్మణ చైతన్య వేదిక కన్వీనర్ శిరిపురపు శ్రీధర్ అన్నారు.** గతంలో బ్రాహ్మణ కులం రోడ్డు మీదకు ఉద్యమం చేసిందని గుర్తు చేశారు. సినిమాలలో హాస్యం పేరుతో బ్రాహ్మణుల పాత్రను సృష్టించి బ్రాహ్మణ కులాన్ని, వారి మనోభావా లను దెబ్బతీసి ఇప్పటి వరకు చిత్రాలను నిర్మించారన్నారు . వారు నిర్మించిన చిత్రాల కారణంగా ప్రస్తుత సమాజం లో బ్రాహ్మణులను చిన్న చూపు చూస్తూ చులకన చేసే వారిని తెలుగు సినీ చరిత్రలో బ్రాహ్మణ ఔన్నత్యాన్ని, బ్రాహ్మణ సంప్రదాయాలను భారతదేశ సంస్కృతి పట్ల తొలిసారిగా జయసింహ చిత్రంలో ప్రస్ఫుటించే లాగా చాలా సార్లు చేశారు.

### అర్చక,పౌరోహిత సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాగరాజశర్మ



రాష్ట్ర అర్చక,పురోహిత సంఘ ఉపాధ్యక్షులుగా నాయుడు పేటకు చెందిన చదలవాడ నాగరాజ శర్మను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు జ్వాలా పురం శ్రీకాంత్‌శర్మ నియామక పత్రం అందజేశారు. అనంతపురంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఈ ఎంపిక చేశారని నాగరాజశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు నార్నేపాటి రవి,చదలవాడ మోహనకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లాలో మరొక కొత్త జిల్లా సమాఖ్య

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అను బంధ సంస్థగా నెల్లూరుజిల్లాలో బ్రాహ్మణ సంఘాలు – సమాఖ్యలు చాలానే ఉన్నాయి. ఇటీవవల ఒక క్రొత్త సంస్థ ఆవిర్భవించింది. నెల్లూరుజిల్లా బ్రాహ్మణ సమాఖ్య అని నామకరణం చేసి కొత్త కార్యవర్గాన్ని ఎంపికచేశారు.

**నూతన అధ్యక్షులుగా అద్దంకి శ్రీనివాసరావు,కార్యదర్శి రాళ్లపల్లి రామమోహనరావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పసుపులేటి భవానీ శంకరశర్మ,జంగా శ్రీనివాస కుమార్ శర్మ,యూత్ అధ్యక్షులుగా సోమరాజు పల్లి నాగఫణి శర్మ,యూత్ కార్యదర్శి జూటూరు శరవణ మహేష్ శర్మ,అవధానం సురేంద్రశర్మ మరియు కార్యవర్గ సభ్యు లను ఏకగ్రీవంగా ఎన్నికచేశారు.**

## చట్టసభల్లో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం కల్పించాలి!

రాష్ట్రంలో 7శాంత ఉన్న బ్రాహ్మణులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇనుగంటి రాకేష్‌శర్మ డిమాండ్ చేశారు. పూసపాటిరేగ మండలంలోని పేరాపురంలోని గీతామందిరంలో మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపకైన రాకేష్‌శర్మను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు అగ్రవర్ణాలని చెప్పుకోవడమే తప్ప అత్యధికమంది బ్రతకడానికి ఇబ్బంది పడే పరిస్థితిలో ఉన్నారన్నారు. బ్రాహ్మణుల పక్షాన చట్టసభలో మాట్లాడేవారు ఎవరూ లేరన్నారు. అందుకే ఈసారి చట్టసభలకు తమను కూడా ప్రాతినిధ్యం వహించేలా రాష్ట్రంలోని రాజకీయపార్టీలు ఆలోచన చేయాలని అన్నారు. ఈ ఏడాది జరిగిన రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సర్వసభ్య సమా వేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నా మన్నారు. చట్టసభలో మన బాధలు చెప్పుకొనేవారు ఉండాలని బ్రాహ్మణ స్త్రీలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేలా నిర్ణయాలు చేశారన్నారు. రిజర్వేషన్ లేకుండా బ్రాహ్మణులకు అన్ని విధాలా గుర్తింపు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా పౌరోహితుకు, అర్చకులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలన్నారు. కార్పొరేషన్ ఋణాలకు యం.యల్.ఏ లేఖలు కావాలని కోరడం సబబుకాద న్నారు. **రానున్నకాలంలో రాష్ట్రంలోని 13జిల్లాల్లోని బ్రాహ్మణ ప్రతినిధులతో అమరా వతిలో సమావేశం జరిపి, తమ నిరసనలను చంద్రబాబు దృష్టికి తీసుకువస్తా మన్నారు.** సమావేశంలో మండలబ్రాహ్మణ ఉపా ధ్యక్షులు తాడికొండ గణేష్‌కుమార్,కూరిగంటి నరసింహ మూర్తి, కొలచెన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### సమాఖ్య ఉపాధ్యక్షుడుగా రాకేష్‌శర్మ

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అర్చక,పురోహిత విభాగం ఉపాధ్యక్షులుగా మండలం లోని గుంపాం గ్రామానికి చెందిన ఇనుగంటి రాకేష్ శర్మ ను నియమితులవ్వడంపై మండలంలోని పురోహితులంతా జనవరి 8వతేదీన రాకేష్‌శర్మకు దుశ్శాలువ కప్పి సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ శారదా పీఠాధిపతి శ్రీస్వరూపానందేంద్ర స్వామి జీ వారి ఆశీర్వాదంతో రాష్ట్రసంఘ సమాఖ్య జ్వాలాపురం శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఉపాధ్యక్షునిగా నియామకం జరిగినట్లు శర్మ తెలిపారు.

# ఉపనిషత్కథలు: నిజమైన ఉపాసన



వసంతం రాగానే చెట్లన్నీ చిగురించి పచ్చదనంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. వింధ్యాచల పర్వతం మీద ఉన్న చెట్లన్నీ కొత్త చిగుళ్ళు తొడిగి తమ పచ్చదనంతో వింధ్యాచలానికి కొత్త అందాలను తెచ్చి పెట్టాయి. నెమ్మదిగా ప్రవహిస్తున్న సెలయేటి అలల ధ్వనికి తోడు,సెలయేటి మీద నుండి వచ్చే చల్లటిగాలి చేసే ధ్వని కూడా తోడై మనసుకి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. అపుడు సమయం 10గంటలు దాటింది. సూర్యుడు తన ప్రతాపం చూపించాలని బయలు దేరాడు.

సెలయేటి ఒడ్డున ఉన్న పర్ణశాలలో కపిగోత్రంలో పుట్టిన శునకుడి కుమారుడు శౌనకుడు,కక్షసేనుడి కుమారుడు అభిప్రతారి అనే ఋషులు తమ నిత్యకర్మల్ని ముగించుకొని,ప్రధానంగా చేసుకొనే తమ వాయుదేవోపాసన కూడా పూర్తి చేసుకున్నారు.భోజనశాలలో విస్తర్లు పెట్టి వడ్డన మొదలుపెట్టారు. ఋషులిద్దరూ భోజనానికి కూర్చోవాలని అనుకుంటున్నారు. అదే సమయంలో ఆశ్రమం గుమ్మం దగ్గరనుంచి"నారాయణ హరి" అని వినపడింది. గుమ్మం దగ్గరికి వెళ్ళి చూసారు. ఒక బ్రహ్మచారి భిక్ష కోసం నిలబడి ఉన్నాడు.

ఆకాలంలో సాధువులు భిక్షకోసం వెళ్ళి గుమ్మం ముందు నిలబడి "నారాయణ హరి" అనేవాళ్లు. అది వినగానే ఎవరోసాధువు భిక్షకు వచ్చాడు అని అర్ధమయ్యేది. ఇపుడు వచ్చిన బ్రహ్మచారి కూడా అలాగే అడిగాడు. బ్రహ్మచారి భిక్ష కోసం వచ్చిన సమయంలో ఋషులు భోజనం చేయడానికి కూర్చోబోతున్నారు. అయినా కూడా ఈ సమయంలో ఇక్కడ భోజనం దొరకదు వెళ్ళు! అన్నారు.

ఈరోజుల్లో అటువంటి సమాధానం రాకపోతే వింత గానీ,ఆరోజుల్లో మాత్రం అలాకాదు. భిక్ష కోసం వచ్చేసాధువులు ,బ్రహ్మ చారులు,మహాత్ములు వైరాగ్యజ్ఞానంతో భిక్ష అడగడానికి అవసరమైన యోగ్యత కలిగి ఉండేవాళ్ళు. పొట్టనింపుకోవడానికి కాకుండా ప్రాణాన్ని నిలుపుకోవడానికి ఆధ్యాత్మపరంగా జీవితాన్ని గడపడానికి అవసరమైన సాధనంగా ఉపయోగపడే శరీరాన్ని నిలబెట్టుకోవడానికి మాత్రమే భిక్ష అడిగేవాళ్ళు.

భారతీయులు ఇంటికి వచ్చిన అతిథుల్ని,అభ్యాగతుల్ని భోజనం పెట్టకుండా ఎప్పుడూ పంపించరు. ఇంటికి వచ్చిన అతిథిని భగవంతునిగా సేవించేవాళ్ళు. అటువంటప్పుడు పవిత్రమైన జీవితం గడిపే సాధువులకి భిక్ష వేయడం గురించి వేరే చెప్పక్కర్లేదు. అటువంటి వాళ్ళకి భిక్ష వేస్తే తమ జన్మ సార్ధకమవుతుందని అనుకునే వాళ్ళు. గృహస్థులే అతిథుల్ని ఆదరిస్తున్నప్పుడు ధర్మానికి నిలయమైన ఆశ్రమాల్లో అతిథిపూజ ఇంకెంత గొప్పగా ఉంటుందో తెలిసిన విషయమే. కానీ ఇప్పుడు ఈ ఋషులు ఈ విధంగా ప్రవర్తించడం ఆశ్చర్యంగానే ఉంటుంది మరి. ఇటువంటి స్వభావం ఉన్నవాళ్లు అన్ని సమయాల్లోను, అన్ని యుగాల్లోనూ ఉంటూనే ఉంటారు. కొంచెం ఎక్కువ తక్కువలు ఉండడమే కానీ, ఆనాడు ఇటువంటి వాళ్ళు లేకపోలేదు.

భోజన సమయంలో వచ్చిన అతిథులకు, అభ్యాగతులకు అటువంటి నిరాధారణ కలగడం ఏనాడూ చూడని ఆ బ్రహ్మచారికి ఋషుల ప్రవర్తన చాలా ఆశ్చర్యంగా అనిపించింది. ఋషి ఏమన్నాడు? ఈసమయంలో ఇక్కడ భోజనం దొరకదు అన్నాడు. కొంతమంది భోజనానికి ముందు "వైశ్వదేవం" అంటే నారాయణుడ్ని అగ్ని రూపంలో ఆరాధించ లేకపోతే చాలా పెద్ద ఆధర్మం జరిగినట్టుగా భావిస్తారు. కానీ వైశ్వదేవం తరువాత "కాకబలి" సమయంలో తాము ఉపాశిస్తున్న నారాయణుడే స్వయంగా గుమ్మం దగ్గరకు వచ్చి నిలబడిన అతన్ని మాత్రం గుర్తించ లేరు.అతడికి అన్నం పెట్టకుండా ఇప్పుడు కాదు వెళ్ళు వెళ్ళు!! అంటారు.

కాకబలి చేయడం చాలా పుణ్యప్రదమైన పని అనుకుంటారే కానీ,నారాయణుడే నరుడి రూపంలో వచ్చినా అన్నం పెట్టకుండా పాపం చేసుకుంటున్నామని తెలుసుకోరు.ధర్మం చేయడం ఎందుకో తెలుసుకోకుండా కేవలం ఉపయోగం లేని కర్మకాండని మాత్రమే చేస్తే ఇంటిముందు నిలబడిన నారాయణుడ్ని కూడా తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.ఇప్పుడు ఋషులకు కూడా అదే పరిస్థితి ఏర్పడింది.

ఋషులు ఆదరించకుండా వెళ్ళిపొమ్మని చెప్పినా కూడా ఆ బ్రహ్మచారి అక్కడి నుండి కదలలేదు. దేవతోపాశన అసలు ఎలా ఉండాలో ఋషులకు చెప్పి వెళ్ళాలనుకున్నాడు. అందుకే ఋషుల్ని ప్రశ్నించాడు.

బ్రహ్మచారి: మీరు ఏ దేవతను ఉపాశిస్తున్నారు?

ఋషులు: మేము ప్రాణ దేవుడ్ని ఉపాశిస్తున్నాము.అంటే మేము వాయుదేవుడ్ని ఉపాశిస్తున్నాము! అన్నారు.

బ్రహ్మచారి: మీరు ఉపాశిస్తున్న వాయువు అంతటా వ్యాపించి ఉందని,దానినుంచే లోకం పుడుతుందని,దానిలోనే లీనమవుతుందని మీకు తెలుసా?

మిగతా ప్రక్క పేజీలో...

**అసత్యంతో సాధించిన దిగ్విజయం కంటే సత్యంతో సాధించిన పరాజయమే మేలు.**

24వ పేజీ తరువాయి. ..



ఋషులు: మాకు బాగా తెలుసు.
బ్రహ్మచారి: మీరు ఇక్కడ పెట్టిన భోజనం ఏ దేవతల కోసం పెట్టారు?
ఋషులు: మేము ఉపాశిస్తున్న వాయుదేవత కోసం పెట్టాం!
బ్రహ్మచారి: అంతటా వ్యాపించి ఉండడం అనే గుణం ఉన్న వాయుదేవత సమస్త ప్రపంచంలో వ్యాపించి ఉండటం వల్ల మీకు కనిపించడం లేదు. కానీ వస్తువు లన్నింటిలోనూ వ్యాపించి ఉన్న వాయుదేవత నాలోనూ వ్యాపించి ఉంది కదా?
ఋషులు: అవును. నీలో కూడా వాయుదేవత వ్యాపించి ఉంది.
బ్రహ్మచారి: ఆ వాయుదేవత నాలో కూడా వ్యాపించి ఉన్నప్పుడు మీరు నాకు భోజనం పెట్టడానికి అంగీకరించలేదు. అంటే వాయు దేవతని అవమానపరిచినట్టే కదా? ఇదేనా దేవతని ఉపాశించడ మంటే?

ఆధి దైవంలో అగ్ని,సూర్యుడు,చంద్రుడు,నీరు అనే నాలుగు స్వరూపాలు.ఆధ్యాత్మంలో జిహ్వ,కన్ను,చెవి,మనస్సు అనే నాలుగు స్వరూపాలు.అత్యంత ప్రకాశవంతుడు అందరికీ ఆత్మ అయినవాడు, సృష్టికర్త అయిన ప్రజాపతి అధి దైవంలో వాయు రూపంగానూ ,ఆధ్యాత్మంలో ప్రాణ రూపంగాను చేర్చుకొని సంవర్గ అని పిలవబడుతున్నాడు.

ఈ ప్రపంచం ఏదేవత కోసం అన్నంగా ఉందో ఆ దేవతకే మీరు అన్నం పెట్టడానికి అంగీకరించడం లేదు. ఇది మీ అజ్ఞానం కదా? అని ప్రశ్నించాడు బ్రహ్మచారి.

బ్రహ్మచారి మాటలతో కొంతవరకు ఉపాసన చేసి ఉన్న ఋషులు తమకు కలిగిన కొంచెం జ్ఞానంతో తమ వల్ల జరిగిన తప్పుని తెలుసుకోగలిగాఆరు. బ్రహ్మచారి పూర్తి జ్ఞానంతో చెప్పిన మాటలవల్ల వాళ్ళలో ఉన్న జ్ఞానం మరింత పెరిగింది. ఇపుడు వాళ్లు ఉపాసిస్తున్న దేవత విశ్వమంతా వ్యాపించి కనిపిస్తుంది. వాళ్ళ దృష్టి ఇప్పుడు జడ దృష్టి కాదు. చైతన్యవంతులై ఉపావన అంటే ఏమిటో తెలుసుకున్నారు.

బ్రహ్మచారిని మనస్పూర్తిగా ఆదరించారు. తాము ఉపా సిస్తున్న దేవతని ఆ బ్రహ్మచారిలో చూచారు. అతడికి భోజం పెట్టి సాక్షాత్తు వాయుదేవతకే పెట్టినట్టే అనుకున్నారు. గుమ్మం ముందుకు వచ్చి నిలబడిన బ్రహ్మచారి సాక్షాత్తు నారాయణుడే అని, అతన్ని తృప్తి పరచడం తమ ఉపాస్యదేవతని తృప్తి పరచడమే నని,అదే నిజమైన ఉపాసనని,వైశ్వదేవం అని తెలుసుకొని లోకానికి కూడా తెలియజేశారు.

ఉపనిషత్తులు చెప్పిన ఈ ఉపాశనని చులకన చేయకుండా జడంగా ఉంచకుండా చైతన్యపరిచి అందరికీ అర్థమయ్యేలా అన్నీ ప్రదేశాల్లోనూ వ్యాప్తి చేయండి. ప్రతి ప్రాణిలోనూ మీ ఉపాశ్య దైవాన్ని చూడండి. మీ కంటి ముందుకు,మీ ఇంటి ముందుకు వచ్చే ప్రతి ప్రాణిలోనూ ఉన్న దేవతని సేవించి, ఆదరించి మీరు ఉపాసిస్తున్న దేవతని భక్తితో గౌరవించండి. ఇదే నిజమైన ఉపాశన.

**యజ్ఞోపవీతం పత్రిక మీ ఇంట ఉంటే**
**సకల సౌభాగ్యాలే**



ఆంధ్రప్రదేశ్‌లోని నరసరావు పేట సమీపంలోని కోటప్ప కొండపై మూడు మతాల చిహ్నాలను ఏర్పాటు చేయాలని కొందరు ప్రయత్నించారు. శివుని బొమ్మనిర్మాణం జరుగు తుండగా కొందరు ఈ విషయాన్ని తెలుసుకొని ఆందోళన చేయడంతో ప్రస్తుతం మిగతా చిహ్నాలను నిర్మించడం లేదని అధికారులు పేర్కొన్నారు.

## ఇదే గ్రహణం పట్టువిడుల కొలమానిక



గ్రహణ సమయంలో ఎటువంటి ఆధారం లేకుండా నిలబడిన రోకలి.. ఇది టీవీలు లేనప్పుడు ప్రజలు గ్రహణం పట్టు విడుపులకు నిదర్శనంగా నీటి పళ్ళంలో తూర్పు దిశగా నిలబెడితే అది గ్రహణం పట్టే సమయంలో అది నిలబడుతుంది.అప్పుడే నిలబడుతుంది.అప్పుడు గ్రహణం పట్టడం,రోకలి క్రింద పడితే గ్రహణం విడుపు క్రింద పసిగట్టే వారు. ఇప్పటికీ పల్లెటూర్లలో ఇదే సంప్రదాయం కొనసాగుతుంది.

# వినియోగదారుడా తెలుసుకో!

# మనం రోజూ వాడే 20వస్తువులకు ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది,దేనికెన్ని రోజులో తప్పక తెలుసుకోండి!



వస్తువులకు ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది.ఇది అందరికీ తెలిసిందే. ఎవరైనా ఆ తేదీలను చూసే వస్తువులను కొంటారు.అందుకు అణుగుణంగానే ఆ తేదీలోపే ఎవరైనా వస్తువులను వాడడేస్తారు. అయితే మీకు తెలుసా? నిజానికి వాడే కొన్ని వస్తువులపై మాత్రం ఎక్స్‌పైరీ డేట్ ఉండదు.దీంతో మనం వాటిని ఏళ్ళకు ఏళ్ళు వాడుతాం. వాటిని కూడా ఎక్స్‌పైరీ తేదీ ఉంటుంది. మనం నిత్య జీవితంలో వాడే ఎక్స్‌పైరీ తేదీ ఉన్నా ఆ వస్తువులు ఏమిటో ఇపుడు తెలుసుకుందాం!


**1.హైడ్రోజన్ పెరాక్సైడ్ :-** మన ఇళ్ళలో ఉండే హైడ్రోజన్  పెరాక్సైడ్ సాధారణంగా ఎక్స్‌పైరీ తేదీ ఉండగదు. కానీ నిజానికి గడువుతేది రెండు నెలలు మాత్రమే. ఒక్కసారి బాటిల్ మూత ఓపెన్ చేస్తే రెండునెలలోపు దానిని వాడాలి.ఆ తర్వాత అది మిగిలి ఉంటే పడాలి.ఇక ఓపెన్ చేయని బాటిల్స్ అయితే ఒక సంవత్సరం వరకు ఎక్స్‌పైరీ తేదీని కలిగి ఉంటాయి.

**2.మసాలాలు:-** వెజ్,నాన్‌వెజ్ వంటకాల్లో చాలా మంది నిత్యం మసాలాలు వాడుతుంటారు. అయితే వీటికి కూడా ఎక్స్‌పైరీ తేదీ ఉంటుంది. వీటిని రెండు సంవత్స రాలు వాడుకోవచ్చు. అందుకు మ్దుఉ గడువు దాటితే వాడకూ డదు.





**3.స్పోర్ట్స్ షూస్:-**వీటిని 250మైళ్ళ దూరం వరకు వాడవచ్చు. లేదా ఆరునెలల వరకు వస్తాయి. తరువాత వీటిని మార్చి వేయాలి.



**4.టీ.బ్యాగ్స్:** వీటికి ఉండే ఎక్సపైరీ తేది ఆరు నెలలు మాత్రమే. కనుక ఆ సమయంలోపు వీటిని వాడుకోవలసి ఉండి. గడువు దాటాక వాడకూడదు.



**5.సన్‌గ్లాసస్:-** సన్ గ్లాసస్ కూడా ఎక్స్‌పైరీ ఉంటుందా? అనే ఆశ్చర్యపోతున్నారా? మీరు ఆశ్చర్యపోయినా ఇది నిజం. రెండు సంవత్సరాల కాలమే వాడాలి. తర్వాత పడేయాలి.




**6.టూత్‌బ్రెష్,పేస్ట్:-** టూత్ బ్రెష్‌కు ఎక్స్‌పైరీ తేది మూడు నెలలు మాత్రమే. ఆ సమయం దాటితే కొత్త టూత్ బ్రెష్‌ను వాడాలి. ఇక పేస్ట్‌కు ఎక్స్‌పైరీ తేది సంవత్సరం ఉంటుంది.



**7.టవల్స్:-** నిత్యం వాడే టవల్స్‌కు ఎక్స్‌పైరీ తేది మూడేళ్ళ వరకు ఉంటుంది. ఆ సమయం దాటాక వాటిని ఉపయోగించ కూడదు.



**8.దువ్వెనలు:-** కొత్తగా కొన్న దువ్వెలను ఏడాది పాటు వాడుకోవచ్చు. సమయం దాటాక కొత్త దువ్వెన వాడాల్సి ఉంటుంది.




**9.మేకప్ బ్రష్‌లు: -**మేకప్‌బ్రెష్‌ల ఎక్స్‌పైరీ తేది ఐదే ళ్ళు ఉంటుంది.అలాగే స్పాంజీలకు గడువు ఆరు నెలలు ఉంటుంది.వీటిని రెండేళ్లకొకసారి మారుస్తూ ఉండాలి.




**10.బ్రాలు:-** వీటిన రెండేళ్ల కొకసారి మూరుస్తా ఉండాలి.



**11.స్లిప్పర్స్(చెప్పులు):-** వీటికి ఎక్స్‌పైరీ తేది ఆరు నెలలు మాత్రమే.



**12.చెక్క కటింగ్ బోర్డు: -** వీటిని మూడేళ్ళు మాత్రమే వాడాలి. గడువు దాటాక కొత్తది ఉపయోగించాలి.



**13.గిన్నెలను కడిగే స్పాంజిలు:-** వీటిని రెండు వారాలు మాత్రమే వాడాలి. కనుక రెండువారాల కొకసారి మార్చాలి.



**14.విటమిన్స్:-** వీటి ఎక్స్‌పైరీ తేదీ మూడేళ్ళ వరకు మాత్రమే.



**15.తలదిండ్లు:-** రెండు లేదా మూడు సంవత్సరాల కొకసారి మార్చాలి.



**16.బ్లాంకెట్స్:-** ఏడు సంవత్సరాలకొకసారి మార్చాలి.



**17.పరుపులు:-** వీటిని 8 నుంచి 10ఏళ్ళు మాత్రమే. కనుక ఆసమయం దాటాక కొత్త పరుపులు వాడాలి.



**18.చెక్క గంటెలు: -** వీటిని రెండేళ్ళు మాత్రమే వాడాలి.




**19.గ్యాస్‌మాస్క్‌లు: -** వీటికి ఎక్స్‌పైరీ తేది ఒక సంవత్సరం ఉంటుంది.



**20.స్మార్ట్ ఫోన్లు: -** ఏంటి చివరకు స్మార్ట్‌ఫోన్లకు కూడా ఎక్స్‌పైరీ తేది ఉంటుందా అని మీరు షాక్ అవ్వచ్చు. కానీ నేటి తరుణంలో ఉంటుం దనే చెప్పవచ్చు. ఎందుకంటే చాలా మంది ఏడాదికి ఒక ఫోన్ మారుస్తున్నారు కదా! కనుక వీటికి ఎక్స్‌పైరీ తేది 2 నుంచి 3ఏళ్ళ వరకు ఉంటుందని చెప్పవచ్చు.

**మీరనుకున్న విధంగా మీ జీవితం గడడపగలగడమే విజయాలన్నింటిలోకి గొప్ప విజయం.**

# వ్యక్తిత్వ వికాసం నవ్వుకు ఏది కారణం?



**ఒ**క రాజుకు జీవితంలో **"నువ్వు"** అన్నదే లేకుండా పోయింది. ఆయనకు నవ్వు కరవయ్యింది. **'తన నవ్వు తస్కరింపబడింది'** అని రాజుకు అనుకోసాగాడు.

ఇలా ఉండగా ఒక రోజు రాజు ఇక ఉండబట్టలేక తన మంత్రితో,**"నేను నవ్వి ఆనందించడానికి మార్గం ఏమిటి?"** అని అడిగాడు.

అందుకు ఏం జవాబు ఇవ్వాలో మంత్రికి పాలుపోలేదు. అయినా ఏదో జవాబు ఇవ్వకుండా ఉండకూడదు కదా! అందుకని వెంటనే,**"రాజా! ఇందుకు ఓ ఉపాయం ఉంది. నవ్వి ఆనందిస్తున్న ఒక వ్యక్తి ధరించిన చొక్కా తీసుకుని ధరించండి. దాంతో మీరూ నవ్వి ఆనందభరితులు అవుతారు"** అని తడుముకోకుండా సలహా ధోరణిలో జవాబిచ్చాడు.

**"నవ్వుతూ ఆనందంగా ఉన్న ఒక వ్యక్తిని కలుసుకొని,అతడి చొక్కాను అడిగి పుచ్చుకోవాలి"** అని రాజు మనసులో అనుకుని వెంటనే గుర్రం మీద బయలుదేరాడు. రాజు నగరంలోకి వెళ్ళి కొందరిని కలుసుకున్నాడు. వారిని,**"మీరు నవ్వుతూ ఆనందంగా ఉంటున్నారా?"**అని అడగడం ప్రారంభించాడు.కానీ, ఆయన కలుసుకున్న ప్రతి ఒక్కరూ,**"నాకు ఆ దిగులు,నాకు ఆ దిగులు,నాకు ఆ కొరత,నాకు ఈ కొరత!"** అనే జవాబిచ్చారు.రాజు కలుసుకున్న వ్యక్తుల్లో మచ్చుకు ఒక్కరు కూడా **"నేను నవ్వుతూ ఆనందంగా జీవిస్తున్నాను"** అని జవాబు ఇవ్వలేదు. ఈ జవాబులతో రాజు నైరాశ్యం చెందలేదు. పై పెచ్చు తన ప్రయత్నాన్ని తీవ్రతరం చేశాడు. **"నవ్వుతూ ఆనందంగా జీవిస్తున్న వ్యక్తిని ఆరు నూరైనా కనుగొని అతడి చొక్కా పొంది తీరతాను"** అనే దృఢ నిశ్చయంతో తన అన్వేషణను కొనసాగించాడు. రాజు వెళుతున్న దారిలో,కాస్త దూరంలో ఎవరో బిగ్గరగా నవ్వే శబ్దం వినవచ్చింది.రాజు ఆ వైపుగా వెళ్ళి చూడగా ఒక చెట్టు కింద ఒక వ్యక్తి కూర్చుని ఉన్నాడు. అతడే బిగ్గరగా నవ్విన వ్యక్తి అని రాజు గుర్తించాడు. కానీ ఆనందిస్తూ బిగ్గరగా నవ్విన ఆ వ్యక్తి దిగంబరంగా ఉన్నాడు. అప్పుడు రాజుకు, **"ధరించిన వస్త్రానికీ,ఆనందానికీ ఎటువంటి సంబంధమూ లేదు"**అన్న వాస్తవం గ్రహింపుకు వచ్చింది.

## వికాస మంత్రాలు



నా శీలాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉంటాను. ఎలాగంటే. . . నేను నా శీలాన్ని రోజుకు కనీసం ఒక్కసారైనా మారుస్తాను. ఏమైనా శీలం శుభ్రంగా ఉండాలి కదా!

## వంచన నేర్చి. . . మంచిని మరిచి. . .

- గాంధీజీ ప్రకారం మానవుని శీలానికి పొంచి ఉన్న ఏడు ప్రమాదాలు ఏవంటే... శ్రమించకుండా కూడబెట్టిన సంపద,పాపాభీతి నశించిన భోగానుభవం,సౌశీల్యం లోపించిన పుస్తక జ్ఞానం,విలువలు లేని వ్యాపారం మానవత్వాన్ని మరిచిన శాస్త్రవిజ్ఞానం,త్యాగం తెలలియని మత విశ్వాసం సిద్ధాంతాలను వదిలేసిన రాజకీయాలు అయినా సౌశీల్యాన్ని విస్మరిస్తే సంపదను కూడబెట్టగలరేమో కానీ, మోసంతో తమ మనస్సుని ఎవరైనా జయించగలరా? శాంతిని పొందగలరా?
- . దుశ్శీలం,సౌశీల్యానికి సమర్పించే గౌరవమే అ.ను..క..ర..ణం..!

**గట్టి ఇటుకలు భవనాన్ని నిలబెట్టినట్లే విద్యార్థులు సత్ప్రవర్తనతో దేశాన్ని నిలబెట్టుకోవాలి.**

# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి

-శ్రీమతి యం.పి.సాయినాథ్



*గత సంచిక తరువాయి. ..*

**ఆ** సభకు ఎందరో వచ్చారు. ఆ వచ్చినవారిలో కొందరికి ఆగ్రహం కట్టలు త్రెచ్చుకు వచ్చింది.ఎందుకంటే విజయకృష్ణ గోస్వామిని బ్రహ్మసమాజం తరుపున ఆహ్వానించారు. అక్కడ ఆయన నిర్గుణ నిరాకార బ్రహ్మమును గూర్చి ప్రార్ధించి తెలుపవలయును కానీ,ఋషి స్వరూపములైన నారదావాల్మీకి చైతన్యులను గూర్చి పలుకుటకు కాదు.అటువంటి పనులు చేసి బ్రహ్మ సమాజంలో విజయకృష్ణులు సాకర భక్తిని ప్రోత్సహిస్తున్నారని కోపం చెందారు బ్రహ్మసమాజం వారు. అయితే విజయకృష్ణకు ఆసత్పురుషులు తమంతట తామే ఆయన నోటినుండి రావడం జరిగింది. ఏది ఏమైనా సరే అని తన ఉద్యోగానికి బ్రహ్మసమాజంతో తనకు గల 26ఏళ్ళ అనుబంధాన్ని లెక్క చేయక రాజీనామాను సమర్పించారు.



మొదట విజయకృష్ణులు సాకారభక్తితో ఉండేవారు. తన ఇష్టదైవంతో సంభాషణ చేసేవారు. ఆటలాడేవారు. కానీ నిరాకార బ్రహ్మతత్వము ఆయనను లోబరుచుకొని సుమారు 26 ఏళ్ళ పైన తన ప్రభావాన్ని చూపించింది.చివరకు తన నిజ నివాసానికి అంటే సగుణ బ్రహ్మతత్వం లోనికి మరలా చేరాడు.

అయితే ఆయన వెంట అనేక మంది బ్రహ్మసమాజ మతస్థులు కూడా వచ్చి చేరారు. ఢాకాలో ఒక ఆశ్రమాన్ని స్థాపించాడు. అది పట్టణానికి దూరంగా ప్రశాంత వాతావరణంలో ఉన్నది.

**ఆయన ఆ ఆశ్రమంలో పాటించే నియమాలు ఆశ్చర్యకరంగా ఉండేవి. ఆ నియమములలో కొన్ని ఇలాగ ఉంటాయి-**

**1.**గోస్వామి ఉదయకాలాన్ని అంతా సద్గ్రంథ పఠనతో గానీ,శ్రవణంతో గానీ గడిపేవారు. ఇది ఇతర ఆశ్రమాలకు భిన్నంగా ఉండేది. కొందరు ఆయనను కారణమడిగారు. **"బిడ్డలారా! శ్రవణం,పఠనం మీద నా దృష్టి కేంద్రీకరించుటకే ఆ పని చేస్తాను. లేకుంటే నాచిత్తం నాకు తెలియకుండానే సమాధి స్థితికి చేరుకుంటుంది. మరలా ఎప్పుడూ ఈ భౌతిక స్పృహలోనికి వస్తానో తెలియదు. అందుకని ఉదయంతో కాలమంతా నేను శ్రవణాదులకే వినియోగిస్తాను"** అనేవారు గోస్వామి.

**2.**ఆయన ఉదయం 5గంటలుగా ఏదో ఒక కార్యములో నిమగ్నమయ్యేవారు. తెల్లవారురుఝామున 4.30గంటల నుండి 5గంటల వరకు అంటే అరగంట మాత్రమే నిద్రించేవారు. అందుకు కారణాన్ని ఇలా చెప్పేవరాయన.**"విశ్రాంతి మనసుకు,దేహానికి అవసరమే. అయితే అది నేను ధ్యానావస్థలో ఉండగానే కలుగుతుంది. కాబట్టి దానికి ఇంకా కాలాన్ని వినియోగించుకోనక్కర లేదు".**ఇది సాయి అబ్దుల్‌కు చెప్పిన బోధ. తక్కువగా నిద్రించుము అనేదానికి సరిపోతుంది.

**3.**గోస్వామి దక్షిణ వైపు ముఖం పెట్టుకొని కూర్చొనేవాడు. ఇది ఇతర మహనీయులు ఉండే స్థితికి భిన్నంగా ఉండేది. ఇతరులు తూర్పు వైపు గానీ,ఉత్తరం వైపుగానీ ముఖం పెట్టి కూర్చునేవారు. కారణం ఏమిటని కొందరు అడుగగా గోస్వామి ఇలా తెలిపారు. ఆధ్యాత్మిక పథంలో సకాములు తూర్పు ముఖులై ఉంటారు. నిష్కాములు ఉత్తర ముఖులై ఉంటారు.జ్ఞాని తన జ్ఞానాన్ని ఇతరులకు ఇవ్వదలచినప్పుడు ఆయన దక్షిణ ముఖగా కూర్చుంటాడు. అంటే ఆయన సాక్షాత్తు దక్షిణామూర్తియే. శిష్యులు ఆయనను చూస్తుంటారు. ఆ దిశలో షిరిడీలో తన జీవిత కాలాన్ని గడిపిన సాయిబాబా కూడా దక్షిణ దిశను చూస్తూ ఉండేవారు.

విజయకృష్ణ గోస్వామి వలె సాయిబాబా కూడా భిన్నంగా ఉండేవాడు.

**4.**మరొక అంశం ఆకాశవృత్తి.

*ఇంకా వుంది.*

**సోమరిపోతు దొంగతో సమానం.**

## ఆరోగ్య యజ్ఞం స్నానం చేసే నీటిలో దీనిని ఓ రెండు చెంచాలు కలిపి చూడండి. మీ శరీరంలో అద్భుతాలు జరుగుతాయి.



**స్నా**నానికి వేడి నీళ్లు రెడీ చేస్తున్నారా? అయితే అందులో రెండుస్పూన్ల ఎప్సం సాల్ట్‌ను వేసి ఓ రెండు నిమిషాల తర్వాత స్నానం చేయండి. ఇలా చేయడం వల్ల ఏం జరుగుతుందో తెలిస్తే.. .ఆశ్చర్యపోవడం మీవంతు అవుతుంది. ఎప్సం సాల్ట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం అణువులు... వేడి నీళ్లలో త్వరగా కరిగిపోతాయి. ఇలా కరిగిన మెగ్నీషియం ఐయాన్స్ శరీరంలోని కొన్ని ప్రాంతాలపై నేరుగా ప్రభావం చూపుతాయి. ఎప్సం సాల్ట్ కలిపిన నీటితో స్నానం చేయడం వల్ల ..అలసిన మీ దేహం ఒక్కసారిగా తేలికవుతుంది. కీళ్లనొప్పులు,నరాల బెణుకులు ఉంటే ఇట్టే తగ్గిపోతాయి. చర్మంపై మృత కణాలను తొలగించి, మీ చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. ఉదయం,సాయంత్ర గోరువెచ్చని నీటిలో రెండు టీ-స్పూన్ల ఎప్సం సాల్ట్‌ను కలుపుకొని తాగితే . ...

**కీళ్ళ నొప్పులు మటుమాయం:-** ఎముకలకు కాల్షియం,పాస్పరస్ తగిన రీతిలో అందకుంటే...అవి బలహీనంగా మారి నొప్పులకు దారి తీస్తాయి. కాల్షియం,పాస్పరస్ అందాలంటే ఖచ్చితంగా మెగ్నీషియం ఉండాలి. కాబట్టి ఎప్సం సాల్ట్ నుండి మెగ్నీషియాన్ని పొందిన ఎముకలు.. ఇతర పదార్థాల నుండి అందే కాల్షియం ,పాస్పరస్ లను వెంటనే గ్రహించి బలంగా తయారవుతాయి. ఎముకల ఉ బలంగా ఉంటే కీళ్లనొప్పులుకు ఆస్కారం ఉండదు. కాబట్టి ఉదయం సాయత్రం గోరువెచ్చని నీటిలో రెండు టీ స్పూన్ల ఎప్సం సాల్ట్‌ను కలిపి తాగడం వల్ల..ఆర్థరైటీస్ సమస్య ఉండదు.

**మలబద్ధకం మాటే ఉండదు:-**

గోరువెచ్చని నీటిలో రెండు టీ స్పూన్ల ఎప్సం సాల్ట్‌ను కలిపి తాగడం వల్ల దీనిలో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం..మల ప్రవాహంలో చుట్టూ ఉండే ప్రదేశాల నుంచి నీటిని పీల్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మలాన్ని బయటికి వెళ్లేలా చేస్తుంది. అంతేగాక...గోరు వెచ్చని నీటిలో కలిపిన ఎప్సం సాల్ట్‌ను హ్యాండ్ వాష్‌గా,టైల్స్,ఫ్లోర్‌ను శుభ్రపరిచేందుకు సైతం ఉపయోగపడతాయి. ఎప్సం సాల్ట్ - ఏ జనరల్ స్టోర్స్‌లో అయినా దొరుకుతుంది.

## ఈ పదార్థాలతో ఇలా చేస్తే 15రోజులలో మీ ఎముకలు గట్టి పడతాయి తెలుసా?

**యాలకులు..**ఇవి వంటల్లో రుచిని ఇవ్వడమే కాక మంచి సువాసనను ఇస్తాయి. అందుకే వీటిని సుగంధద్రవ్యాలని కూడా అంటారు. అయితే ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలుగజేస్తాయి. వీటిలో ఐరన్,కాల్షియం,పొటాషియం,ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. ఇందులోని పొటాషియం గుండె కొట్టుకోవడాన్ని (హార్ట్‌బీట్) క్రమబద్ధీకరిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఇందులోని పీచుపదార్థాలు జీవక్రియ మెరుగుపరచి మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రతిరోజూ పడుకునేముందు ఒక గ్లాసు పాలలో యాలకుల పొడి కలుపుకుని తాగితే మంచి నిద్రవస్తుందని మన పెద్దలు ఎన్నో సంవత్సరాల నుంచి సూచిస్తున్నారు. గోరువెచ్చని పాలలో కొంచెం యాలకుల పొడి,పసుపు,తేనె కలుపుకుని తాగితే శరీర అవయవాలన్నీ హాయిగా రెస్ట్ మోడ్‌లోకి వెళ్తాయి. అంతేకాదు ఇలా కొద్దికాలం తీసుకుంటూ పోతే రక్తహీనతను తగ్గిస్తుంది. అలాగే రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది.

యలకులను నమలడం వల్ల నోటిదుర్వాసన పోయి పళ్లు,చిగుళ్లు గట్టిగా తయారవుతాయి. అలాగే ఆకలి పెరుగుతుంది. ఒక గిన్నెలో కొన్ని నీళ్లను వేడిచేసి అందులో యాలకులు వేసి బాగా మరగించి ఆనీటితో పుక్కిలిస్తే గొంతునొప్పి తగ్గిపోతుంది. యాలకులను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల జుట్టురాలడం తగ్గడమే కాదు ఒత్తుగా పెరుగుతుంది. నల్లగా మారుతుంది. ప్రతిరోజూ రెండు లేక నాలుగు యాలకులు తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన మలినాలు బయటకుపోతాయి. దీంతో చర్మానికి ఎలాంటి ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు ప్రతిరోజూ గోరువెచ్చని నీటిలో యాలకులను వేసుకుని పడుకొనేముందు తాగాలి.ఇలా చేస్తే బరువు తగ్గడమే కాక.నిద్రబాగా పడుతుంది.

**ప్రతి వ్యక్తి మేథస్సుతో పుడతాఆడు. అయితే దాన్ని కొందరు కొన్ని నిముషాలు మాత్రమే ఉంచుకుంటారు.**

గ్రంథసమీక్ష :-

# వేదగిరి రామాయణం

సమీక్షకులు:- శ్రీ మేరికపూడి సీతాపతిరావు,గుంటూరు

**రచన: వేదగిరి నరసింహరాయశర్మ**

**చూ**డ చక్కని రంగుల పట్టాభిరాముడి ముఖచిత్రం. ద్రాక్షా,వేదలీ పాకాలలో సాగిన తూగుతో కూపిన పదాల శోయగం పాఠకులను ఆసాంతం ఆకట్టుకునే శయ్యా సౌభాగ్యం ఈ కావ్యం సొత్తు. పూర్వ కవులమీద గౌరవాదలాలతో వారి కవితా కరణమేగా కవాలి పదాలు,వాక్యాలు,భావాలు అనుకరణ బాగుంది. ఆది శేషుడు తరుణోపాయాల పద ప్రయోగం చింతనము శేషపదంతో ఆదిపదం ఎట్టా కలుస్తుంది? చాలామంది ఇట్లే ప్రయోగిస్తున్నారు. శేషుడు అని మాత్రమే ప్రయోగం. తరుణోపాయం. తరుణ గాదు లఘుఅలఘు ప్రాస. కొందరకు అంగీకారమే చేరినట్లనే నంటిక్కార్త కేకార సంధులు కూడా కొందరికి ఇష్టము.

కౌశికుని యాగరక్షణ తర్వాత జనకుని దగ్గరకు బయలుదేరుట చెప్పకనే అహల్య వృత్తాంత కథనము కథాన్వయమునకు భంగం కలిగించింది. అయోధ్యమార్గంలో పరశురామాగమనమని వాల్మీకము. వేదగిరి వారు శివ అయోధ్యా మార్గంలో పరుశురామాగమమని వాల్మీకము. వేదగిరి వారు శివధనుర్భంగము వెంటనే అన్నట్లుగా ఉన్నది. ఇది కొంత అస్పష్టముగా నున్నది. ఇటువంటి అస్పష్టతలు లేకుండా బాగుండు. కోదండ కళా ప్రచండ భుజతాం ధర కీర్తి వంటి ప్రయోగాలు పూర్వ కవులమీద భక్తి ప్రవత్తులను వెల్లడించును.

సుందరాకాండ ప్రారంభంతో హనుమత్‌స్తుతి భారతంలో ఉదంకుని నానస్తుతి వలె మకుటంతో శతకాన్ని భాషింపచేసినది. బాగున్నది. వాల్మీకంలో రాముడు పదకొండు వేల సంవత్సరాలు పరిపాలిచినట్లున్నది. వేదగిరి వారు పదివేల సంవత్సరాలు అన్నారు. ఈ మార్పు ఎందుకో, వేదగిరి రామాయణంతో వాల్మీకం అనుసరించుట ముదావహం. ఇది ఒక ప్రాచీన కావ్య ఖణితిలో సాగినది. గ్రంథకర్త బహుదా ప్రశంసనీయుడు. అభినందనీయుడు. పుటల సంఖ్యవలె పద్యాల సంఖ్యను కూడా ఇచ్చిన బాగుండేది. కానీ చదివి కవిని ఆదరించదగిన గ్రంథమిది. శ్రీరాముడు వేదగిరి వారిని మరికొన్ని కావ్య రచనలకు ప్రోత్సహించి,ఆశీర్వదించు గాక! **వేదగిరి రామాయణం, పుటలు: 15+363,వెల రూ.100/-, లభించుచోటు: వేదగిరి నరసింహరాయశర్మ, (రచయిత), హరితా శ్రమము, జానకమ్మపేట-523115, వయా పెద్దపవని, ప్రకాశంజిల్లా, సెల్:7382006842,9908815321.**

***గమనిక:*** **గ్రంథ సమీక్ష కొరకు 2ప్రతులు మా కార్యాలయానికి పంపిన సమీక్షను ప్రచురించగలము-సంపాదకులు.**

**కవి గురించి.....**

వేదగిరి వేంకట నరసింహరాయశర్మ
పుటిటన తేది:1-7-1943.
విద్యార్హతలు: యమ్.ఏ.,బీ.ఇ.డి.,
వృత్తి: పదవీ విరమణ ఉపాధ్యాయుడు.
బిరుదులు: కవిచంద్ర,కవిశేఖర.
సాహితీ గురువులు: శ్రీవాజపేయయాజుల రామసుబ్బారాయకవి.(శతాధిక కావ్యకర్త)
ఇతర రచనలు: 1.మారుతి,2.శ్రీవేంకటేశ్వర కరావలంబము, 3.బిల్వమాల, 4.నీతిశతకము, 5.ఉద్యోగభిక్ష, 3.మందారమాల,7.కావ్యశ్రీ,8.శ్రీమదనంత వైభవము, 9.అన్నమాచార్య, 10. ఆంధ్రకేసరి,11.సాయి భాగవతము, 12.సమీర కుమార విజయము.13.పద్యమంజూష, 14.కల్హారమాల,15.తరికొండ వెంగమాంబ,16. దేశభక్తి గీతాలు-3,ఆకాశవాణి విజయవాడలోప్రసారం చేయబడినవి.(అన్నీ ముద్రితములే,మొత్తం దాదాపు 6వేల పద్యాలు)
***సాహితీ పురస్కారాలు:*** 100కు పైగా సన్మానాలు. తిరుమల తిరుపతి దేవస్థానంవారు 3కావ్యాలను, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు 2 కావ్యాలకు ఆర్థిక సహాయమందించారు.

## చందాదారులకు గమనిక:-

**మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: 9966250595కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరో కాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం.** ***పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.***
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన.-సంపాదకులు

# విద్యా,ఉద్యోగ సమాచారం

## యస్.బి.ఐలో 8301 జూనియర్ అసోసియేట్ పోస్టులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూనియర్ అసోసియేట్ (కస్టమర్ సపోర్టు అండ్ సేల్స్) ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయ్యింది.
విద్యార్హత: డిగ్రీ,వయోపరిమిత: 20-28- ఏళ్లమధ్య,ఆన్‌లైన్ చివరి తేది: 2018 ఫిబ్రవరి 16వతేది, పరీక్షఫీసు: రూ. 500/-,ప్రిలిమ్స్ టెస్ట్: 2018 మార్చి/ఏప్రిల్, మెయిన్ పరీక్ష: 2018 మే 12వ తేది.

## కెనరా బ్యాంకు 450 పీ.వో పోస్టులు

అర్హత: డిగ్రీలో 60శాతం మార్కులు వచ్చినవారు.ఎస్సీ,ఎస్టీ,పిహె.సి అభ్యర్థులు 55శాతం మార్కు
ఖాళీలు: 450
వయసు: 2018 సనవరి నాటికి కనిష్టంగా 20సం॥లు,గరిష్టంగా 28ఏండ్లలోపు ఉండాలి.అప్లికషన్ ఫీజు: జనరల్ ఓ.బి.సీవారు రూ. 708/-ఎస్సీ,ఎస్టీ,పిడబ్ల్యూడీ అభ్యర్థులు: రూ. 118/-ఎన్.డి.ఏ అండ్ ఎన్ఏ ఎగ్జామ్-2018 మొత్తం కాళీలు-415.అర్హులైన అవివాహితుల నుండి దరనాస్తులు కోరుతున్నారు.
తెలుగు రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలు: హైదరాబాద్,తిరుపతి,విశాఖపట్నం.
దరకాస్తు రుసం: రూ. 100/-దరకాస్తుకు చివరితేది: ఫిబ్రవరి 5.

## ఎస్.బి.ఐలో 121 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు

పోస్టు ఖాళీలు- మేనేజర్-76,ఛీఫ్ మేనేజర్- 45,ఇందులో పోస్టులు మిడిల్ మేనేజ్‌మెంట్ గ్రేడ్-3,ఛీఫ్ మేనేజరు పోస్టులు సీనియర్ మేనేజిమెంట్ గ్రేడ్ స్కేలు-4కు చెందినవి.

## ఈసీఐఎల్‌లో ఇంజనీర్ ట్రైనీలు

పోస్టులు-84,అర్హత: గురింతపు పొందిన యూనివర్శిటీ నుండి ఇంజనీరింగు కోర్సు-65శాతం మార్కులు.
వయసు-2017 డిసెంబరు నాటికి 25సం॥లు
అప్లికేషన్ ఫీజు-రూ. 500/-
దరకాస్తుకు చివరి తేది: ఫిబ్రవరి 15.

## బీహెచ్ఈఎల్‌లో 750 అప్రెంటీస్ పోస్టులు-

ఖాళీల సంఖ్య: 750
అర్హత: పదోతరగతి,సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐలో కనీసం 60శాతం మార్కులు.
వయసు: 2018 మార్చి 31నాటికి 14-25సం॥ల మధ్య వయసు.
చివరితేది: ఫిబ్రవరి 10.

### వైజాగ్ స్టీల్‌లో 72 ఖాళీలు-

అర్హత: ఎలక్ట్రికల్,మెకానికల్,మెటలర్జీ,తత్సంబంధ విభాగాల్లో కనీసం 60శాతం మార్కులు. వయసు: 2017 నవంబరు 1నాటికి 27సం॥లు.
దరకాస్తుకు చివరి తేది: ఫిబ్రవరి 14.ఫీజు: రూ. 500/-. సెంట్రల్ వాటర్ కమీషన్ రిక్రూట్‌మెంటు-2018.
ఖాళీలు: 21,విద్యార్హత: మెట్రిక్యులేషన్/ఐ.టి.ఐ.వయసు: 18నుండి 30షం॥ల వరకు
దరకాస్తుకు చివరి తేది: 23-2-2018.

### తెలంగాణ ట్రాన్స్‌కో రిక్రూట్‌మెంట్-

ఖాళీలు-330,విద్యార్హత: డిగ్రి,వయసు: 1-7-2017నాటికి 18-44సం॥లు
దరకాస్తుకు చివరితేది: 16-2-218.,రుసుము: రూ. 120/-

### ఎస్.పి.డిసిటిఎల్‌లో జూనియర్ ఎకౌంట్ ఆఫీసర్లు

ఖాళీలు: 114,అర్హతం ఎంకామ్,వయోపరియితి: 18-44-లోపల,రుసుము: రూ. 100/-,చివరితేది: 19-2-2018.

రెగ్యులర్

## మహిళా పేజి

# స్త్రీలగురించి భీష్ముడు చెప్పిన ఏడు ముఖ్య విషయాలు

నేటి ఆధునిక సమాజంలో స్త్రీలకు గౌరవం సరిగ్గా లభించడం లేదనే చెప్పవచ్చు. కానీ ఒకప్పుడు అలా కాదు. ఒకప్పుడు అంటే ఈ కలియుగానికి యుందు కృతయుగం,త్రేతాయుగం,ద్వాపర యుగాల్లో స్త్రీలకు సమాజంలో రక్షణ ఉండేది. వారిని ఆది పరాశక్తిగా కొలిచేవారు. సీతా,ద్రౌపది,పార్వతి,సతి వంటి ఎంతోమంది పతివ్రతలు ఉండేవారు. ఈ క్రమంలోనే కురువంశ సార్వభౌముడు అయిన భీష్ముడు అంపశయ్యపై పడుకున్నప్పుడు స్త్రీలకు సందంధించిన పలు విషయాలను పాండవులకు,కౌరవులకు చెప్పాడు. వాటిని ఇప్పుడు తెలుసుకుందాం.

స్త్రీలకు సంబంధించి భీష్ముడు చెప్పిన పలు ముఖ్యమైన విషయాలు ఇవే!

**1.**ఏ కుటుంబంలో వుండే స్త్రీలను అయినా ఆ కుటుంబ సభ్యులు ఖచ్చితంగా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎందుకంటే ఆమె వల్లే ఆ కుటుంబానికి మంచిపేరైనా,చెడ్డపేరైనా వస్తుంది. కనుక ఆమె తెచ్చే పేరుకు కుటుంబమే బాధ్యత వహించాలి.

**2.**ఏ కటుంబంలో ఉండే స్త్రీలను అయినా ఆ కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండేలా చూసుకోవాలి. స్త్రీలు సంతోషంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుంది.తద్వారా సమాజం బాగుంటుంది.

**3.**ఏ కుటుంబంలో స్త్రీ సంతోషంగా ఉండదో వారికి కష్టాలే ఉంటాయి. అన్నీ నష్టాలే కలుగుతాయి.

**4.**సమాజంలో ఉన్న ఇతర స్త్రీలను కూడా ఖచ్చితంగా గౌరవించాలి. లేదంటే వారి వల్ల కూడా కష్టాలు కలుగుతాయి.ఒక స్త్రీ మనకు ఏమీ కాకపోయినా ఆమెకు రక్షణగా ఉండాలి.

**5.**మహిళలకు వ్యతిరేకంగా పురుషులు ఏమీ చేయరాదు. మహిళలు శాపం పెడితే పురుషులు ఇబ్బందులు పడతారు.

**6.**గర్భంతో ఉన్న స్త్రీలు పేద కుటుంబానికి చెందిన స్త్రీలకు ఇంకా ఎక్కువ మర్యాద ఇవ్వాలి. వారికి ఇబ్బందులు కలిగించ కూడదు.

**7.**స్త్రీ గౌరవించబడని సమాజం నాశనమవుతుంది. అందుకు రామాయణమే ఉదాహరణ.

## పిల్లలకు పేర్లు పెట్టుటకు కొన్ని నియమాలు శాస్త్రాలు సూచిస్తున్నాయి.అవి ఏమిటంటే...



**పి**ల్లలు పుట్టిన 11వ రోజున,21వ రోజున,26వ రోజు పేరు పెట్టాలి. వారి జన్మనక్షత్రం రాశి ప్రకారం పేరు పెట్టాలి. ఋషులు,పర్వతాలు,నదులు,చెట్లు,రాక్షసులు, ఉగ్రదేవతల పేర్లు పెట్టరాదు.మాతృభాషలోనే పేరు పెట్టాలి. ఖటినమైన పదాలు ఉండరాదు. అంటే రెండో అక్షరాలతో వచ్చే పేర్లను పెట్టరాదు. **ఉదాహరణకు:- ఖ,ఘ,ఛ,ఠ, ధ,ణ,థ,ధ,.** సరళంగా పదాలు ఉండాలి. మొగపిల్లలకు సరి సంఖ్యలో వచ్చేలా పెట్టాలి. ఉదాహరణకు:- హరి,నారాయణ.ఆడపిల్లలకు బేసి సంఖ్యలో వచ్చేలా పేర్లు పెట్టాలి. **ఉదాహరణకు:- అనిత,సవిత,కవిత ఇలా అన్నమాట.** దేవుళ్ళు,దేవతల పేర్లను పిల్లలకు పెడితే వాళ్ళను పేర్లతో ధూషించరాదు. పెద్దవారి పేర్లను పిల్లలకు పెడితే తిట్టరాదు. అంతా బాగానే ఉంది మగపిల్లలకు సరి సంఖ్యలో,ఆడపిల్లలకు **బేసి సంఖ్యలో పేర్లు ఎందుకు పెట్టాలి? అందులో ప్రాముఖ్యత ఏమిటి?**

నిజానికి లింగం ప్రకారం మనుషుల్లో ఆడ,మగ ఉన్నప్పటికీ, ఆడవారిలో కొన్ని మగ లక్షణాలు ఉంటాయి. అలాగే మగవారిలో కూడా ఆడ లక్షణాలు ఉంటాయి. ఇక సంఖ్యాశాస్త్రం ప్రకారం సరి సంఖ్యలను ఆడ సంఖ్యలుగా పేర్కొంటారు. అదే బేస్ సంఖ్యలను అయితే..మగ పిల్లల సంఖ్యగా పేర్కొనబడతాయి.

**అనారోగ్యానికి వ్యతిరేకంగా వైద్యుడే కాదు. రోగి కూడా పోరాటం చేయాలి.**




**చిన్నారుల పేజి**

# తొండమాన్ చక్రవర్తి-భీమ కులాలుడు

భవిష్యోత్తర పురాణములోని కథ



కలియుగ ప్రత్యక్ష దేవుడైన శ్రీవేంకటనాథునికి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి అయిన పద్మావతీదేవి కన్యాదాన మిచ్చిన మహానుభావుడు తొండమండలాధీశుడైన ఆకాశరాజు. . . తొండమానుడు ఆకాశరాజు సోదరుడు. అమిత శ్రీనివాస భక్తుడు. స్వామి ఆజ్ఞపై తిరుమల భవ్య మందిర నిర్మాణము చేయించిన ధన్యజీవి. బ్రహ్మాది దేవతలు నిత్యం వచ్చి, శ్రీవేంకటపతిని సేవించుకునేది తొండమానుడు కట్టించిన ఆలయంలోనే. తొండమానుడు ఎంతటి భక్తుడంటే నిత్యము స్వామితో సంభాషణలు చేసేవాడు.

ఇలా ఉండగా ఒకరోజు ఆకాశవాణి **"ఆహా! ఎంత పుణ్యం చేసుకున్నావయ్యా! శ్రీనివాసుని ప్రతి కైంకర్యము నీచేతుల మీదుగా శ్రద్ధాభక్తులతో రంగ రంగ వైభవంగా చేయిస్తున్నావు. రాజా! నీవంటి విష్ణుభక్తుడు లేదయ్యా"**అని అన్నది.అంతవరకూ స్వామి గురించి తప్ప ఏమీ ఆలోచించని తొండమానుడు " **ఆకాశవాణి మాటలు నిజమే కదా!" నావంటి భక్తుడు అరుదు"**అని అనుకున్నాడు.

ఆహా! అహంకారమెంత దారుణమైనది. చివరికి మహనీయుడైన తొండమానుని సైతం విడువలేదు. అహంకారమే సకల దురాగతాలకు మూలము. అహంకారం గర్వం ఎంత కొంచమైనా అది ఉన్నవాడిని నిలువునా దహించివేస్తుంది. కానీ స్వామి సామాన్యుడా? ఒక్కసారి త్రికరణశుద్ధిగా శరణువేడెన పరమ శత్రువునైనా దరిజేరుస్తాడు.(ధర్మజ్ఞ కథ చూడండి). అలాంటిది సర్వ సుగుణవంతుడు మహాభక్తుడు అయిన తొండమానుని పతనం జరగనిస్తాడా? లేదు. వెంటనే తొండమానునికి గుణపాఠం నేర్పాలని నిశ్చయించుకున్నాడు స్వామి.

ఒకరోజు తొండమానుడు స్వామితో సంభాషించుచూ **"నావంటి భక్తుడు ఈ మూడు జగాలలో లేదు,అసలు నేను తప్ప నీకు నిజ భక్తులు ఎవరైనా ఉన్నారా,దేవాది దేవా?"** అని ప్రశ్నించాడు. జగన్నాటక సూత్రధారి అప్పటికి చిరుమందహాసంతో సమాధానమిచ్చిన తొండమానునికి గుణపాఠం చెప్పే నాటకానికి అప్పుడే శ్రీకారం చుట్టాడు.

ఒకరోజు తొండమానుడు రోజులాగానే ఉదయాన్నే స్వామి దర్శనం చేసుకొని నిశ్చల భక్తితో ఆ పరమపురుషుని ధ్యానించి కలిదోష నివారణములైన శ్రీపాదాలను చూశాడు. శ్రీహరిపాదం చుట్టూ ఉన్న కోట్లాది సౌర్యమండలాల వలె ప్రకాశిస్తున్నాయి. తొండమానుడు పూజించిన సువర్ణ కమలాలు,కానీ ఆశ్చర్యం! కన్నులు మినుమిట్లు గొలిపే ఇంతటి సువర్ణకాంతులలోనూ రాజుకు వాడిపోయి మట్టి అంటుకొని ఉన్న కమలాలు తులసీదళాలు కనబడ్డాయి. **"ఏమిటీ చిత్రమ్? వేసిన తలుపులు వేసిట్లే ఉన్నాయి. అయినా ఈ సుమాలిక్కడికి ఎలా వచ్చాయి? నేను స్వామిని స్వర్ణ కమలాలతో తప్ప పూజించను కదా!"**అని తర్కించుకొని నేరుగా స్వామిని ఈ ప్రశ్న వేశాడు. ఆ దయామయుడు చిరుమందహాసముతో ఇలా సమాధానమిచ్చాడు.

**"నాయనా! ఇక్కడికి కొంత దూరములో ఉన్న వేదపల్లెలలో ఒక సామాన్య కుమ్మరి ఉన్నాడు. తని పేరు భీముడు. పాపం అతనికి నేనంటే ఎనలేని భక్తీ,ప్రేమ. అతనుండే ఇంటి మట్టి గోడలో ఒక గూడు చేసే అందులో నా కర్రబొమ్మ ఒకటి మలచి అందులో నన్ను భావించుకొంటూ పూజిస్తుంటాడు.భక్తుడు ఎక్కడ భావిస్తే అక్కడ దీవించడం నా బాధ్యత కదా! ప్రహ్లాదుని కథ నీకు తెలియనిది కాదు కదా! పాపం అతనికి మంత్రతంత్రాలు తపోయోగులు ఏమీ తెలియవు. అయినా త్రికరణశుద్ధిగా నిరంతరం నన్ను ధ్యానిస్తూనే ఉంటాడు. తాను కుండు చేస్తున్నా అన్న తింటున్నా ఎప్పుడు నా ఊసే! నా ధ్యాసే!**


తన కులాచారం ధర్మం ఎల్లవేళలా పాటిస్తాడు. సూర్యోదయాత్పూర్వమే లేచి తనకు తెలిసిన గోతిలో స్నానాది శౌచములు ఆచరించి నా పేరు స్మరిస్తూ తులసీ దళాలు సమర్పిస్తాడు. అక్కడ అతడు వేసిన దళాలే నీకిక్కడ కనబడుతున్నాయి. అతనే కాదయ్యా వారి కుటుంబమంతా అంతే. నా మాట నా పాట తప్ప వారికేదీ రుచించదు. ఆ భీమ కులాలుని భక్తిపాశాలకు బంధీ అయిపోయానయ్యా! విషయం తెలిసింది తొండమానునికి,భాష్పపూరితనయనాలతో **"ప్రభూ!** అని ఆర్తితో పిలిచి స్వామి పాదాలపై పడి **"జగన్నాథా! నా తప్పు క్షమించు. నా వంటి భక్తుడు లేడని అహంకారించాను.నేను చూసిన ప్రపంచమెంత? నా అనుభవం ఎంత? నాపై దయతో నా బుద్ధిదోషాన్ని పోగొట్టి నిజమైన భక్తుని చేశావు తండ్రి. ఇదుగో ఇప్పుడే వెళ్ళి భీముని దర్శనం చేసుకొని వస్తాను. నాకు సెలవు ఇవ్వు"** అని చెప్పి బయలుదేరాడు రాజు.

*"నాహం వసామి వైకుంఠే నయోగి హృదయే రవౌ,*
*మద్భక్తా: యత్ర గాయత్రి తత్ర తిష్ఠామి నారద."*

అన్న సూక్తి ప్రకారం భీముని దర్శనం తీర్థయాత్రగా భావించి రాజు నడుచుకుంటూ వెళ్ళాడు.పుణ్యక్షేత్రాలకు కాలినడకనే ప్రయాణము చేయాలి కదా! భీముని ఇల్లు చేరాడు రాజు. భీముని ఇల్లు స్వామి భజనలతో మారుమ్రోగుతున్నది. భీముని పాదాలపైబడి **"అయ్యా! శ్రీవేంకటేశ్వరుని ద్వారా నీ మహాత్మ్యము తెలిసికున్నాను. సాక్షాత్ ఆ శ్రీమన్నారయణుడే నీ భక్తిని కొనియాడాడయ్యా! నీపాద ధూళి తాకి పునీతుడైని అవుదామని వచ్చాను"** అని అన్నాడు. తొండమానుడు చక్రవర్తి ఏమిటి పాదాలు తాకడం ఏమిటి అని వెనక్కు జరిగిపోయి చేతులు జోడించి **"రాజా! అంత పని చేయవద్దు. స్వామి దివ్యాలయం కట్టించిన మహానుభావుడవు నీవు"** అని అన్నాడు.

**మిగతా 35వ పేజీలో . . .**

**చాలా మంది మనుషుల్లో ఉండనిది, జంతువుల్లో ఉండేది విశ్వాసం.**



# ఫిబ్రవరి నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రివమ్ సౌజన్యంతో)

| | |
|---|---|
| **మేషం :**  | **తె**లివిగా ఆలోచించి విజయం సాధిస్తారు.దైవ బలం రక్షిస్తుంది.ఆత్మస్థైర్యంతో పనులు పూర్తిచేస్తారు. శ్రమ పెరగకుండా ముందు చూపుతో వ్యవహరించాలి. అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోరాదు. ఆరోగ్య ఫరవాలేదనిపిస్తుంది. పొదుపు సూత్రాన్ని పాటించాలి. లక్ష్మీదేవి ఆరాధన శుభప్రదం. |
| **వృషభం:**  | **బా**గా కష్టపడి పనిచేస్తే లక్ష్యాలను చేరుకుంటారు. పనుల నిర్వాహణలో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. ఒక ముఖ్యమైన విషయంలో పెద్దల సహాయం అందుతుంది. బంధుమిత్రులను కలుస్తారు. మీకు సంబంధించి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మానసిక ప్రశాంతత తగ్గకుండా చూసుకోవాలి.గృహ రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ధన క్షయం వల్ల నిరుత్సాహం సూచితం.శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం ఉపకరిస్తుంది. |
| **మిథునం:**  | **ఆ**త్మస్థైర్యంతో ముందడుగు వేసి అనుకున్న పనులను పూర్తిచేస్తారు. కీర్తి పెరుగుతుంది. సంతోషంగా గడుపుతారు. భోజన సౌఖ్యం ఉంటుంది. దైవ శక్తి మిమ్మల్ని కాపాడుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. ఆచార సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తారు. అనవసర విషయాల్లో మౌనం వహించడం ఉత్తమం. గణపతి ఆరాధన శుభాన్నిస్తుంది. |
| **కర్కాటకం:**  | **పై** అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. కీలక విషయాల్లో మెట్టుదిగి పనిచేయాలి. ఉద్యోగంలో స్థాన చలన సూచితం. ఎవ్వరినీ అతిగా నమ్మకండి. స్వల్ప అనారోగ్య సమస్యలు ఉంటాయి. గిట్టనివారు ఇబ్బందులను సృష్టిస్తారు.దైవధ్యానంతో ఆపదలనుండి బయటపడతారు. బద్ధకాన్ని దరి చేరనీయకండి. అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. కొందరి ప్రవర్తన బాధ కలిగిస్తుంది. శివనామ స్మరణ శుభకరం. |
| **సింహం :**  | **స**దుద్దేశంతో పనులను ప్రారంభిస్తారు. పనిలో ఏ విధంగా ముందుకు సాగితే ఉత్తమ ఫలితాలు వస్తాయో గ్రహిస్తారు. పూర్వవైభవాన్ని పొందుతారు. వస్త్ర,ధాన్యాది లాభాలుంటాయి. మనోధైర్యం కలిగి ఉంటారు. మొహమాటం వల్ల ధనం ఖర్చవుతుంది. మానసిక ప్రశాంతత తగ్గుతుంది. అలసటగా అనిపిస్తుంది. ఆంజనేయస్వామి ఆరాధన శుభదాయకం. |
| **కన్య**  | **మీ** సంకల్పం నెరవేరుతుంది. సుఖ సంతోషాలతో గడుపుతారు. ఆర్థికంగా శుభ కాలం. ధన,వస్త్ర లాభాలు కలవు. శ్రమ అధికమవుతుంది. వత్తిడి ఎక్కువై ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. బుద్ధిచాంపల్యం వల్ల సమస్యలు ఎదురవుతాయి. సలహాలకు తావివ్వరాదు. ఆదిత్య స్తుతి శుభ ప్రదం. |
| **తుల :**  | **బు**ద్ధిబలంతో క్రమ క్రమంగా అభివృద్ధిని సాధిస్తారు. అద్భుతమైన విజయాలను పొందుతారు. ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుంది. తల్లి తరుపు బంధువుల సహకారం లభిస్తుంది. పై అధికారులతో అప్రమత్తంగా ఉండాలి. కోపానికి గురి అవ్వకుండా ఓర్పుగా వ్యవహరించాలి. అనవసర విషయాల్లో తలదూర్చరాదు. బంధు మిత్రులతో అప్రమత్తంగా వ్యవహరించండి. సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రాన్ని చదువుకోవాలి. |
| **వృశ్చికం:**  | **సం**కల్పసిద్ధి కలదు. పనుల్లో ఆటంకాలు ఎదురైనా తెలివిగా పరిష్కరిస్తారు. కీర్తి యశస్సు పెరుగుతాయి. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆర్థిక ప్రగతి ఉంటుంది. ఆదాయం కంటే వ్యయం మించకుండా చూసుకోవాలి. పుత్ర సౌఖ్యం కలదు. బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. పై అధికారులతో అప్రమత్తంగా ఉండవలసిన సమయం. దుష్టులను దరిచేయనీయకండి. ఈశ్వర సందర్శనం ఉత్తమ ఫలితాన్ని ఇస్తుంది. |

మిగతా ప్రక్క పేజీలో . . .

**అలవాటును ప్రతిఘటించకపోతే,అది త్వరలో అవసరంగా మారుతుంది.**

| | |
|---|---|
| **ధనుస్సు :** | తెలివితేటలతో అందరినీ ఆకట్టుకుంటారు. ధన ప్రాప్తి కలుగుతుంది. మీరనుకున్నది సాధించడానికి గెలుపు తలుపులు తెరుచుకుంటారు. ఆర్ధికంగా ప్రగతిని సాధిస్తారు. ఆరోగ్యం అన్నివిధాలా సహకరిస్తుంది. పుత్ర సౌఖ్యం కలదు. బంధుమిత్రులతో కొన్ని మధుర క్షణాలు గడుపుతారు. మనసు చెడును శంకిస్తుంది. కుజుని ధ్యాన శ్లోకం చదిఇవితే మంచి జరుగుతుంది. |
| **మకరం :** | అభ్యుదయ భావాలు వికసిస్తాయి. వ్యాపారంలో నైపుణ్యం పెరుగుతుంది. ఆర్ధిక యోగం ఫర్వాలేదనిపిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. ఆహారనియామాలు పాటించాలి. అజాగ్రత్తగా ఉంటే వివాదాలు చుట్టుముడతాయి. గిట్టనివారు మిమ్మల్ని తప్పుద్రోవ పట్టిస్తారు. రుద్రాభిషేకం మంచి ఫలితాలనిస్తుంది. |
| **కుంభం :** | అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. సకాలంలో పనులు పూర్తిచేస్తారు. వ్యవసాయం,వ్యాపారాల్లో అనుభవజ్ఞుల సలహాలు అవసరమవుతాయి. చెడు సావాసాల వల్ల గౌరవం తగ్గుతుంది. ఆర్ధికంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. మాటపట్టింపులకు పోకండి. దైవబలం కాపాడుతుంది. నవగ్రహ ఆలయ సందర్శనం ఉత్తమ ఫలితాలనిస్తుంది. |
| **మీనం :** | గతంలో కంటే ఉత్తమకాలం. మీలోని నిజాయితీకి గుర్తింపు లభిస్తుంది. మనోధైర్యం కలిగి ఉంటారు. ఆటంకాలను అధిగమించి విజయాన్ని సాధిస్తారు. కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. బంధుమిత్రలతో ఆనందంగా గడుపుతారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. అవసరానికి డబ్బు చేతికి అందుతుంది. ఆరోగ్యం ఫరవాలేదనిపిస్తుంది. శ్రీరామనామాన్ని జపించండి. |

**చిన్నారుల పేజి మిగతా భాగం .... తొండమాన్ చక్రవర్తి - భీమకులాలుడు ....** **35వ పేజీ తరువాయి...**

ఇంతలో గరుడారూపుడై స్వామి లక్ష్మీదేవితో ప్రత్యక్షమైనాడు. భీముని ఆనందానికి అంతులేదు. **ఏ దయామయా! నా పూరి గుడిసెకు వచ్చావా! నీ లీలలే లీలలయ్యా, మా తప్పులెన్నక దయావర్షం కురిపించే కాలమేఘానివి స్వామి నువ్వు. నేను హనుమంతుని వలె వారధి దాటి నిన్ను మెప్పించలేను. శబరివలె భక్తిశ్రద్ధలు చూపి నిన్ను ఆకట్టుకోలేను. జనకుని వలె సీతను అవ్వలేను. నారదుని వలె గంధర్వ గానముతో నీ గుణగుణాలను కీర్తించలేను. జటాయువు వలె నీకై నా ప్రాణాలు ఇవ్వలేను.అయినా నిన్ను శరణువేడిన నన్ను కరుణించిన కరుణామూర్తిని నాయనా నీవు"** అని స్తుతించాడు. భీముడిలో తన్మ యత్వంతో ఆడిన మాటలను వేదమంత్రాలు వింటున్నంత ప్రీతితో విన్నాడు స్వామి,

మహాభక్తురాలైన భీముని భార్య తమాలినీ కూడా గద్గద స్వరంతో అమ్మని కీర్తించింది. ఆదిదేవుడు మహాలక్ష్మి స్వయానా తన యింటికి వచ్చారు. వారికి ఇవ్వదగినది. ఏమీ లేదే అని బిడియపడింది. అది గమనించి శ్రీనివాసుడు **"తమాలినీ! నీ చేతితో ఏది వండి ఇచ్చినా తింటానమ్మా"** అని అన్నాడు. తమాలిని సంతోషానికి పట్టపగ్గాలు లేవు. తనకు పెద్దల వలన తెలిసినంతలో యథాశక్తిగా శుచితో తామర తూడ్పతో వంటకాన్ని వండి లక్ష్మీనారాయణునలకు వడ్డించింది. తృప్తి గా ఆరగించారు. అలమేలుమంగా శ్రీనివాసులు. తొండమానుడు చూస్తుండగానే దివ్య శరీరధారులై వైకుంఠధామానికి చేరారు భీమ కులాల దంపతులు.

ఇదంతా ఆశ్చర్యంగా చూసిన తొండమాను **"ప్రభూ! నా సంగతేమిటి"**అని ప్రాధేయపడ్డాడు. అప్పుడు జగన్నాధుడు **"రాజా! తరువాత జన్మలో నీవు విరాగివై నా ఏకాంత భక్తుడవు అవుతావు. అప్పుడు తప్పక నీకు ముక్తి లభిస్తుంది"** అని చెప్పి తొండమానుని ఊరడించాడు. ఇలా తొండమానునికి భీమునికి ముక్తిని ప్రసాదించాడు శ్రీవేంకటేశ్వరుడు.

**పిల్లలూ! ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దాము:-**

**1.** అహంకారం ఎంతవారికైనా ఎంత కొంచమైనా తగదు. మహనీయుడైన తొండమానుని అహంకారము వలన భంగపాటు తప్పలేదుతిక సామాన్యులమైన మన సంగతి ఏమిటి? కాబట్టి మనమెల్లప్పుడూ వినయవిధేయలతో ఉండాలి.

**2.** కులధర్మం కర్తవ్యం పాటిస్తూ స్వామిని నిష్కల్మష భక్తితో కొలిచే వారిని కరుణిస్తాడు భగవంతుడు అని నిరూపించాడు భీముడు. కులం కన్నా గుణం ప్రధానం కదా!

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను

**1.వైదికి-వెలనాడు-కౌసికస**-మల్లాది రాజా వంశీకృష్ణ-8-9-1991-ఉ॥ 10.30ని॥లకు-సింహరాశి-పుబ్బా-2వ పాదం-బి.టెక్-కార్జినెంట్ సాఫ్టువేర్ కంపెని-నెలకు రూ. 25వేలు-**కా.వి:** బి.టెక్/బి.యస్.సి., సాంప్రదాయం, **కాంటాక్టు:** యం.శ్రీనివాస మూర్తి,సెల్:9989578337. మేనత్త: చింతలపాటి అమరనాథ్, రామకృష్ణాపురం,3వలైన్,దేవీనగర్ రోడ్,విజయవాడ-సెల్:9247806695, తల్లి:8179495262.(6-5)

**2.ఆరువేలనియోగి-ఆత్రేయస**-కొనికి మనోజ్ పవన్‌కుమార్-30-1-1987-ధనిష్ట-3వ పాదం-యం.టెక్., యం.బి.ఏ.,- 5.6"-మంచి రంగు-అసిస్టెంట్ ప్రొఫెసర్,నెలకు రూ. 30వేలు-**కా.వి:** ఉద్యోగస్తురాలు,బి.టెక్/యం.టెక్, లేదా ఏదైనా పి.జి.,సాంప్రదాయంగల అమ్మాయి,**కాంటాక్టు:** కె.రాంబాబు,సి-బ్లాక్,502 ఫ్లాట్,రాధాకృష్ణ టవర్సు,విద్యానగర్,4వలైన్,గుంటూరు,సెల్:7661023111.(6-4).

**3.ఆరువేల నియోగి**-కపిలస-మాచవరం సాయిశశికర్-7-7-1990-పూర్వాషాడ-2వ పాదం-ఐ.ఐ.ఐ,(బి.ఏ), ఐ.టి.ఐ(బి.ఏ),-5.4"-చామనఛాయ-ఏ.బి.సి వారి టెంట్ హౌస్ మరియు అర్చకత్వం-నెలకు.రూ. 12వేలు-**కా.వి:** మంచికుటుంబం,భక్తిభావన ఉండాలి,శాఖాబేధం లేదు,**కాంటాక్టు:** మాచవరం వెంకట సత్యనారాయణ,శ్రీచౌడేశ్వరి ఆలయం,సాయినగర్, కోవూరురోడ్,కందుకూరు-523105,ప్రకాశంజిల్లా-523105,సెల్:9505318213/8106237518.(6-4)

**4.వైదికి-తెలగాణ్యులు**-వెంగల వెంకట సాయి కృష్ణ సందీప్-10-11-1990-శ్రీవత్సస-ఆశ్లేష-4వ పాదం-బి.టెక్-5.8"-సాఫ్టువేర్ ఇంజనీర్-ఒరికల్ ప్రైవేట్ కంపెనీ-నెలకు రూ. 70వేలు-**కా.వి:** సంప్రదాయం,బి.టెక్ చదివి ప్రొఫెసర్ ఉద్యోగం లేదా ఉద్యోగి.**కాంటాక్టు:** వి.శ్రీనివాస మూర్తి,ఇం.నె. 1జ508,జానకిరామ్ పేట,గూడూరు-524101. సెల్: 7989506898,9473354453.(6-1)

## వరుడు కావలెను

**1.**ఆరువేలనియోగి-విశ్వామిత్రస-వాశిరాజు సంతోషీ మనస్విని - 25-11-1994- ఆశ్లేష-బి.టెక్-5.6"-తెలుపు-సాఫ్టువేర్-కా.వి:మంచి కుటుంబం,25-28వయసు మధ్య,బి.టెక్,సాఫ్టువేర్ ఉద్యోగి-కాంటాక్టు: సెల్:09790980748. మి-8,ఇం.నెం.94,2వ మెయిన్ రోడ్,నంగమల్లు,చెన్నైయ్-61.(6-2).

### చందాదరులకు గమనిక:

యజ్ఞోపవీతం జనవరి సంచికతోపాటు త్రిపురాంతక మహాక్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే అన్నదాన నిర్వహణకొరకు 10రశీదులుగల పుస్తకం పంపడమైనది. గమనించి.మీ మిత్రులు,బంధువులను ఈ కార్యక్రమంలో వినియోగపడేలా చూడగలరు -సంపాదకులు

### రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం.

-సంపాదకులు.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే. జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

# యజ్ఞోపవీతం వివాహ బంధం-5

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా, సెల్:9966250595.

## వధువులు వధువులు

**1.**కౌండిన్యస-గుండవరపు భావన-4-4-1994- ఉద॥ 8.09,-గుంటూరు-ఉత్తరాషాడ-2వ పాదం-5.5" యం.ఫార్మశీ,కా.వి: బ్యాంకు /యల్.ఐ.సి/ సాప్టువేర్/ప్రభుత్వ ఉద్యోగం,4సం॥ల వయసు తేడా,కాంటాక్టు: జి.చలపతిరావు,2-6-52,పోలేరమ్మ గుడిదగ్గర,గుంటూరు,సెల్: 9490754895,7382712146.

**2.**కాశ్యప-గుడిపాటి యన్.మాధురి-12-5-1994-ఉద॥9.16-విజయవాడ-పునర్వసు-4వ పాదం,5.2"-తెలుపు-బి.టెక్,కా.వి: ప్రభుత్వ/ సాప్టువేర్/5సం॥ వయసు తేడా,కాంటాక్టు: జి.శివప్రసాదు, 3-345,రావిచెట్టు బజార్,ఉయ్యూరు, కృష్ణాజిల్లా,సెల్: 8125737573.

**3.**హరితస-రాయసం గాయత్రీదేవి-29-5-1989-ఉద॥ 8.23-విజయవాడ-పూర్వాభాద్రా-2,5.5"-తెలుపు-యం.బి.ఏ,హెచ్.ఆర్,కా.వి: బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగి,3-4సం॥ల వయసు తేడా,కాంటాక్టు: ఆర్.కోటేశ్వరరావు, 77-29/1-22,5వ లైన్,ప్రకాష్‌నగర్,విజయవాడ-15,సెల్:9849037780.

**4.**కణ్వస-తుర్లపాటి శశికళ-1-7-1993-మధ్యా॥ 11.45-విశాఖ-జ్యేష్ఠ-1వ పాదం,5.4"-తెలుపు-యం.ఏ., సైకాలజి, బి.బి.యం,కా.వి: ప్రభుత్వ/బ్యాంకు/సాప్టువేర్,నెలకు కనీస వేతనం రూ.40వేలు,4-5సం॥ల వయసు తేడా,కాంటాక్టు: టి.శ్రీనివాసరావు,యన్.యఫ్-4,శ్రీసాయినివాస్ అపార్టుమెంటు,కేతినేనివారి వీధి,కరెన్సీనగర్,2వలైన్,విజయవాడ-8,సెల్: 9618369526.

**5.**హరితస-**(డైవర్స్)**-అక్కరాజు ప్రమీలారాణి-10-12-1984-ఉద॥7.04-హైదరాబాద్,ఆరుద్ర-3వ పాదం-5.3"- బి.టెక్,యుయస్.ఏ,నెలకు రూ.3లక్షలు,కా.వి: సాప్టువేర్ ఇంజనీర్,యుయస్.ఏలో ఉండాలి,కాంటాక్టు: ఏ.ప్రభాకరరావు,ప్లాట్ నెం.403,సిటీటవర్సు,4/3,లక్ష్మీపురం,గుంటూరు,సెల్: 9347313836.

**6.**శ్రీవత్సస-కారా నిహారిక-24-9-1990-ఉద॥ 11.30-అనూరాధ-1వ పాదం-5.2"-తెలుపు-బి.టెక్(సి.యస్.సి) కా.వి: బి.టెక్/యం.టెక్/యం.యస్,సాప్టువేర్,కాంటాక్టు: కె.పాంచజన్యశర్మ,6/14,మయూరి లక్ష్మీ అపార్టుమెంట్స్,ప్లాట్‌నెం:12, బ్రాడీపేట,గుంటూరు,సెల్: 8008859455,7093303749.

**7.**కౌండిణ్యస-మాదాలి కిరణ్మయి-19-1-1992-మధ్యా॥ 3గం॥-ఆరుద్ర-3వ పాదం,5.6",తెలుపు-బి.టెక్, (యం.యస్), కా.వి: ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగి,కాంటాక్టు: యం.వి.రామారావు,76-8/2-4/31,యమ్.సుబ్బరాయుడు స్ట్రీట్,భవానీపురం, విజయవాడ,సెల్:9848972924,9491543794.

**8.**హరితస-కాలిపట్నపు శ్రీలక్ష్మి-2-7-1993-మధ్యా॥ 12.55,ఉయ్యూరు-జ్యేష్ఠ-2వ పాదం,5.2", తెలుపు,బి.టెక్,కా.వి: పి.జి,ప్రభుత్వ/సాప్టువేర్,3-5సం॥ల వయసు తేడా,నెలకు రూ.40వేల జీతం, కాంటాక్టు: కె.శ్రీనివాసరావు,14-112,4వ లైన్,వరలక్ష్మీపురం,కాఊరు,విజయవాడ-7,సెల్: 849467369, 7989575708.

**9.**హరితస-కప్పవరపు చంద్ర రజిత-3-12-1995-తెల్లి॥2.30-మచిలీపట్నం-రేవతి-4వ పాదం-5"-ఫెయిర్-బి.ఏ (సెకండియర్),కా.వి: ప్రభుత్వ/సాప్టువేర్,5-6సం॥ల వయసు తేడా,కాంటాక్టు: కె.మహేష్‌బాబు, 9-165,ఘోష్ స్కూలు ప్రక్కన,నున్న,విజయవాడ,సెల్: 8466870979,9959896467.

**10.**కౌండిన్యస-మిధుమాకల యన్.వి.యల్.మానస-18-3-1991-ఉద॥12.16,విశాఖ,రేవతి-2వ పాదం,5.6"-ఫెయిర్‌యం.ఫార్మశీ-కా.వి: బి.టెక్,సాప్టువేర్,కాంటాక్టు: యం.కె.డి.శ్రీనివాసరావు,6బి-2/ 2-2,సదరన్ స్ట్రీట్,ఏలూరు,సెల్:9440356747.యం.వెంకటరావు,11వార్డు,శిష్టావారి వీధి, రాయల్‌పేట -రేపల్లి,సెల్:991954335.

సాధారణ జీవితం గడుపుతూ ఉన్నంతగా ఆలోచించడం మంచిది.

## ఈయన ఎవరో గుర్తుపట్టారా?



టి.వి.9 అధినేత రామ్ ప్రకాష్. తెలంగాణాలో ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని హెూమం నిర్వహిస్తున్న రాంప్రకాష్. ఈయన టి.వి.9లో చెప్పేందుకే నీతులు ఉన్నాయి అన్న చందంగా వ్యవహరిస్తారు. నాస్తికుడి మల్లే ఫోజులు,స్లోగన్‌లు ఇస్తారు. మరి గోగినేని బాబుకు ఈ విషయం తెలియదా? లేకపోతే తనను పాపులర్ చేస్తున్న టి.వి.9పట్ల కృతజ్ఞతగా వ్యవహరిస్తున్నారో తెలియదు మరి.


## సాయిసన్నిధి

సెల్:9966250595.

బాబా ఆత్మీయుల మాసపత్రిక, వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

చిరునామా: -సాయిసన్నిధి,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316. ప్రకాశంజిల్లా


**బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదికల వారికి విజ్ఞప్తి :-** మీకు సంబంధించిన వివాహ పరిచయవేదికల వివరాలు మాకు పంపితే "యజ్ఞోపవీతం" పత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం. ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు. మీ లెటర్‌ప్యాడ్ లేదా కరపత్రంను మాకు పంపితేచాలు. గమనించగలరు.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:...........................................................................................

పుట్టిన తేది:........................

నెల:..............................సంవత్సరం:..................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:...................................

చదువు:........................................

ఎత్తు:....................................రంగు:.............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.........................................................................

.............................................................................................................................

పూర్తి చిరునామా:: -..........................................................................................

.............................................................................................................................

ఫోన్:.............................. సెల్:...................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# అద్భుతం ! ఆశ్చర్యం !! ఆనందం !!!

సాయిబాబా ఆత్మీయ పత్రికైన "సాయిసన్నిధి" పత్రికను తమ గ్రామాల్లోని
బాబా మందిరాల్లో పంచుతామంటే తమ కుటుంబంలోని సమస్యలు తీరడం....
అమ్మాయి/అబ్బాయి వివాహం కుదరడం.... మానసిక శాంతి కలగాలని....
ఆర్థిక సమస్యలు, కుటుంబ ఆస్తి తగాదాలు....
కోర్టు వ్యవహారం ఇంకా ఒకటేమిటి భక్తిశ్రద్ధలతో బాబాను
స్మరించుకొని నా సమస్యతీరితే బాబా మందిరంలో "సాయిసన్నిధి" పత్రికలు
నా శక్త్యానుసారం ఉచితంగా పంచుతామని కోరుకోవడం ఆలస్యం
బాబా తనపై సమస్య వేసుకుని పరిష్కరించడం జరుగుతున్నది.
ఇది అద్భుతం కాదా ! ఆశ్చర్యం కాదా !!
ఆనందం కాదా మీరే చెప్పండి !!!



బాబా మందిరంలో బాబా ఎదుట నిలచి
తమ కోర్కెలను భక్తి శ్రద్ధలతో చెప్పుకొని కోరికలు నెరవేరిన తర్వాతనే
" సాయిసన్నిధి " పత్రికలు బాబా మందిరంలో పంచండి.

ఇంకెందుకు ఆలశ్యం మీరు కూడా భక్తిశ్రద్ధలతో బాబాను మనసులో
మీ కోర్కెను చెప్పుకుని ఆ కోర్కె నెరవేరితే ' సాయిసన్నిధి ' పత్రికలు
మీ శక్త్యానుసారం పంచుతామని మ్రొక్కుకొని మీ సమస్యలను పరిష్కరించుకోండి !

సాయిసన్నిధి ప్రతుల కోసం : **సాయిసన్నిధి,** బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
శివాలయం వీధి, మార్కాపురం- 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595, 99124 17906

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం.ఓ. పంపుతూ మీ పూర్తి పేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన ఊరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీరు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

Licensed to Post Without Prepayment No. PMGK/RNP/Yagnopaveetham -2016-2018 Despatch Date : every Month 4th
February 2018 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 2005/6/2007, Postal Licence No. LIRNP/YWNDL-2/1-1-2017 to 31-12-2019

# మహా శివరాత్రి సందర్భముగా మహా అన్నదానానికి భూరి విరాళాలివ్వండి ! స్వామివారి కృపకు పాత్రులు కండి !!

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595
9440458966





## అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

శ్రీ బాలత్రిపుర సుందరిదేవి దేవస్థానం దగ్గర,
త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

## యజ్ఞోపవీతం పాఠకులకు విజ్ఞప్తి !

తమరు జనవరి నెలలో పంపిన 10 రశీదులు గల పుస్తకం ద్వారా తమరు, తమ మిత్రులను, బంధువులను లేదా బ్రాహ్మణేతరులైన దాతల ద్వారా విరాళాలు వసూలు చేసి క్రింద బ్యాంకు ఖాతాకు జమచేసి రశీదు పుస్తకం మా చిరునామాకు తిరిగి పంపండి లేదా చెక్కులతో పాటు కూడా రశీదు పుస్తకం పంపవచ్చును. చెక్కుపై " అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం పేరుతో పంపగలరు.

రూ. 10,000-00 లకు పైగా విరాళాలు పంపిన వారికి సం॥లో మహా శివరాత్రి లోగా త్రిపురాంతకం క్షేత్రంలోని మన సత్రంలో ఉచితంగా రెండు రోజులు రూము, భోజన సౌకర్యం పొందవచ్చును.

రూ. 5000-00 పైగా విరాళాలు సేకరించిన వారికి సం॥రంలో మహాశివరాత్రి లోగా, ఒకరోజు ఉచితంగా రూము, భోజన వసతి కల్పించబడును. ఈ సదవకాశాన్ని వినియోగించుకున్న వారికి ఒక కూపన్ పంపబడుతుంది.

రూ.500-00 ల పైన విరాళాలు పంపిన ప్రతి ఒక్కరికి త్రిపురాంతకేశ్వరుని, శ్రీమత్ బాల త్రిపుర సుందరి అమ్మవారి ఫోటో విభూది, కుంకుమ, ప్రసాదం కొరియర్ / రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును.

కావున యజ్ఞోపవీతం పాఠకులు ఇదో భక్తి, పుణ్య కార్యక్రమంగా తలచి మీ శక్త్యానుసారంగా విరాళాలు సేకరించి పంపగలరు.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్టులో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును. SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51, Sivalayam Street, Markapur-523316, Prakasam Dt. Cell : 9440458966,
Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222035. Editor : ORUGANTI MALLIK